అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 24-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



ముంబయి: నావల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ వగీర్ జలాంతర్గామి ప్రారంభోత్సవంలో నౌకాదళ అధికారులు ..భారత చరిత్రలో అత్యంతవేగంగా తయారైన సబ్‌మెరిన్ ఇది..

సంపుటి : 9 | సంచిక : 23 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

ఇక పస్తులే...



ఆహార భద్రతకు మోడీ సర్కార్ తూట్లు

కోవిడ్-19 సంక్షోభం తర్వాత కోట్లాది కుటుంబాలు పేదరికంలోకి కూరుకుపోయాయి. నెలవారీ ఆదాయం గల్లంతైంది. దీంతో 2021లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు అనూహ్యంగా పెరిగాయి. మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానాల వల్ల ఎక్కడా కూడా కొత్త రేషన్ కార్డుల జారీ చేపట్టడం లేదు. దాంతో కోట్లాది కుటుంబాలు ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోకి రాకుండా పోతున్నారని ఆర్థిక నిపుణులు జీన్ డ్రెజ్, రితికా ఖేర్ పలు నివేదికలు విడుదల చేశారు. ఆర్టీఐ దరఖాస్తుకు విడుదలైన ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఒక్క ఢిల్లీ నగరంలోనే రేషన్ కార్డుల దరఖాస్తులు 2,93,184 పెండింగ్‌లో ఉన్నాయని తెలిసింది. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ప్రస్తుత జనాభాకు, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అమలుజేయనందు వల్లే కోట్లాది మంది పేదలు నష్టపోతున్నారని ఆర్థిక నిపుణులు విశ్లేషించారు.



- 2021 జనగణన వాయిదా.. కొత్త రేషన్‌కార్డుల జారీ నిలుపుదల
- ఒక్క ఢిల్లీ నగరంలోనే 2,93,184 దరఖాస్తులు పెండింగ్
- పీడీఎస్ మరింత విస్తరించాలని ఆర్థికవేత్తలు సూచన
- గణాంకాల్లేవని 10 కోట్లమందికి కేంద్రం మొండిచేయి



న్యూఢిల్లీ : రైట్ టు ఫుడ్ ప్రచారకురాలు, సామాజిక కార్యకర్త అమిత్రా జోహ్రా మాట్లాడుతూ, "కేంద్రం 2011 జనాభా లెక్కల్నే ఇప్పటికీ చూపుతోంది. వాస్తవానికి పీడీఎస్‌ను విస్తరించాలన్న ఉద్దేశం కేంద్రానికి లేదు. జనాభా పెరుగుదల సూచికలను పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు ఈ-శ్రమ్ పోర్టల్‌లో 28కోట్ల మంది పేర్లు రిజిస్టర్ అయ్యాయి. ఇందులో రేషన్ కార్డులు లేనివారికి ఇవ్వొచ్చు. గణాంకాలు లేవని కొత్త రేషన్ కార్డుల జారీ చేపట్టకపోవటం అమానవీయ"మని అన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) 2013లో అమల్లోకి వచ్చింది. దేశంలో ఆహార అభద్రత సమస్యను పరిష్కరించటం కోసం ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఆనాటి పాలకులు ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. ఇప్పటివరకు ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 75శాతం జనాభా పీడీఎస్ పరిధిలోకి వస్తోంది. పట్టణ జనాభాలో 50శాతం మందికి వర్తిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీడీఎస్‌ను అమలుజేయాలని చట్టంలో పేర్కొన్నారు. ఆహార ధాన్యాల్ని కేటాయించే బాధ్యత కేంద్రానిదైతే, లబ్దిదారులను గుర్తించటం, పథకాన్ని సమర్థంగా అమలుజేయటం రాష్ట్రాల బాధ్యత. ప్రస్తుతం దేశంలోని 81.34కోట్ల మంది ఆహార భద్రతా చట్టం కిందకు వస్తున్నారు. అయితే దేశంలో ఎంతోమంది పేదలకు ...5లో

ఆకలి సూచికలు చెబుతున్నా...పట్టదా?

మోడీ సర్కార్ తీరు వల్ల భారత్‌లో ఆకలి సమస్య తీవ్రస్థాయికి చేరుకుందని ఆర్థిక నిపుణులు ఆరోపిస్తున్నారు. అందువల్లే ప్రపంచవ్యాప్తంగా పలు సూచికల్లో భారత్ ర్యాంక్ దిగజారుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా ప్రపంచ ఆకలి సూచికలో భారత్‌ను 'అత్యంత తీవ్రమైన' కేటగిరిలో చేర్చింది. ఉదాహరణకు ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్ వంటి మహా నగరాల్లో జనాభా అనూహ్యంగా పెరిగింది. ఇందులో పేద కుటుంబాలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. 2011 జనాభా లెక్కలను అడ్డుపెట్టుకొని కేంద్రం పథకాన్ని అమలుజేస్తున్న తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఎన్ఎఫ్ఎస్ఏ పరిధిని ఇప్పుడు విస్తరించాల్సిన అవసరం లేదంటూ మోడీ సర్కార్ సుప్రీంలో అఫిడవిట్ కూడా దాఖలు చేసింది.

కార్పొరేట్లకు అడవులు

ధారాదత్తం

అటవీ హక్కుల్ని కాలరాస్తే ఉద్యమమే..

- ఆదివాసీ,అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ



మాట్లాడుతున్న మిడియం బాబురావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోని అడవులను కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వ చూస్తున్నదనీ, అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తే ఉద్యమం తప్పదని ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నేతలు హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ మిడియం బాబురావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ కన్వీనర్ వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ దేశంలోని అడవులను కార్పొరేట్లకు ధారాదత్తంచేస్తూ,అటవీ హక్కులను కాలరాస్తూ,మోడీ ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాలు-2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం అమలు ఎండమావిగా మారిందని ఆరోపించారు. ఎనిమిదేండ్లుగా ఈ చట్టాన్ని అమలు చేయలేదని చెప్పారు. 2021 నవంబర్,డిసెంబర్ నెలలో అర్జీలు తీసుకుని ఏడాది గడిచినా వాటి పరిశీలన నేటికీ ఎందుకు పూర్తికాలేదో చెప్పాలన్నారు. పైగా చట్టాన్ని వక్రీకరించి ఉపగ్రహ ఛాయాచిత్రాల ప్రాతిపదికగా అర్జీలు తిరస్కరించడం చట్ట వ్యతిరేకమని చెప్పారు. మిడియం బాబూరావు మాట్లాడుతూ అటవీ సంరక్షణ నియమాలు-2022 అటవీ హక్కుల చట్టాన్ని, నియమాలను,ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. వాటి అమలును ఆపాలని కోరుతూ 26-9-2022న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసిందని తెలిపారు. దీనికి జవాబుగా రాసిన వివరణలు జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ లేవనెత్తిన అటవీ హక్కుల చట్టం ఉల్లంఘనలను దాటవేస్తూ, అటవీ సంరక్షణ నియమాలు-2022 ను గుడ్డిగా , మొండిగా 10-11-2022న సమర్థించు కోవటాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ల అనుకూల చట్టాలను, విధానాలను ...5లో

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

2.73 శాతం డీఏ మంజూరు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు, ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనర్లకు కరువు భత్యం (డీఏ/డీఆర్) 2.73 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతమున్న 17.29 శాతాన్ని, 20.02 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 4.40 లక్షల మంది ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. 2021, జులై నుంచి రాష్ట్ర ప్రభుత్వం డీఏ చెల్లించనుంది. జనవరి ఫించనుతో కలిపి పింఛనుదారులకు ఫిబ్రవరిలో డీఏ చెల్లించనుంది. 2021 జులై నుంచి 2022 డిసెంబర్ నెలఖారు వరకు బకాయిలు చెల్లించనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

మతోన్మాద మూకదాడులపై

ఆగ్రహం

అభ్యుదయవాదులు, టీచర్లు, నాస్తికులపై దాడులను అరికట్టాలి

- స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో మానవహారాలు
- దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



నవతెలంగాణ- విలేకరులు

అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, టీచర్లు, హేతువాదులు, నాస్తికులపై రాష్ట్రంలో మతోన్మాదుల మూకదాడులపై ఆగ్రహం పెల్లుబికింది. దుండగులను కఠినంగా శిక్షించాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని ఎత్తివేయాలనీ, జైల్లో ఉన్న వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఐబి వద్ద సీపీఐ(ఎం), సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ...5లో



వివరాలు 2లో

ఒక శాతం చందాతో నగదు రహిత

వైద్యమందించాలి

మంత్రి హరీశ్ రావుకు టీఎన్జీవో వినతి

ఉపాధ్యాయుల పదోన్నతులు,

బదిలీల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 27వ తేదీ నుంచి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో బదిలీలు, పదోన్నతులపై సాధారణ పరిపాలన శాఖ గతంలో నిషేధం విధించింది. ఈ మేరకు జీవో-91ను జారీచేయగా, ఈ నిషేధాన్ని ఎత్తివేస్తూ ...5లో



హైదరాబాద్‌లో అమెజాన్ కార్గో సేవలు

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు : మంత్రి కేటీఆర్ వెల్లడి

వివరాలు 2లో

గొర్లకాపర్లకు జీఎంపీఎస్ డైరీ ఎంతో ఉపయోగం

- ఆవిష్కరణలో మంత్రి తలసాని వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గొర్రెలు, మేకల పెంపకందారులసంఘం (జీఎంపీఎస్) రూపొందించిన డైరీ...గొర్లకాపర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జీఎంపీఎస్ డైరీ-2023ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గొర్లకాపరులకు, ప్రభుత్వానికి మధ్య ఈ డైరీ వారధిగా ఉంటుందని తెలిపారు. గొర్లు, మేకలకు ఏ నెలలో ఎలాంటి వ్యాధులు వస్తున్నాయో, ఎలాంటి మందులు వాడాలో డైరీలో ముద్రించడం మంచి పరిణామమన్నారు. వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న ఆవులు, గొర్రెల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 3.94 లక్షల యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసిందనీ, తద్వారా గొల్లకురుమల కుటుంబాల్లో వెలుగులు నింపిందని చెప్పారు. ఈ పథకం కోసం రూ ఐదువేల రూపాయలను ఖర్చు చేశామన్నారు. రెండో విడత పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. గొర్లకాపరులు కిందిస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కిల్లె గోపాల్, ఉడుత రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిలు అమీర్ పేట్ మల్లేష్, బొల్లం అశోక్, అవిశెట్టి శంకరయ్య, కాడబోయిన లింగయ్య, తుషాకుల లింగయ్య, సాదం రమేష్, కాల్వ సురేష్, ఎక్కలదేవి కొమురయ్య, బి.శ్రీనివాస్, చేపూరి ఓదెలు, కడెం లింగయ్య, శాతవేణి రమేష్, మోటె దేవేందర్, పయ్యావుల మల్లయ్య, గౌర శ్రీశైలం, కె.యాకయ్య, వి.రమేష్, జి. సమ్మయ్య కె.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక శాతం చందాతో నగదు రహిత వైద్యమందించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులకు, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం, పీఆర్‌టీయూ-టీఎస్, తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు సోమవారం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రాజేందర్, రాయకంటి ప్రతాప్‌ల నేతృత్వంలో ఆయా సంఘాల నాయకులు ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల్ అందరూ నగతురహిత వైద్య సదుపాయం అమలు కోసం ఒక శాతం మూలవేతనంలో చందా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అందుకనుగుణంగా ప్రభుత్వం కూడా తన వాటాగా నగదును ట్రస్ట్‌కు చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 317 అమలులో భార్యాభర్తల బదిలీల ప్రక్రియను చేపట్టాలనీ, ఉద్యోగులకు ప్రతినెలా సకాలంలో జీతాలు చెల్లించాలనీ, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలనీ, డిఏలను మంజూరు చేయాలనీ, పెండింగ్ పిఆర్సి జీవోలను విడుదల చేయాలనీ, రాష్ట్రంలో ఈ ఏడాది జులై ఒకటి నుంచి అమలయ్యేలా నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన హరీష్ రావు ఈహెచ్‌ఎస్ అమలుకు ఆదేశాలు జారీ చేసి వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని వైద్యారోగ్యశాఖ రిజ్వీని ఆదేశించారు. అనంతరం ఉద్యోగ సంఘాల నాయకులు రిజ్వీతో చర్చించి జీవో వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. నగదు రహిత ఆరోగ్య పథకం అమలు కోసం ఉత్తర్వులు జారీ చేస్తున్నందుకు సీఎం కేసీఆర్ కు , ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, పీఆర్ టీయూ-టీఎస్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.

హైదరాబాద్‌లో అమెజాన్ కార్గో సేవలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏడు సంవత్సరాలుగా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సోమవారం శంషాబాద్ విమానాశ్రయంలో అమెజాన్ ఎయిర్‌కార్గో విమానమైన ప్రైమ్ ఎయిర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. వస్తువుల డెలివరీని వేగవంతం చేసేందుకు ప్రైమ్ ఎయిర్ పేరిట కొత్త సేవలను అమెజాన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో తెలంగాణ రెండో స్థానంలో ఉన్నదని చెప్పారు. అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లోనే ఉందని గుర్తు చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నదని వెల్లడించారు.

ఏవియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివద్ధి చెందుతున్నదని వెల్లడించారు. హైదరాబాద్ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్ అని చెప్పారు. హైదరాబాద్ గ్రీన్‌సిటీ అవార్డును సొంతం చేసుకున్నదని తెలిపారు. అమెజాన్ ఎయిర్ సేవల్లో భాగంగా ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ నగరాలకు వస్తువులను త్వరితగతిన డెలివరీ చేయడానికి గానూ బోయింగ్ 737-800 విమానాలను వినియోగించనుంది. ఇందుకోసం బెంగళూరుకు చెందిన క్విక్‌జెట్ సంస్థతో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత్‌లో ఒక ఈ-కామర్స్ సంస్థ థర్డ్ పార్టీ విమానసేవలను వినియోగించుకోవడం ఇదే తొలిసారి. అమెజాన్ ఎయిర్ వల్ల సుమారు 11 లక్షల మంది సెల్లర్లకు మేలు చేకూరనుందని అమెజాన్ ప్రతినిధి అఖిల్ సక్సేనా తెలిపారు.

అనాధలకిచ్చిన హామీలు నెరవేర్చాలి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనాధలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అనాధల హక్కుల పోరాట వేదిక (ఏహెచ్ పీవీ) వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం అనాధలకిచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఏహెచ్‌పీవీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, అనాధలకు రాష్ట్ర ప్రభుత్వమే అమ్మ, నాన్న అంటూ కేసీఆర్ హామీ ఇచ్చి ఏడు సంవత్సరాల ఏడు నెలల ఏడు రోజులైన సందర్భంగా ముఖ్యమంత్రి 777 సినిమా చూపిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో 30న అరిగోస దీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. అనాధల హక్కుల సాధనకు జరిగే పోరాటంలో అందరూ కలిసికట్టుగా కదిలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనాధలకిచ్చిన ఏ హామీని నెరవేర్చలేదనీ, వారిని సీఎం కేసీఆర్ మరిచిపోయారని విమర్శించారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు మద్దతిస్తే అనాధల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టలో అనాధలకు రెసిడెన్షియల్ స్కూల్ కట్టిస్తాననీ నమ్మబలికిన కేసీఆర్ రాష్ట్రంలో ఎక్కడా కట్టలేదని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మంది పిల్లలు అనాధలయ్యారనీ, రెండేండ్లలో అనాధల సంఖ్య పెరిగిందన్నారు. వారి గురించి అధ్యయనం చేసి మరిచిపోవడం సీఎంకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. అనాధలకు గురుకులాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలనీ, సరూర్‌నగర్‌లో అనాధలకు కేజీ టూ పీజీ ఉచిత విద్యనందించాలనీ, ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, అనాధాశ్రయాలకు ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనాధల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన పోరాటానికి ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు మద్దతు ప్రకటించాయి.

రాజ్యాన్ని ప్రజాస్వామీకరించాలి

రాజ్యాన్ని ప్రజాస్వామీకరించాలనీ, సమాజాన్ని మానవీకరించలని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. స్వార్థంగా బతకడమే గొప్ప జీవితమనే సిద్ధాంతాలు కూడా వస్తున్న సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్న ప్రపంచంలో తాము ఉన్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో అనాధల హక్కుల కోసం గొంతెత్తడం చారిత్రక సందర్భమన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో అభివద్ధి కుంటుపడుతుందని భావించే ప్రభుత్వాల విధానాలతో భవిష్యత్తులో అనాధల సంఖ్య మరింత పెరిగే ప్రమాదముందని హెచ్చరించారు. పిల్లలు సంతోషంగా లేని సమాజం బాగుపడదని తెలిపారు.

అనాధల హామీల విస్మరణ అత్యంత దుర్మార్గం

అనేక వర్గాలకిచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించడం దుర్మార్గమైతే, అనాధలకిచ్చిన హామీలు కూడా అమలు చేయకపోవడం అత్యంత దుర్మార్గమని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ విమర్శించారు. అనాధల కోసం రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు చేస్తామనీ, ముందుగా యాదాద్రి నుంచి మొదలు పెడతామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. యాదాద్రిలో దేవాలయ నిర్మాణం పూర్తి చేశారే కానీ, పాఠశాల కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ కార్డులను పంపిణీ చేయాలనీ, ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ మాదిరిగా అనాధలకు సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ చేశారు. అనాధలు సమాజంలో అందరితో గౌరవంగా బతికేందుకు వీలుగా అవసరమైన కార్యక్రమాల కోసం నిధులు కేటాయించాలని సూచించారు.

అంతు లేని అత్యాచారాలు

అనాధలపై దాడులు, అత్యాచారాలు విపరీతంగా జరుగుతున్నాయనీ, అయితే అవి వెలుగులోకి రావడం లేదని ఏహెచ్‌పీవీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటయ్య తెలిపారు. కేవలం నెల రోజుల వ్యవధిలో రాష్ట్రంలో 300కు పైగా దాడులు, అత్యాచారాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనాధల కోసం హాస్టళ్లను 365 రోజులు నడపాలనీ, తాము చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. పండుగలకు సెలవులివ్వొద్దనీ తాము కోరామనీ, సెలవులిస్తే ఇండ్లే లేని వారు ఎక్కడికి వెళతారని ప్రశ్నించారు. వారికి ఇంటర్మీడియట్, డిగ్రీలో సీట్లు కేటాయించాలనీ, మంత్రివర్గ ఉపసంఘం డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ మల్లు రవి, రాములు నాయక్ (కాంగ్రెస్), రావుల చంద్రశేఖర్ రెడ్డి (టీడీపీ), ఏపూరి సోమన్న (వైఎస్సార్టీపీ), ఇందిరా శోభన్ (ఆప్), అంజయ్య నాయక్ (సీపీఐ), సాధినేని వెంకటేశ్వర్ రావు (సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ), రాజు (ఏహెచ్‌పీవీ), అద్దంకి దయాకర్ (తెలంగాణ మాల మహానాడు), జాజుల శ్రీనివాస్ గౌడ్ (బీసీ సంక్షేమ సంఘం) నాయకులు కోల జనార్ధన్ (జేఏసీ), రాంబాబు (వికలాంగుల హక్కుల పోరాట సమితి) తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

- సీఎంకు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన సీఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలో 23వేల మంది వీఆర్ఏలు ఉన్నారనీ, వారందరినీ పేస్కేల్ ఎంప్లాయిస్‌గా గుర్తిస్తామనీ, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామనీ, 55ఏండ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలిస్తామంటూ అసెంబ్లీ సాక్షిగా సీఎం హామీ ఇచ్చిన విషయాన్ని తమ్మినేని గుర్తుచేశారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏలను ఇతర శాఖలకు పంపిస్తూ రెగ్యులరైజ్ చేస్తామని సీఎం చెప్పిన మాటలను తమ్మినేని లేఖలో ప్రస్తావించారు. వీఆర్ఏల ఆందోళన నేపథ్యంలో మంత్రి కేటీఆర్, అప్పటి సీఎస్ సోమేష్‌కుమార్ వారికి స్పష్టమైన హామీలిచ్చారని తెలిపారు. వీఆర్ఏ సంఘాల ప్రతినిధులను ప్రగతిభవన్‌కు పిలిచి వారితో మంత్రి కేటీఆర్, సీఎంఓ అధికారులు చర్చలు జరిపి డిసెంబర్ 22న సీఎం సమక్షంలో వివరంగా చర్చిద్దామని చెప్పి ఇప్పటి వరకు వాటిపై స్పందించలేదని అన్నారు. వీఆర్ఏల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ తరగతులకు చెందినవారేనని పేర్కొన్నారు. వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ విధులను వారితోనే చేయిస్తున్నారని తెలిపారు. పేస్కేలు, పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్‌కార్డులు, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, మెటర్నటీ, క్యాజువల్ సెలవులు లాంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో.. ఇప్పటికే కొంతమంది ఆర్థిక, మానసిక బాధతో మరణించారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి వీఆర్ఏలు 80 రోజుల పాటు నిరసనలు, సమ్మెలు చేసారని, ఆ సమయంలో 65 మందికి పైగా మరణించారని తమ్మినేని గుర్తుచేశారు. ప్రభుత్వ హామీపై నమ్మకంతో వీఆర్ఏలు సమ్మె విరమించి 100 రోజులు గడిచిందని పేర్కొన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ సెప్టెంబర్ ఆరున సీఎం దష్టికి కూడా తీసుకొచ్చిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే వీఆర్ఏలతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తమ్మినేని విజ్ఞప్తి చేశారు.

పీఈటీ ఫలితాలను వెంటనే విడుదల చేయాలి

- 2017పరీక్ష అభ్యర్థుల ఆందోళన



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి 2017 గురుకుల పీఈటీ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీఈటీ అభ్యర్థుల సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఆందోళనకు దిగారు. వివిధ జిల్లాల నుంచి పిల్లలతో సహా తరలివచ్చిన అభ్యర్థులు.. నాంపల్లిలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముందు రోడ్డుపై బైటాయించారు. కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సదానంద్ గౌడ్ మాట్లాడుతూ.. 2017 సెప్టెంబర్‌లో గురుకుల పోస్టులకు పీఈటీ పరీక్షలు రాసినప్పటికీ ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదన్నారు. కమిషన్ చైర్మెన్ ఉద్దేశపూర్వకంగానే ఫలితాలు ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితాలు వెల్లడించకపోవడంతో మనస్తాపానికి గురై 8 మంది అభ్యర్థులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా టీఎస్‌పీఎస్సీ జాప్యం చేస్తుందన్నారు. 616 పోస్టులకుగానూ 1:2 ప్రాతిపదికన 1232 మంది అభ్యర్థులు గతంలో ఎంపిక అయ్యారని తెలిపారు. ఇంతవరకు వాటి వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టలేదన్నారు. అభ్యర్థులకు కుటుంబ పోషణ భారం అవుతోందని.. వారు మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలంటే.. ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని వెంటనే ఫలితాలు ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

విద్యకు అధిక నిధులు కెటాయించాలి : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సరైన విద్య లేకుంటే మానవ సమాజం పురోగతి సాధించలేదని తెలిపారు. విద్యకు సరైన ప్రాధాన్యం ఇచ్చిన సమాజం మాత్రమే తన లక్ష్యాలను చేరుకుంటుందని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర విద్యార్థి విభాగం సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ, మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో అమ్మాయిలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అన్ని పాఠశాలల్లో క్రీడా మైదానాలను, లైబ్రరీలను, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలనీ, అదేవిధంగా టీచర్ల భర్తీ ప్రక్రియ చేపట్టాలని కూనంనేని డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు, సబ్ కమిటీ కన్వీనర్ పుట్ట లక్ష్మణ్, సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, అశోక్ స్టాలిన్, రెహమాన్, రఘురాం నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

మెట్రో రైల్ పొడిగింపునకు రూ.254 కోట్లు మంజూరు చేయాలి

- కేంద్రానికి మెట్రో రైల్ ఎమ్‌డీ ఎన్వీఎస్ రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెట్రో రైల్ పొడిగింపునకు రూ.254 కోట్లు మంజూరు చేయాలని ఆ సంస్థ ఎమ్‌డీ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. కేంద్ర పట్టణాభివద్ధి, హౌసింగ్ వ్యవహారాలపై నియమించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సోమవారం హైదరాబాద్‌లో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును సమీక్షించింది. ఈ సందర్భంగా ఆయన, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో రైల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామమని తెలిపారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న హరితహారం తదితర పథకాలను వివరించారు. పురపాలకశాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే క్రమంలో స్థానిక సంస్థల సంఖ్యను 68 నుంచి 142కు పెంచినట్టు తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణ, జలమండలి ఎండీ దానకిషోర్ పాల్గొనగా, సమావేశానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ లాలన్ సింగ్ అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ కమిటీ సభ్యులు చర్చించారు.

బీఆర్ఎస్ అరాచకాలపై చార్జిషీట్ విడుదల చేస్తాం

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ అరాచకాలపై త్వరలో ఛార్జీషీట్ విడుదల చేస్తామని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మెన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే బీజేపీపై ఏఐసీసీ చార్జీషీట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ రెండు పార్టీలు వైఫల్యం చెందాయన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామంటిరి ఏమైందని ప్రశ్నించారు. వారానికో అంశంపై చార్జీషీట్ విడుదల చేసి, ప్రభుత్వ విధానాలను ఎండగడతామని తెలిపారు.

భ్రష్టు జుమ్లా పార్టీ (బీజేపీ), బందిపోటుల రాక్షసుల సమితి (బీఆర్ఎస్)గా నామకరణం చేసినట్టు తెలిపారు. ఏఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26 నుంచి 119 నియోజకవర్గాల్లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ మాట్లాడుతూ స్మితాసబర్వాల్ ఇంటిలో ఆగంతుకుడి ప్రవేశంపై ఇప్పటికి కేసీఆర్ స్పందించలేదని విమర్శించారు. సికింద్రాబాద్ అగ్నిప్రమాదంలో చనిపోయిన ఆ ఇద్దరి ఆచూకీ ఎక్కడ? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ ఈ రెండు నెలలపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. మల్లు రవి మాట్లాడుతూ బీఆర్ఎస్ నియంత పాలన, సీఎం కేసీఆర్ అబద్ధాల(108)పై త్వరలో పుస్తకాన్ని విడుదల చేస్తామన్నారు.

ఇండ్ల స్థలాల కోసం రిలే దీక్షలు



టీడబ్ల్యూజేఎఫ్ తీర్మానం

- రైల్వేపాసుల కోసం ఎంపీలకు వినతిపత్రాలు
- పూర్తిస్థాయిలో హెల్త్‌కార్డులు అమలుచేయాలని డిమాండ్

నవతెలంగాణ -హైదరాబాద్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం వెంటనే విధానాన్ని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర కేంద్రం హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చెయాలని కోరింది.

సమస్యల పరిష్కారం కోసం ఈనెలా ఖరులో హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిరసన దీక్షలు చేపట్టాలని తెలంగాణ ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం తీర్మానించింది. హైదరాబాద్‌లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆఫీసు బేరర్ల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్యలను చర్చించి ఆఫీస్ బేరర్ల సమావేశం పలు తీర్మానాలను ఆమోదించింది. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టాలనీ, ఈ దీక్షల్లో అన్ని జిల్లా కమిటీల బాధ్యులు, జర్నలి స్టులు పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది.

ఇండ్ల స్థలాల సమస్య గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉందని గుర్తుచేసింది. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు జిల్లాల పర్యటనల సందర్భంగా అనేక చోట్ల హమీలు ఇచ్చారని చెప్పారు. వెంటనే వాటిని పరిష్కరించాలని కోరారు. అలాగే హౌసింగ్ సొసైటీలతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లోనూ అనేక మంది జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని అభిప్రాయపడ్డారు.

అదే విధంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సమస్యను పార్లమెంటు సమా వేశాల్లో చర్చించి వాటిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఆయా పార్టీ లకు చెందిన పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు సమర్పించాలని సమావేశం తీర్మానించింది.

జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో సరిగా పనిచేయడం లేదనీ, ఈ సమస్యపై వెంటనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును మరోసారి కలవాలని నిర్ణయించింది. అలాగే ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 5న నిర్వహించాలనీ, అనంతరం రాష్ట్ర విస్తతస్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు.

రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా
26న జిల్లా కేంద్రాల్లో వాహన ర్యాలీలు

- వైఎమ్‌సీఏ నుంచి ఆర్‌టీసీ క్రాస్‌రోడ్ వరకు ప్రదర్శన
- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న జిల్లా కేంద్రాల్లో వాహన ర్యాలీలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చింది. హైదరాబాద్ నగరంలో నారాయణగూడ (వైఎంసీఏ) నుంచి ఆర్‌టీసీ క్రాస్‌రోడ్ వరకు వాహన ప్రదర్శన ఉంటుందని పేర్కొంది. సోమవారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో ఎస్‌కేఎం రాష్ట్ర కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు తీగల సాగర్, పశ్యపద్మ, వేములపల్లి వెంకట్రామయ్య, జక్కుల వెంకటయ్య, ప్రసాదన్న మాట్లాడుతూ....కనీస మద్దతు ధరల చట్టం చేయడం, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, రైతు రుణమాఫీ, లఖీంపూర్ ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. మూడు సాగు చట్టాలను రద్దు చేయాలనే ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనీ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్న, చిన్న కారు రైతులకు కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కేరళ ప్రభుత్వ తరహాలో కేంద్ర ప్రభుత్వం రైతురుణ మాఫీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులు, మహిళలు, విద్యార్థి, యువజనులు, గిరిజన, సామాజిక, మైనారిటీ సంఘాలు ఐక్యంగా వాహన ర్యాలీలో పాల్గొనాలనివిజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలోబాల్‌రాజు(ఏఐటీయూసీ), మధు(సీఐటీయూ),శ్రీరాంనాయక్(గిరిజనసంఘం),ఝాన్సీ (పీవోడబ్ల్యూ),ప్రదీప్(పీవైఎల్),పి.జంగారెడ్డి,మూడ్‌శోభన్(తెలంగాణరైతసంఘం),కోటేశ్వరరావు,మండలవెంకన్న(ఏఐకేఎంఎస్),నీతు శర్మ(తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం) తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యత



తెలంగాణ పౌర స్పందన వేదిక

- ప్రధానికి కొరియర్ ద్వారా వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్ (2023-24)లో విద్యారంగానికి 10 శాతం, వైద్య రంగానికి ఆరుశాతం చొప్పున కేటాయించాలని తెలంగాణ పౌర స్పందన వేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కొరియర్ ద్వారా 13789 సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. హైదరాబాదులో 2035 సంతకాలు, రంగారెడ్డిలో 3503, మేడ్చల్ జిల్లాలో 1255, నల్లగొండలో 1254, సూర్యాపేటలో 3115, ఖమ్మంలో 1634,యాదాద్రి-భువనగిరిలో 710, హన్మకొండలో 283 మంది ద్వారా సంతకాలు సేకరించినట్టు పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎం.రాధేశ్యాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొఠారి కమిషన్ (1964-66) కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 10 శాతం నిధులు కేటాయించాలని సిఫారసులు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఆయా ప్రభుత్వాలు దీన్ని పట్టించుకోలేదని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సైతం నానాటికీ కుదిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో కనీసం ఆరు శాతం నిధులు కేటాయించాల్సి ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నప్పటికీ ఆయా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని విమర్శించారు. గత ఐదేండ్లలో విద్యకు 3,04 శాతం, 3.04శాతం, 3.26 శాతం, 2.67 శాతం, 2.64 శాతం చొప్పున, వైద్యానికి 2.16 శాతం, 2.23శాతం, 2.02 శాతం, 2.01 శాతం, 2.01 శాతం చొప్పున మాత్రమే కేటాయించిందని గుర్తుచేశారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మనదేశాన్ని ఒకటిగా నిలపాలంటే ఈ కేటాయింపులు సరిపోవని పేర్కొన్నారు. రాబోవు బడ్జెట్‌లో (2023-24) విద్యారంగానికి 10 శాతం, వైద్య రంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

బుర్ర వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వడ్డెర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం తెలిపారు. వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని తెలిపారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇడగొట్టి సాయిలు, పల్లపు విగ్నేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ డేరంగుల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు దండుగుల నరసింహులు, డేరంగుల కృష్ణ, బొంత కొమురెల్లి ఇరగ దిండ్ల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

టీచింగ్ ఆస్పత్రుల్లో 30 మంది రేడియోగ్రాఫర్లు


పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చిన వైద్యారోగ్య శాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీచింగ్ ఆస్పత్రుల్లో 30 మంది రేడియోగ్రాఫర్లను నియమిస్తూ వైద్యారోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు కేసు తొలగిపోవడంతో కొత్తగా 30 మంది రేడియోగ్రాఫర్ల నియామకం జరగగా, వీరి సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు వీలుగా బోధనాస్పత్రుల్లో నియమించింది. రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల అధ్వర్యంలో రేడియోగ్రాఫర్ల పోస్టుల భర్తీ కోసం 2017లో టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అనంతరం అర్హులతో కూడిన సెలక్షన్ లిస్ట్ విడుదల చేయగా, ఆయా పోస్టుల్లో తమకు వెయిటేజీ కావాలని కొందరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. దీంతో భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఆలస్యం కావడం వల్ల అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చొరవ చూపింది. ఈ క్రమంలో కేసును కొట్టేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో భర్తీకి మార్గం సుగమమైంది. టీఎస్పీఎస్సీ సెలక్షన్ లిస్ట్ విడుదల చేసిన వెంటనే, సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించి, వారికి పోస్టింగులు ఇస్తూ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్‌కు అభినందనలు

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ డి.జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ-నాగోల్

మంచి ఆశయంతో ఏర్పడిన ఫ్రెండ్స్ క్లబ్ 15 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ స్నేహితులను, క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ డి.జనార్దన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల వి- స్పోర్ట్స్ అకాడమీలో ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్స్ కప్-2023 ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అందరూ కలిసి రావడం మంచి నిర్ణయమన్నారు. తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని, క్రీడాకారులకు తన వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీనివాస గుప్త తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్‌ను నిర్వాహకులు సన్మానించారు. టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించిన వారు.. 35 ప్లస్ విభాగంలో వేణు, కార్తీక్, 50 ప్లస్ విభాగంలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ నరేష్, ఏసీపీ వెంకట్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ శోభన్ బాబు, నరేందర్, రాజిరెడ్డి, రఘుపతి రెడ్డితోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అసహన మేఘాల్లో..!

మన దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజలకు అపారమైన నమ్మకం. తమను నేతలు దగా చేసినపుడో, ప్రభుత్వాధికారులు పీడించినపుడో, పోలీసుల వలనో, అసాంఘిక శక్తులనుంచో.. ఇలా సమస్త వ్యవస్థల నుంచీ తమకు అన్యాయం జరిగినపుడో న్యాయం కోసం సామాన్య జనం న్యాయ వ్యవస్థవైపు ఆశగా చూస్తారు. ఎంతో నమ్మికతో కోర్టు గడప తొక్కుతారు.

మనుషుల్ని, వారి ఆహారపు అలవాట్లని, సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించలేని సరికొత్త జాతీయవాదం మన ముందుకొచ్చింది. అసంఖ్యాకులైన భారతీయులందరూ ఆంక్షలతో బతకాల్సిందే. దేశభక్తికి సరికొత్త నిర్వచనం ఇచ్చేసిన తరుణంలో ఏమి తింటే, ఏమి అంటే ఏమవుతుందోనన్న దిగులు సర్వత్రా నెలకొంది. దేశంలో ఎన్నికల వాతావరణం మొదలైన నేపథ్యంలో ఇంకెంత ఉన్మాదం చెలరేగుతుందో..! ఇంకెలాంటి ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందో? పౌర సమాజమంతా ఒక్కటిగా నిలబడి పోరాడితే తప్ప ఈ విష సంస్కృతిని అరికట్టలేం. 'న్యాయమో... రామచంద్రా' అని దేశం ఎదురుచూస్తున్నది.

కానీ, ఆ న్యాయ వ్యవస్థ మీదే నమ్మకం కోల్పోయే ప్రమాదమిప్పుడు రోజురోజుకు పెరుగుతోంది. గోహత్యలను అడ్డుకుంటే ప్రపంచంలోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయని గోవుల అక్రమ రవాణా కేసు విచారణ సందర్భంగా.. గుజరాత్‌లోని తాపీ జిల్లా కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో జీవిత ఖైదుతో పాటు రూ.5లక్షల జరిమానా విధించింది. జడ్జి తన తీర్పును వెలువరిస్తూ ఆవు కేవలం జంతువు మాత్రమే కాదు, 68కోట్ల పవిత్ర స్థలాలకు, 33కోట్ల దేవత లకు నిలయమని వ్యాఖ్యానించారు. అంతటితో ఆగలేదు ఆ న్యాయమూర్తి గోవధ చట్టాలను సమర్థించడం, ఆవుపేడతో రేడియేషన్ సమస్య రాదని సైన్స్ రుజువుచేసిందని, గోమూత్రం సర్వరోగ నివారిణి అని స్వయంగా 'శ్లోకాలు' పఠించారు. రాజ్యాంగాన్ని, చట్టాలను అనుసరించి చెప్పాల్సిన తీర్పులను పురాణాలు, కట్టుకథల ఆధారంగా చెప్పడం విస్తుగొల్పుతోంది. న్యాయ వ్యవస్థలోనూ తమ విభజన రాజకీయాలను జొప్పించి తాము వ్యతిరేకిస్తున్న సమూహాన్ని కాషా యానుకూల తీర్పులతో అకారణంగా, అన్యాయంగా బలిచేస్తున్నా రనడానికి ఇంతకంటే ఉదాహరణలేమి కావాలి?




దేశమంతటా అసహన మేఘాలు అలుముకుని ఉన్న కాలమిది. ఆ 'పరివారాని'కి నచ్చనిది తిన్నా, కట్టుకున్నా సహించలేని పరిస్థితులు మెడమీద కత్తిలా వేలాడుతున్న సమయమిది. కానీ, వాస్తవమేంటే గతం కంటే వీరికాలం లోనే 'గో' మాంసం ఎగుమతులు అనేక రెట్లు పెరిగాయి. ఆ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నదీ వీరి సహచరులే. ఈ ప్రభుత్వాలు చేసే చట్టాలు కేవలం ఒకే వర్గానికే తప్ప, వారికి వర్తించవు. అయినా తరతరాలుగా ఈ దేశంలోని ఆహారపు అలవాట్లను వ్యతిరేకించి చిచ్చు రేపడమే సంఘ్ పరివార్ రాజకీయ దురుద్దేశం. ఈ విధంగా కుల, మత దురహంకార మంటలు రేపుతుంటే... అక్కడి ప్రభుత్వాలు ఆ మంటలార్పకుండా చోద్యం చూస్తు న్నాయి. 'కసాయి'మూకలు వాటితో చలి కాచుకోవడం ఆందోళనకరం. సైద్ధాంతికంగా తమకు వ్యతిరేక నేపథ్యం ఉన్న న్యాయమూర్తులను ఆ న్యాయవ్యవస్థచేతే వెంటాడి, వేధించే పాలకుల దుస్సాహసాలు ఢిల్లీ మూకదాడులపై విచారణకు ఆదేశించిన న్యాయమూర్తి ఉదంతంలో మనం చూశాం.

మనుషుల్ని, వారి ఆహారపు అలవాట్లని, సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించలేని సరికొత్త జాతీయవాదం మన ముందుకొచ్చింది. అసంఖ్యాకులైన భారతీయు లందరూ ఆంక్షలతో బతకాల్సిందే. దేశభక్తికి సరికొత్త నిర్వచనం ఇచ్చేసిన తరుణంలో ఏమి తింటే, ఏమి అంటే ఏమవుతుందోనన్న దిగులు సర్వత్రా నెలకొంది. దేశంలో ఎన్నికల వాతావరణం మొదలైన నేపథ్యంలో ఇంకెంత ఉన్మాదం చెలరేగుతుందో..! ఇంకెలాంటి ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందో? పౌర సమాజమంతా ఒక్కటిగా నిలబడి పోరాడితే తప్ప ఈ విష సంస్కృతిని అరికట్టలేం. 'న్యాయమో... రామచంద్రా' అని దేశం ఎదురుచూస్తున్నది.

బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచీ గోరక్షణ పేరుతో గ్రామాల్లో మూకలుగా ఏర్పడి ముస్లింలు, దళితులపై పాశవిక దాడులకు పాల్పడి కొట్టి చంపుతున్నారు. బీజేపీ ఏలుబడిలోని హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనే మతోన్మాదుల దురాగతాలు అత్యధికంగా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటివరకు జరిగిన గోమూకల హింసా ఘటనల్లో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండటంతో గోమూకలు మరింత విజృంభిస్తున్నాయి. ఇలాంటి తీర్పులు ఆ మూకలకు కొత్త శక్తిని అందిస్తాయి. మూకలు పాల్పడే వివిధ నేరాలకు విధించగలిగే శిక్షల గురించి భారతీయ శిక్షాస్మృతి చెబుతున్నది. కానీ, మూకదాడులకు ప్రత్యేకంగా ఉద్దేశించిన చట్టమేమీ లేకపోవడమే వారికి మరింత బలాన్ని ఇస్తోంది. ఇంతవరకు అలాంటి చట్టాలు లేకపోయినా ఇప్పుడు ఆ చట్టాల అవసరమూ చాలా ఉన్నదన్న విషయం ఈ తాజా తీర్పు స్పష్టం చేస్తోంది. దేశంలో మూకదాడులు ఒక కొత్త నియమంగా మారిపోయాయి. ఈ వాతావరణాన్ని ఎంతటి కఠినమైన చట్ట మైనా బద్దలు కొట్టగలదా అన్న అనుమానం కలగక తప్పదు. దాడులకు పాల్పడుతున్న వారిని ప్రశంసిస్తూ స్వయంగా కేంద్రమంత్రులే కార్యకర్తలను రెచ్చగొడు తుండటం, పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమైన నేపథ్యంలో చట్టాలు మాత్రమే సమస్యను పరిష్కరించగలవన్నది సందేహమే. సమాజంలో సర్వత్రా అలుముకున్న ఈ భయానక ధోరణిని నిర్మూలించడానికి ఇప్పుడు ప్రధానంగా కావల్సింది రాజకీయ చిత్తశుద్ధి మాత్రమే.

ప్రజాసంక్షేమం - వక్రభాష్యాలు

పరస్పరం భిన్నమైన వర్గాలు ఒక సమాజంలో ఉన్నప్పుడు అక్కడ పాలకవర్గానికి తాను సాగించే వర్గ అణచివేతను సమర్థించుకోవడం అవసరం. అందుకు వీలుగా ఉండే చర్చను అది ప్రచారంలో పెడుతుంది. అటువంటి చర్చకు కొన్ని పదాలను ప్రత్యేకంగా అది ముందుకు తెస్తుంది. నయా ఉదారవాదం కూడా తనకు అనుకూలంగా ఉండే విధంగా ఒక చర్చను ముందుకు తెచ్చింది. ఆ చర్చలో తరచూ ఉపయోగిస్తున్న ఒక పదం "పాపులిజం" (ఓట్లకోసం చేపట్టే ప్రజాకర్షక విధానాలు అంటూ కొందరు ఈసడించుకునేది). ఈ పదానికి మీడియాలో అధిక ప్రాచుర్యం లభిస్తోంది. నయా ఉదారవాద విధానాల వలన ఎక్కువగా లబ్ధి పొందిన ఉన్నత మధ్యతరగతివర్గాల ప్రజలు ఈ విధానాలే కొనసాగాలని బలంగా కోరుకుంటున్నారు కనుక వారిద్వారా ఈ పదాన్ని ఎక్కువగా ప్రచారంలో పెడుతున్నారు. ఈ పదానికి వాస్తవంలో మంచి అర్థమే ఉంది. కాని దానిని ఎంతగా వక్రీకరిస్తున్నారంటే అభ్యుదయ భావాలు ఉండి సవ్యంగా ఆలోచించగల వ్యక్తులు సైతం దాని వక్రభాష్యాల ప్రభావానికి లోనవుతున్నారు. కార్పొరేట్ మీడియా ఆ పదానికి చెప్తున్న నికృష్టమైన అర్థంలోనే వాళ్ళు కూడా దానిని ఉపయోగిస్తున్నారు.



ప్రభాత్ పట్నాయక్

ఇంతకూ ఈ "పాపులిజం" అన్న పదం నయా ఉదారవాద మేధావులు కనిపెట్టినది కాదు. చాలా కాలం ముందునుంచే దీనిని వాడడం జరుగుతోంది. రష్యన్ మార్క్సిస్టులు, లెనిన్ కూడా, నరోద్నిక్కులను ఉద్దేశించి "పాపులిస్టులు" అన్న పదాన్ని ఉపయోగించేవారు. ప్రజలలో వివిధ వర్గాలు ఉన్నప్పటికీ, ఆ తేడాలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా అందరినీ ఒకే గాటన కడుతూ నరోద్నిక్కులు "ప్రజలు" అన్న పదాన్ని ఉపయోగించేవారు. ఆ విధంగా ప్రజల నడుమ ఉండే వర్గ విభేదాలపట్ల విచక్షణ పాటించని ధోరణిని ఎత్తిచూపడానికి నరోద్నిక్కులను పాపులిస్టులు అని అన్నారు. దానర్థం "ప్రజలు" అనేవారిని కించపరచడం ఎంతమాత్రమూ కాదు. కార్మికులను, రైతాంగాన్ని కలిపి చెప్పడానికి లెనిన్ "శ్రామిక ప్రజలు" అన్న పదాన్ని తానే ఉపయోగించాడు. తక్కిన ప్రజలకు, వీరికి నడుమ ఉన్న తేడా చెరిగిపోకుండా ఉండాలనే ఆ విధంగా ఉపయోగిం చాడు. అయితే నయా ఉదారవాదం ఇప్పుడు ఈ పాపులిజం అన్న పదాన్ని వేరే అర్థాలతో వాడుతోంది. మత దురహంకారాన్ని రెచ్చగొట్టి శ్రామిక ప్రజల్లోని ఏ తరగతినైనా సమీకరించడానికి పూనుకుంటే దానినీ పాపులిజం అనే అంటోంది. మరోపక్క వారిని ఆర్థికంగా ఆదుకునే చర్యలు ఏవి చేపట్టినా వాటినీ పాపులిజం అనే అంటోంది.

ఫాసిస్టులు, అర్ధ ఫాసిస్టులు తాము ప్రజలపై సాగిస్తున్న అణచివేతను కప్పిపుచ్చుకోడానికి ఇచ్చే పిలుపులనూ పాపులిజం అని అంటున్నారు. మరోవైపు ఆ ప్రజలు తమపై సాగుతున్న అణచివేత నుండి కొంత ఊరట పొందడం కోసం చేసే ప్రయత్నాలనూ పాపులిజం అనే అంటున్నారు. మొదటితరహాను మితవాద పాపులిజం అని, రెండో తరహాను వామపక్ష పాపులిజం అని అంటున్నారు. ఈ విధంగా చేయడం సైద్ధాంతికంగా బుద్ధిమాంద్యాన్ని కలిగించడమే కాదు, "మితవాద" పాపులిజం తోబాటు, "వామపక్ష" పాపులిజాన్ని కూడా అపవిత్రమైనదిగా చిత్రీకరించడానికి దారి తీస్తోంది. రెండింటినీ ఒకే గాటన కడుతోంది. ఈ రెండు ధోరణులూ తప్పు అని, ఈ రెండింటికీ నడుమ ఒక మధ్యేవాద (ఉదారవాద బూర్జువా ధోరణి) ధోరణి ఉందని, అదే సరైన ధోరణి అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రష్యన్ మార్క్సిస్టులు ఒకానొక సైద్ధాంతిక చర్చలో "ప్రజలు" అనే పదాన్ని అవగాహన చేసుకోవడం ఎలా అన్న సందర్భంలో ఉపయోగించిన "పాపులిజం" అనే పదం ఇప్పుడు తప్పుడు అర్థంలో వాడుతున్నారు. ఉదారవాద బూర్జువా సిద్ధాంతమే చాలా విశిష్టమైనది అన్న అభిప్రాయాన్ని కలిగించడానికి ఈ విధంగా చేస్తున్నారు.

ఇదేదో గందరగోళం మాత్రమే అని అనుకోవద్దు. చాలా స్పష్టంగా వాళ్ళు ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారు. "మితవాద" పాపులిజం పేర చెలామణి అవుతున్న ఫాసిస్టు, నయా ఫాసిస్టు లేదా అర్ధ ఫాసిస్టు ధోరణులన్నిటికీ ఉన్న ప్రధాన లక్షణం ప్రజానీకానికి ఏవిధమైన ఆర్థిక ప్రయోజనా లనూ కల్పించకపోవడమే. దానికి భిన్నంగా "వామపక్ష" పాపులిజం సంక్షేమ చర్యలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. కనీసం ప్రజలకు ఆర్థిక సహాయాన్నైనా అందించమని కోరుతుంది. ఈ రెండు రకాలనూ ఒకే గాటన కట్టడం, పైగా పాపులిజం అనేదే తప్పు అని చిత్రీకరించడం ద్వారా నయా ఉదారవాదం ప్రజలకు ఏవిధంగానైనా ఆర్థిక సదుపాయాలనూ కలుగజేయడమే తప్పు అన్నవైఖరిని అనుసరిస్తోంది. ఆ విధంగా ప్రజలకు రాయితీలను కల్పించే విధానాలను విడనాడాలని, దానికి బదులుగా ప్రభుత్వాలు జీడీపీ వృద్ధి సాధించడంమీదనే దృష్టి సారించాలని ప్రబోధిస్తుంది. ప్రజా సంక్షేమ చర్యలను చేపడట్టడం వలన వృద్ధికి కావలసిన ఆర్థిక వనరులు లేకుండా పోతాయని, అటువంటి సంక్షేమచర్యలను అమలు చేయడం వృధా ఖర్చు మాత్రమే అని, కేవలం ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం మాత్రమే అటువంటి సంక్షేమ చర్యలను కొన్ని రాజకీయ పార్టీలు చేపడతాయని ప్రచారం చేస్తుంది. సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించేదిశగా ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టినా, అవన్నీ తెలివితక్కువ చర్యలేనన్న నిర్ధారణకు ఈ నయా ఉదారవాదతర్కం దారి తీస్తుంది.



నయా ఉదారవాద వ్యవస్థను ఈ విధమైన చర్చ పూర్తిగా సమర్థిస్తుంది. ఈ నయా ఉదారవాద విధానాలు అమలు కాకమునుపు సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించాలన్న అంశాన్ని ఎవరైనా చర్చనీయాంశం చేస్తే దానిని ఎవరూ విమర్శించేవారు కాదు. వాస్తవానికి ఇందిరాగాంధీ ఒక ఎన్నికలలో గరీబీ హటావో నినాదాన్ని ఇచ్చి విజయం సాధించారు. ఆ పేదరికాన్ని ఆమె తగ్గించలేదన్నది వేరే విషయం. కానీ ఆ నినాదాన్ని ఆమె అమలు చేయనందుకు విమర్శించారే తప్ప ఆ నినాదమే తప్పు అని ఎవరూ అనలేదు. దేశ జీడీపీలో కేవలం 5శాతాన్ని పూర్తిగా పేదరిక నిర్మూలనకు కేటాయించగలిగితే పేదరికమే లేకుండా పోతుందని అమర్త్యసేన్ ఎప్పుడూ చెప్తూండేవారు. ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ నియంత్రణలో నడిచిన కాలంలో పేదరిక నిర్మూలన ప్రభుత్వ ప్రధాన కర్తవ్యాలలో ఒకటిగా ప్రాధాన్యత కలిగివుండేది. నయా ఉదారవాద వ్యవస్థ వచ్చాక ఆదాయాల్లో, సంపదలో అసమానతలు తగ్గేమాట అటుంచితే విపరీతంగా పెరిగిపోయాయి. ఆ అసమానతలను తగ్గించడం ఎలా అన్నది వాస్తవానికి ప్రధాన ఎజండాగా ఉండాలి. కాని ఆ విధంగా లేదు. ఆ కర్తవ్యానికి "పాపులిజం" అన్న పేరు తగిలించి అదేదో పనికిమాలిన కర్తవ్యం అన్నట్టు ప్రచారం చేస్తున్నారు. సమానత్వం సాధించడం అనే ఆదర్శాన్ని కార్పొరేట్ పెట్టుబడి చీదరించుకుంటోంది. ఆ కార్పొరేట్లకి తోడుగా ఈ మధ్య లాభపడుతున్న ఉన్నత మధ్యతరగతివర్గం కూడా పేదలకు అందించే ఆర్థిక సహాయాలను పనికిమాలిన చర్యలుగా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తోంది.

బూర్జువా ఆర్థిక విధానంలో ఎప్పుడూ ఆర్థికవృద్ధికే అధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోవడం వలన ఆర్థికవృద్ధికి అది ఆటంకంగా ఉంటుంది అని ఆడం స్మిత్ ఎప్పుడూ వాదించేవాడు. ఆర్థికవృద్ధి ఫలితాలు శ్రామికవర్గానికి చేరవు అని అతనికి బాగాతెలుసు. దేశ సంపదను నిరంతరం పెంపొందించడమే ఒక లక్ష్యంగా ఉండాలన్నది అతని దృక్పథం. అతనికన్నా ముందరి ఆర్థికవేత్తల మాదిరిగా అతను సంపద అంటే బంగారమూ వెండీ అని భావించలేదు. సరుకులను ఉత్పత్తి చేసే సాధనాలను (యంత్రాలు, ముడిసరుకు వగైరా) కలిగివుండడమే సంపద అని ఆడం స్మిత్ భావించాడు. డేవిడ్ రికార్డో కూడా ఉత్పత్తి సాధనాలను పెంచుకోవడమే ప్రధానం అని భావించాడు. కాని రికార్డోకూ ఆ విధంగా సంపదను పెంచినందువలన కార్మికులకు ఎటువంటి ప్రయోజనమూ చేకూరదు అన్న సంగతి తెలుసు.

ఒకవేళ కార్మికవర్గం సంపద వృద్ధి ఫలితంగా ప్రయోజనం పొందితే అది ఆ కార్మికవర్గ జనాభా పెరుగుదలకు దారి తీస్తుందని, అందుచేత కార్మివర్గానికి ప్రయోజనం కలగాలంటే వారి జనాభా పెరగకుండా నియంత్రించాలని వారు తలచారు. అయితే ఆ జనాభా నియంత్రణ అన్నది ఆ కార్మికుల చేతుల్లో మాత్రమే ఉన్న విషయం. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మాత్రం కార్మికుల స్థితిగతులు మెరుగుపడాలని, అందుకోసం వారు

"పాపులిస్టు చర్యలు" అంటూ(పత్రికల్లో ప్రజాకర్షక విధానాలు అంటారు) ఈ నయా ఉదారవాదులు సంక్షేమచర్యలను చీదరించుకోవడం, ఆ విధమైన చర్యలను విడనాడి కేవలం వృద్ధి పైనే దృష్టి పెట్టాలని చెప్పడం పేదలమీద దాడిని అంతకంతా తీవ్రతరం చేస్తుంది. ఒకపక్క ఆ పేదలకు అందవలసిన ప్రభుత్వ సహాయం అందకుండా నిరోధించి వారి జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుంది. మరోవైపు ఆర్థికవృద్ధి పేరుతో చేపట్టే కొత్త ప్రాజెక్టులు రైతులను నిర్వాసితులుగా మారుస్తాయి, ప్రజలను వారి ఊళ్ళకు దూరం చేస్తాయి.

జనాభాను నియంత్రించాలని కోరుకున్నారు. మొత్తం మీద పెట్టుబడిదారీ వృద్ధి అనేది కార్మికులకు దానివలన ప్రయోజనం కలుగుతుందా లేదా అన్నదానితో నిమిత్తం లేకుండా నిరాటంకంగా సాగిపోవాలనే పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు విశ్వసించారు.

అయితే ప్రస్తుతం నయా ఉదారవాద ఆర్థికవేత్తలు చెపుతున్నది వేరు. కార్మికుల పరిస్థితులు ఇప్పుడు దిగజారిపోవడానికి కారణం వారి జనాభా పెరిగిపోవడమే అని ఎవరూ విశ్వసించడంలేదు. ప్రభుత్వం శ్రామికుల ఆదాయాలను పెంచడానికి వారికి అనుకూలంగా చర్యలు చేపడితే వారి స్థితిగతులు మెరుగుపడతాయన్న విషయం అందరికీ తెలిసినదే. కాని ఆ విధంగా చేయడం వలన ఆర్థిక వృద్ధి దెబ్బ తింటుందన్న కొత్త వాదనను నయా ఉదారవాద ఆర్థికవేత్తలు ముందుకు తెస్తున్నారు. గతకాలపు సాంప్రదాయ ఆర్థికవేత్తలకు శ్రామికవర్గ పరిస్థితుల పట్ల సానుభూతి అయినా ఉండేది. కాని నయా ఉదారవాద ఆర్థికవేత్తలకు మాత్రం ఆ సానుభూతి కూడా లేదు. పెట్టుబడిదారీ వర్గం మాదిరిగానే వారు కూడా శ్రామికవర్గం పట్ల శత్రుపూరిత వైఖరినే అనుసరిస్తున్నారు.

"పాపులిస్టు చర్యలు" అంటూ(పత్రికల్లో ప్రజాకర్షక విధానాలు అంటారు) ఈ నయా ఉదారవాదులు సంక్షేమ చర్యలను చీదరించుకోవడం, ఆ విధమైన చర్యలను విడనాడి కేవలం వృద్ధి పైనే దృష్టి పెట్టాలని చెప్పడం పేదలమీద దాడిని అంతకంతా తీవ్రతరం చేస్తుంది. ఒకపక్క ఆ పేదలకు అందవలసిన ప్రభుత్వ సహాయం అందకుండా నిరోధించి వారి జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుంది. మరోవైపు ఆర్థికవృద్ధి పేరుతో చేపట్టే కొత్త ప్రాజెక్టులు రైతులను నిర్వాసితులుగా మారుస్తాయి, ప్రజలను వారి ఊళ్ళకు దూరం చేస్తాయి. కొత్త ప్రాజెక్టులవలన కొన్ని కొత్త రకాల ఉద్యోగాలు రావచ్చు. కాని వాటిలో ఈ నిర్వాసితులకు దక్కేవి మాత్రం చాలా తక్కువ. పైగా, కొత్తగా ఏర్పడే ఉపాధి అవకాశాలు ప్రాజెక్టుల కారణంగా దెబ్బ తిన్న ఉపాధి అవకాశాలకన్నా తక్కువగా ఉంటాయి. ఇక నిర్వాసితులకు కల్పిస్తామని చెప్పిన పునరావాసపు హామీలలో వాస్తవరూపం ధరించేవి చాలా స్వల్పం. రైతులే సమిష్టిగా ముందుకొచ్చి వాళ్ళే గనుక పారిశ్రామిక ప్రాజెక్టులు చేపడితే అప్పుడు జరిగేది వేరుగా ఉంటుంది. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆ విధంగా జరగదుకదా.

"పాపులిజం" అని "ప్రజాకర్షక పథకాలు" అని చీదరించు కుంటూ ఆర్థిక వృద్ధే సర్వస్వం అని చేసే ప్రచారం పూర్తిగా ప్రజావ్యతిరేక ప్రచారమే. ఇదే అచ్చమైన నయా ఉదారవాద ప్రచారం.

(స్వేచ్ఛానువాదం)

రిపోర్టర్స్ డైరీ

నువ్విక్కడ... నేనక్కడ...

'నువ్వక్కడ... నేనిక్కడ... పాటక్కడ... పలుకిక్కడ... మనసొక్కటి కలిసున్నది ఏనాడైనా...' అంటూ 'మంచి మనసులు'లో ఆచార్య ఆత్రేయ రాసిన లిరిక్‌ను ఇప్పుడు బీఆర్ఎస్ కార్యకర్తలు 'హమ్మింగ్' చేస్తున్నారు. ఎందుకనే డౌటనుమానం వస్తుంది కదా...! ఇగో ఇదీ విషయం... ఈ మధ్య మంత్రి కేటీఆర్ సీఎం కేసీఆర్‌కు దూరం దూరంగా ఉంటున్నారని టాక్... అదేంటో... బీఆర్ఎస్ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్‌తో కలిసి వేదిక పంచుకోవడం తక్కువైంది. అటు పార్టీలోనూ కేసీఆర్ తర్వాతి స్థానం కేటీఆర్‌దే. ఆయన అధ్యక్షుడు అయితే, ఈయన కార్యనిర్వాహక అధ్యక్షుడు. అయినా... అనేక ప్రధాన సందర్భాల్లో ఏదో కారణం చెపుతూ, ఆయన సీఎం కేసీఆర్‌కు దూరంగానే ఉంటున్నారు. ఆ మధ్య ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్ డుమ్మా కొట్టారు. తాజాగా సీఎం కేసీఆర్‌తో పాటు కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు, యూపీ మాజీ ముఖ్యమంత్రి సహా పాల్గొన్న బీఆర్ఎస్ ఖమ్మం భారీ బహిరంగ సభలోనూ మంత్రి కేటీఆర్ పాల్గొనలేదు. ఆ టైంలో ఆయన దావోస్ అంతర్జాతీయ వాణిజ్య సదస్సులో ఉన్నారు. ఢిల్లీ, ఖమ్మం బీఆర్ఎస్ కార్యక్రమాలకు కేసీఆర్ కుమార్తె కవిత అటెండ్ అయ్యారు. ఈ రెండు ప్రోగ్రాంలకూ కొడుకు కేటీఆర్ డుమ్మా కొట్టారు. ఇప్పుడు దీనిపైన రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చే జరుగుతుంది. పార్టీపై కుటుంబ పాలన ముద్ర పడకుండా 'కల్వకుంట్ల' ఫ్యామిలీ హుషారైతందని కొందరు సమర్థిస్తుంటే... దేశ రాజకీయాలకంటే మంత్రి కేటీఆర్‌కు రాష్ట్ర రాజకీయాలపైనే ఎక్కువ మక్కువ అనే ఇండికేషన్స్‌ను కేడర్‌కు పంపుతున్నారనే విశ్లేషణలు జరుగుతున్నాయి. 'గాంధీ' కుటుంబ వారసత్వ రాజకీయాల్ని వ్యతిరేకించే పార్టీలతో జట్టు కట్టాలంటే ఈ ఎడబాటు తప్పదంటూ ఆపార్టీ నేతలు నోళ్లు నొక్కుకుంటున్నారు. మరి 'కల్వకుంట్ల' వారు ఏం క్లారిటీ ఇస్తారో!

-ఎస్ఎస్ఆర్ శాస్త్రి

వెంకన్న రాలే..!

రానునుకున్నారా? రాలేననుకున్నారా? అంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గాంధీభవన్‌కు వచ్చారు. ఏదో రకంగా వార్తల్లో ఉండే ఆయన... శుక్రవారం గాంధీభవన్‌కు రావడంతోపాటు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలవడం, ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం, ఆ వీడియోలను విడుదల చేయడం, దాన్ని మీడియా ఆకాశానికెత్తడం వెంట వెంటనే జరిగిపోయాయి. ఆకాశం, భూమి కలిసిపోయినట్టుగా సామాజిక మాధ్యమాలు ప్రచారం చేశాయి. కానీ అంతలోనే వెంకన్న తుస్ మనిపించారు. శుక్రవారం జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ఆయన రాలే. దీంతో కథ సుఖాంతమైందనుకుంటున్న కాంగ్రెస్‌కు కథ మళ్లీ మొదటికొచ్చింది. గాంధీభవన్‌లో ఎంతో ఉషారుగా కనిపించిన వెంకన్న... ఈ రోజు ముఖం చాటేశారు. దీంతో వెంకన్న ఏం చేసినా వార్తల్లో వ్యక్తిగా ఉంటాడు. సొంత పార్టీపైన్నే ఆయన బాణం ఎక్కుపెడతాడు. నేతలపైనే ఆయన మండిపడుతాడు. గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డినీ వదల్లేదు, ఇప్పుడు రేవంత్‌ను వదలట్లేదు. ఆయనేం మనిషయ్యా బాబూ అని గాంధీభవన్‌లో చెవులు కొరుక్కుంటున్నారు.

- గుడిగ రఘు.

నేతాజీ వారసత్వాన్ని దొంగిలించ గలరా?

ఈ నెల 23వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కలకత్తాలో నిర్వహించేందుకు భారత జాతీయోద్యమంలో ఎలాంటి భాగస్వామ్యంలేని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) సన్నద్ధమవుతుందని తెలిసి నేతాజీ కూతురు అనితా బోస్ మండి పడింది. తన తండ్రి వామపక్షవాది అనీ, ఆరెస్సెస్ భావజాలానికి, ఆయన ఆలోచనలకు ఎలాంటి పొంతన లేదని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పోషించిన వీరోచిత పాత్ర ఫలితంగా వచ్చిన గొప్ప పేరును ఉపయోగించుకునే ప్రయత్నంలో భాగంగా ఆరెస్సెస్ ఆ కార్యక్రమం నిర్వహిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఆమె చెప్పిన విధంగా ఎలాంటి పొంతనలేని ఆ రెండు భావజాలాలను పరిశీలిద్దాం.

భారతదేశంలో 1920, 30 దశకాలలో వామపక్షం బలపడటంతో దేశంలో సామ్యవాద ఆలోచనలు వేళ్ళూనుకోవడం ప్రారంభమైంది. సామ్యవాదం (సోషలిజం), యువతకు ఆమోదయోగ్యమైన విధానంగా అవతరించింది. నెహ్రూ, సుభాష్ చంద్రబోస్‌లు వారి ఆలోచనలకు ప్రతీకలుగా కనిపించేవారు. 1936, 1937లలో నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం, ఆ తర్వాత రెండేళ్లకు సుభాష్ చంద్రబోస్ ఆ పదవిని చేపట్టడం కాంగ్రెస్‌లో బలపడుతున్న వామపక్ష ధోరణులకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. 1939లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వామపక్ష ప్రతినిధిగా పోటీ చేసిన సుభాష్ చంద్రబోస్ 1580 ఓట్లలో 1377 ఓట్లు తెచ్చుకొని పట్టాభి సీతారామయ్యను ఓడించాడు.



బోడపట్ల రవీందర్

హిందూ మహాసభ నాయకుడైన వీడీ సావర్కర్, ఆరెస్సెస్, బీజేపీ భావజాలాన్ని సూచించే 'హిందూత్వ' అనే పదాన్ని వాడుకలోకి తెచ్చాడు. భారతదేశం పవిత్ర భూమిగా, పితృభూమిగా కలిగి ఉన్న వారికి మాత్రమే చెందుతుందని సావర్కర్ పేర్కొన్నాడు. మన దేశానికి చెందిన ముస్లింలు, క్రైస్తవులు హిందువులుగా గుర్తించబడరనీ, ఇతరుల వలె వారి హిందుస్థాన్ పితృదేశం అయినప్పటికీ పవిత్ర దేశం మాత్రం కాదనీ, వారి పవిత్ర దేశం అరేబియా లేదా పాలస్తీనాలు అని తన రచన "ఎసెన్షియల్స్ ఆఫ్ హిందూత్వ"లో సావర్కర్ పేర్కొన్నాడు.

హిందూ, ముస్లింల ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయని చెప్పడం కన్నా పెద్ద అబద్ధం ఏమీ లేదని నేతాజీ అభిప్రాయ పడ్డాడు. హిందూ, ముస్లింల ప్రయోజనాలు ఒకే విధంగా ఉండవని చెపుతున్నవారు నిజం మాట్లాడడం లేదనీ, అన్ని మతాలవలె ఇస్లాంకు కూడా భారతదేశంలో స్థానం ఉందన్నాడు. ప్రతి మతానికి సంబంధించిన చరిత్ర, సాంప్రదాయాలు, ఆదర్శాలతో పరిచయం ఉండాల్సిన అవసరం ఉందనీ, భిన్న మతాల సంస్కృతి మత సామరస్యానికి, ఐక్యతకు మార్గం వేస్తుందని నేతాజీ అభిప్రాయం. మతపరమైన సాంప్రదాయం, సాంస్కృతిక సహవాసానికి పెద్ద అడ్డంకి అనీ, దానికి లౌకిక, శాస్త్రీయ విద్యే పరిష్కారమని నేతాజీ భావించాడు.

ఇందుకు భిన్నంగా మైనారిటీలను జాతి వ్యతిరేకులని, తీవ్రవాదులని ముద్ర వేస్తూ, వారిని విదేశీయులుగా, అక్రమ చొరబాటు దారులుగా ఆరెస్సెస్, బీజేపీ నాయకులు వారిపై విషం చిమ్ముతున్నారు. బీజేపీ నాయకులు, సంఘ్ పరివార్ శక్తులు మైనారిటీలను కాల్చివేయాలనీ, నిర్దాక్షిణ్యంగా చంపెయ్యాలని బహిరంగంగా పిలుపునిస్తున్నారు. ఇలాంటి పిలుపులు ప్రజలను మత పరంగా విభజించడానికి మాత్రమే దారి తీస్తాయి.

బ్రిటిష్ వారి రాకకు ముందు భారతదేశంలో రాజకీయ క్రమాన్ని వివరించే సందర్భంలో ముస్లిం పాలన గురించి తప్పుగా మాట్లాడితే చరిత్రలో రుజువులు ఉంటాయి. ఢిల్లీలోని మొగల్ చక్రవర్తులు లేదా బెంగాల్ ముస్లిం రాజులు ఎవరి గురించి మాట్లాడినా, వారి సామ్రాజ్యాలను హిందూ ముస్లింలే కలిసి పాలించారు. వారి ముఖ్యమైన కేబినెట్ మంత్రులు, జనరల్స్ అంతా హిందువులే. హిందూ చీఫ్ కమాండర్స్ సహాయ సహకారాలతోనే భారతదేశంలోని మొగల్ సామ్రాజ్యం సంఘటిత పడింది. పైన పేర్కొన్న విధంగా హిందూ ముస్లింల ప్రయోజనాలు భిన్నమైనవనే ప్రచారాన్ని నేతాజీ కొట్టి పారేశాడు.

దేశ విభజన విషయంలోనూ బీజేపీ నాయకులు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం విజయం సాధించి 50ఏండ్ల

బ్రిటిష్ వారిని మన దేశం నుండి వెళ్ళగొట్టేందుకు సింగపూర్‌లో ఇండియన్ నేషనల్ ఆర్మీ నాయకత్వ బాధ్యతల్లో ఉన్న నేతాజీ సైన్యాన్ని చేర్చుకునే పనిలో ఉంటే... సావర్కర్, ఆర్ఎస్ఎస్‌లు బ్రిటిష్ వారితో చేతులు కలిపారు. హిందూ మహాసభ అధ్యక్షునిగా సావర్కర్ దేశంలోని హిందువులంతా లక్షల సంఖ్యలో సంఘటిత హిందూ హృదయాలతో బ్రిటిష్ సైన్యంలో, నావికాదళంలో, వైమానిక దళంలో చేరాలని పిలుపునిచ్చాడు. కేవలం ఒక్క సంవత్సర కాలంలోనే హిందూ మహాసభ కృషి ఫలితంగా లక్ష మంది హిందువులు బ్రిటిష్ సాయుధ సైన్యంలో చేరారు. ఇది నేతాజీని వెన్నుపోటు పొడవడం కాదా?

పూర్తి అయిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మత ప్రాతిపదికన భారతదేశ విభజన ఒక చారిత్రక తప్పిదం అని వ్యాఖ్యానించారు. కానీ ఈ చారిత్రక తప్పిదానికి ఎవరు బాధ్యులు?

1923లో "ఎసెన్షియల్స్ ఆఫ్ హిందూత్వ" పేరుతో, 1928లో "హిందూత్వ హూ ఈజ్ ఏ హిందూ?" పేరుతో ప్రచురించిన తన రచనలో హిందూత్వ భావాలను వ్యక్తం చేసిన సావర్కరే బాధ్యత



వహించాలి. ఎందుకంటే ఆయన హిందువులకు ప్రత్యేక దేశాన్ని డిమాండ్ చేస్తూ ముస్లింలీగ్ కంటే ముందే ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. కానీ ఈ వైఖరికి భిన్నంగా దేశ విభజనను నేతాజీ పూర్తిగా వ్యతిరేకించారని ఆయన సైన్యంలో మహిళా రెజిమెంట్‌కు అధినేత్రిగా పని చేసిన కెప్టెన్ లక్ష్మీ సెహగల్, హుమా ఖురేషికిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. విభజన అనేక విభజనలకు దారి తీస్తుంది కాబట్టి, నేతాజీ తన అభిప్రాయాలను అంతకు ముందే గాంధీ, నెహ్రూలకు తెలియజేశారని కెప్టెన్ సెహగల్ అన్నారు.

హిందువులంతా ఒక జాతి అనే విషయాన్ని వివేకవంతులెవరూ ప్రశ్నించరనీ, జనాభాలో హిందువులే అధిక సంఖ్యాకులుగా ఉన్నారనే విషయాన్ని ఆమోదించడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదనీ, కాబట్టి భారతదేశంలోని విదేశస్థులు హిందూ సంస్కృతి, భాషను స్వీకరించాలనీ, హిందూ మతాన్ని గౌరవించడం నేర్చుకోవాలనీ, లేకుంటే వారి హక్కులను, సౌకర్యాలను, ఉనికిని వదులుకొని హిందూమతంలో కలిసిపోవాలనీ లేదా హిందూ జాతికి లోబడి ఉంటూ దేశంలో ఉండవచ్చని ఆరెస్సెస్ మరో సిద్ధాంతకర్త గోల్వాల్కర్ తన రచన "వియ్ ఆర్ అవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్"లో పేర్కొన్నాడు.

భారతదేశం ఒక గొప్ప దేశంగా మారాలని మనం కోరుకుంటే ఒక ప్రజాస్వామిక సమాజపు పునాదులపై ఒక రాజకీయ ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలనీ, కులం, జాతి, పుట్టుకలపై ఆధారపడే ప్రత్యేక హక్కులు, సౌకర్యాలేవీ ఉండకూడదనీ, కులం, మతం, జాతితో నిమిత్తం లేకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండాలని నేతాజీ తన రచన "ఇండియన్ స్ట్రగుల్"లో పేర్కొన్నాడు.

ఆరెస్సెస్, హిందూ మహాసభలు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి చాలా విశ్వాసంగా ఉన్నాయి. సావర్కర్ రాజకీయ ఖైదీగా అండమాన్ జైలులో ఉండి నవంబర్ 14, 1913లో బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష పెట్టాలని పిటీషన్ పెట్టుకున్నాడు. ప్రభుత్వం తనపై దయదలచి క్షమాభిక్షను ప్రసాదిస్తే, ప్రభుత్వానికి విధేయునిగా ఉంటూ ఏ స్థాయిలోనైనా ప్రభుత్వానికి సేవ చేసుకుంటానని ఆ పిటీషన్‌లో పేర్కొన్నాడు. కానీ నేతాజీ జైలు నుంచి విడుదల కావడం కోసం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఏనాడూ ప్రాధేయపడలేదు. అంతేకాదు, భగత్‌సింగ్, చంద్రశేఖర ఆజాద్, రాంప్రసాద్ బిస్మిల్, అశ్ఫఖుల్లా ఖాన్, రాజ్ గురు, రోషన్ సింగ్, సుఖ్ దేవ్ లాంటి విప్లవ యోధులెవరూ క్షమాభిక్ష కోసం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఏనాడూ ప్రాధేయపడలేదు. కానీ వీరందరి కన్నా ఆరెస్సెస్, బీజేపీలకు సావర్కర్ గొప్ప దేశభక్తుడట. అందుకనే అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టారు.

బ్రిటిష్ వారిని మన దేశం నుండి వెళ్ళగొట్టేందుకు సింగపూర్‌లో ఇండియన్ నేషనల్ ఆర్మీ నాయకత్వ బాధ్యతల్లో ఉన్న నేతాజీ సైన్యాన్ని చేర్చుకునే పనిలో ఉంటే... సావర్కర్, ఆర్ఎస్ఎస్‌లు బ్రిటిష్ వారితో చేతులు కలిపారు. హిందూ మహాసభ అధ్యక్షునిగా సావర్కర్ దేశంలోని హిందువులంతా లక్షల సంఖ్యలో సంఘటిత హిందూ హృదయాలతో బ్రిటిష్ సైన్యంలో, నావికాదళంలో, వైమానిక దళంలో చేరాలని పిలుపునిచ్చాడు. కేవలం ఒక్క సంవత్సర కాలంలోనే హిందూ మహాసభ కృషి ఫలితంగా లక్ష మంది హిందువులు బ్రిటిష్ సాయుధ సైన్యంలో చేరారు. ఇది నేతాజీని వెన్నుపోటు పొడవడం కాదా?

ఆరెస్సెస్, బీజేపీలు భారతరాజ్యాంగ పీఠికలో పేర్కొనబడిన సోషలిజం అనే పదాన్ని ఎగతాళి చేస్తూ, కమ్యూనిస్టులను జాతి వ్యతిరేకులుగా పేర్కొంటున్నారు. నేతాజీ బోల్షెవిక్ విప్లవం గురించి చాలా ఉన్నతమైందిగా భావించి, భారతదేశ భవిష్యత్తు కూడా అలాంటి విప్లవంతో ముడిపడి ఉంటుందని భావించాడు. 20వ శతాబ్దంలో రష్యా కార్మికవర్గ విప్లవం, కార్మికవర్గ ప్రభుత్వం, కార్మిక వర్గ సంస్కృతిలో విజయం సాధించడం ద్వారా సంస్కృతి, నాగరికతలను సుసంపన్నం చేసిందని నేతాజీ "ద ఇండియన్ స్ట్రగుల్"లో పేర్కొన్నారు. కార్ల్‌మార్క్స్, లెనిన్, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ అధికార విధాన ప్రకటనల్లో వ్యక్తం చేసిన విధంగా కమ్యూనిజం, జాతీయ స్వాతంత్ర్యోద్యమ పోరాటానికి పూర్తి మద్దతు ఇచ్చి, దాని ప్రాపంచిక దృక్పథంలో భాగంగా ఆ పోరాటాన్ని గుర్తించడం పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశాడు.

కాబట్టి, ప్రతి విషయంలో నేతాజీతో విభేదించేవారు, ఆయన వారసత్వాన్ని దొంగిలిస్తామంటే అది సాధ్యపడే విషయం కాదు. ఆయన అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ కూడా స్వేచ్ఛను కోరుకున్న ఈ దేశ ప్రజల హృదయాల్లో ఉంటాడు కానీ, అతని భావాలను మంటగలుపుతూ, అతని కీర్తి, ప్రతిష్ఠలను మాత్రం ఉపయోగిం చుకోవాలని ఆరాటపడే వారి హృదయాల్లో మాత్రం కాదు.

సెల్:9848412451



పాటల పూదోటలో విరబూసిన 'పద్మ'జ

ఆమెకు పాటంటే ప్రాణం.. పొద్దున లేచింది మొదలు మనసునిండా గాత్రమే.. సముద్రాన్ని వీడని కెరటంలా అనుక్షణం ఆమె గొంతు సరిగమప రాగం తీస్తూనే ఉంటుంది. ఓవైపు వృత్తి బాధ్యతలు, మరోవైపు తనకిష్టమైన గానం ఈ రెండిటికీ సమన్యాయం చేస్తోంది. ప్రభుత్వ వసతిగృహ సంక్షేమాధికారిగా చిన్నారుల భవితవ్యాన్ని మోస్తూనే తెలుగు, హిందీ పాటల్ని తన మృదువైన గొంతుతో పాడుతూ ప్రతిభను చాటుతోంది. చిన్నప్పటి నుంచే పాటలపై మక్కువ పెంచుకున్న ఆమె ఇప్పుడు సంగీత సాగరంలో విపంచి వీణలా విహరిస్తోంది. రెండేండ్లప్పుడు పాఠశాలలో పాడిన పాట ఆమెకు అమితమైన గుర్తింపు తెచ్చింది. నాలుగు దశాబ్దాలుగా అదే స్వరంతో గాన కచేరీలూ, ఆర్కెస్ట్రాలు, పలు ప్రదర్శనలు ఇస్తూ శ్రోతలను అలరిస్తోంది. పాటల పూదోటలో విరబూసిన 'పద్మ'జ పరిచయం ఈ రోజు మానవిలో...

ఎర్రోజు పద్మజ... పుట్టి పెరిగింది ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడ. తండ్రి ఆదినారాయణ సాహిత్యకారుడు. తల్లి ఈశ్వరమ్మ గాయని. పద్మజ ప్రాథమిక, సెకండరీ విద్య వేములవాడ, ఇంటర్ కరీంనగర్, డిగ్రీ సిద్దిపేట, బీఎడ్ చెన్నయ్‌లో చేశారు. సంగీత నేపథ్యం ఉన్న కుటుంబం గనుక ఆమెపై సహజంగానే వారి ప్రభావం పడింది. చిన్నప్పటి నుంచే పాటల్లో రాణిస్తున్న బిడ్డను గుర్తించిన తల్లిండ్రులు వరంగల్‌లో రాజేశ్వరి వద్ద సంగీతంలో శిక్షణ కూడా ఇప్పించారు. ఓవైపు సంగీతతో ఓనమాలు నేర్చుకుంటూనే మరోవైపు చదువును యథాతథంగా కొనసాగించారు.

ఆత్మ విశ్వాసం కోల్పోలేదు

1988లో వసతిగృహ సంక్షేమాధికారిగా ఉద్యోగంలో చేరారు. కేశవపట్నం, రామగుండం, ఎల్కతుర్తి, హుజురాబాద్, వీణవంక మండలాల్లో తనదైన శైలితో వృత్తిలో రాణించారు. విద్యార్థినులను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నతంగా తీర్చి దిద్దడంలో తనదైన పాత్రను పోషించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా వారికి శిక్షణ ఇప్పించారు. కలలు కన్నంత ఈజీగా జీవితం ఉండదనేది ఎంతటి చేదు నిజమో కష్టపడితే ఫలితాలు కూడా అదే స్థాయిలో అందలం ఎక్కిస్తాయనేది కూడా అంతే వాస్తవం. పద్మజ కూడా తన జీవితంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులు, ఆటు పోట్లను ఎదుర్కొన్నారు. కానీ ఆమె ఎన్నడూ ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. కష్టాలను కూడా చిరునవ్వుతో ఎదిరించారు. అవకాశమిస్తే మహిళలకు సాటి ఎవరూ రారని నిరూపించారు. ఓవైపు పాటలు పాడుతూనే తన వృత్తి బాధ్యతల్ని నిర్వర్తించారు. విద్యార్థుల పట్ల కనబరుస్తున్న శ్రద్ధకుగాను అప్పటి హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి నుండి ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ అధికారిణిగా మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆవార్డు, సత్కారం పొందారు.





సమన్వయం చేసుకుంటూ...

1995లో పద్మజకు రవీందర్‌తో వివాహమైంది. వారికి గాయత్రి, కళ్యాణ్ ఇద్దరు సంతానం. పెండ్లయిన తర్వాత ఆంక్షల మధ్య తమ కిష్టమైన రంగాలను వదులుకుంటున్న మహిళలు ఎంతోమంది ఉన్నారు. సమాజంలో ఒంటరి పయనం కష్టమైన విషయం అందరికీ తెలిసిందే. తమ రంగాల్లో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలూ అనేకం. ఆ విషయాల్ని కూడా సందర్భోచితంగా వివిధ వేదికలపై చెప్పినవారు ఉన్నారు. కానీ పద్మజకు అలాంటి పరిస్థితి రాలేదు. భార్య ఇష్టాన్ని గమనించి భర్తనే చేదోడు వాదోడుగా ఉన్నాడు. తనది కూడా ప్రభుత్వ ఉద్యోగమే అయినప్పటికీ బాధ్యతల్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు కదిలాడు. ఒక్కమాటలో చెప్పాలంటే పాటకు ఆమె పల్లవి అయితే ఆయన చరణంలా సాగాడు. ఎక్కడ పాటల కార్యక్రమం జరిగినా దగ్గరుండి తీసుకెళ్లేవాడు. అది పద్మజకు మరింత ప్రోత్సాహం, ఉత్తేజాన్ని కలిగించింది. ప్రదర్శనలు చిన్నవా, పెద్దవా అనే తేడా లేకుండా ఎవరు ఆహ్వానించినా వెళ్లి పాటల్లో తన ప్రత్యేకతను కనబరిచేవారు. అలా కరీంనగర్ కళాభారతిలో ప్రారంభమైన ఆమె పాటల ప్రస్థానం హైదరాబాద్ రవీంద్రభారతి వరకూ కొనసాగింది.



అవార్డులు.. ప్రశంసలు..

పద్మజకు తెలుగు, హిందీ పాటలంటే చాలా ఇష్టం. ఇప్పటి వరకు వెయ్యి వరకు ప్రదర్శనలు ఇచ్చారు. కన్నడ నుంచి తెలుగుకు డబ్బింగ్ అయిన ఐదు సినిమాలకు పాటలు పాడారు. 2006 సంవత్సరంలో రామకృష్ణ ప్రొడక్షన్ వారు పద్మజకు 'గాన కోకిల' బిరుదును ఇచ్చారు. ఓ ప్రదర్శనలో సంగీత దర్శకుడు మాధవపెద్ది సత్యం ఆమె పాటలకు పరవసించి స్వయంగా తానే స్టేజీమీద సత్కరించాడు. విజయవాడలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనల్లోనూ ఆమె ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. 'ఎన్‌కౌంటర్ దయానాయక్' చిత్రంలో కొత్త సింగర్స్‌ను పరిచయం చేసేందుకు చెన్నయ్‌లో నిర్వహించిన ఆడిషన్స్‌లో పద్మజ ఎంపికయ్యారు. కానీ అనివార్య కారణాల వల్ల అందులో పాడలేకపోయారు. ఇలా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆమె ఐదు వేలకు మించి పాటలు పాడారు. ప్రతియేటా రాగ కల్చరల్ అకాడమీ కరీంనగర్ వారు నిర్వహించే పాటల కార్యక్రమంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఘంటసాల వర్ధంతి సందర్భంగా అలనాటి గీతాలపై పాడిన పాటలు ఆమెకు అద్భుతమైన పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చాయి. నిత్యం పాటలనే ఆరాధించే పద్మజ రోజురోజుకూ అందనంత ఎత్తుకు ఎదుగుతున్నారు. స్టార్‌మేకర్‌లోనూ ఆమె పాటల్ని అభిమానించేవారి సంఖ్య పెరుగుతోంది.

- హింగే రాజేశ్వర్‌రావు, ఎల్కతుర్తి

అవాంతరాలు దాటుకుని...

చేసే పనిలో ఉన్నతంగా ఎదగాలని అందరూ అనుకుంటారు. అయితే చాలామందికి చేరిన కొత్తల్లో చూపిన ఉత్సాహాన్ని తర్వాత కొనసాగించలేరు. కారణాలు ఏవైనా... అవాంతరాలు దాటుకుని నాయకత్వ బాధ్యతలు తీసుకునే స్థాయికి ఎదగాలంటారు కెరియర్ నిపుణులు. అందుకోసం కొన్ని సలహాలు కూడా ఇస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం...



- మొదట ఉద్యోగంలో ఉత్సాహంగానే చేరతాం. కానీ క్రమంగా ఆ ఆసక్తి సన్నగిల్లుతుంది. ఎప్పటికప్పుడు ఉత్సాహంగా ముందు కెళ్లాలంటే కొత్త విషయాలు నేర్చుకోవాలి. మీ రంగంలో అత్యున్నత హోదా ఏదో గమనించుకుని మీ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి. ఒక్కో మెట్టూ ఎలా ఎక్కాలో తెలుసుకుంటూ ప్రణాళికలు వేసుకుంటేనే కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరుగుతుంది. మీదైన ప్రణాళికతో ముందుకు సాగగలుగుతారు. ఆ అడుగులే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తాయి.
- ఒక్కరోజులో ఎవరికీ విజయం వచ్చేయదు. దానికి స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి. వాటిని కచ్చితంగా పూర్తి చేయాలన్న పట్టుదల కావాలి. అంతేకాదు మారే పరిస్థితుల్ని అంచనా వేసుకోగల సమయస్ఫూర్తి, చొరవని అలవరుచుకోవాలి. అప్పుడు ఎవరి తోడూ అవసరం లేకుండానే ముందడుగు వేయగలరు.
- సహోద్యోగుల మధ్య పోటీ వాతావరణం ఉంటుంది. అప్పుడప్పుడూ అసూయ కూడా తొంగి చూస్తుంది. అయినంత మాత్రాన అందరినీ ప్రతికూలంగా చూడటం, చిన్న చిన్న విషయాలకు వాదులాడటం వంటివి వద్దు. ఏదయినా సమస్య ఉంటే దాన్ని వ్యక్తం చేసేటప్పుడు కాస్త సౌమ్యంగా చెప్పగలగాలి. ఎప్పుడూ అవతలివారిలో లోపాలు ఎత్తి చూపడమే కాదు... మంచినీ మెచ్చుకోండి. అప్పుడే మీ బంధం బలపడుతుంది.
- మహిళలు సవాళ్లు తీసుకునేందుకు భయపడతారనే అభిప్రాయం చాలామందికి ఉంటుంది. ఆ పరిస్థితిని అధిగమించడానికి మీరే ముందడుగు వేయండి. చొరవ తీసుకోండి. కొత్త విషయాలు తెలుసుకునేందుకు ప్రయత్నించండి. అప్పుడు మీకు పనిచేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. మీ మార్గంలో మీకెదురైన సమస్యల్ని మెంటార్ సాయంతో సులువుగా అధిగమించొచ్చు.

ఇట్ల చేద్దాం



పట్టు, జరీ దుస్తుల్ని ఉతకడానికి కుంకుడు కాయలు చక్కటి ప్రత్యామ్నాయం. దీనికోసం కొన్ని కుంకుడు కాయలను చల్లటి నీటిలో నానబెట్టి వాటి రసాన్ని తీయాలి. ఈ మిశ్రమంతో పట్టు, జరీ వస్త్రాలను ఉతికితే అవి ఎక్కువ కాలం మన్నడంతో పాటు రంగు వెలిసిపోకుండా జాగ్రత్తపడచ్చు. అంటే పట్టు, ఇతర సున్నితమైన వస్త్రాల్ని మనం ఎలాగైతే షాంపూ వాష్ చేస్తామో.. ఆ షాంపూకు బదులుగా ఈ సహజసిద్ధమైన షాంపూను ఉపయోగించవచ్చు.

కావల్సినంత నీరు తాగకపోతే..?

చలికాలంలో సహజంగానే దాహం అంతగా ఉండదు. అలాగని నీరు తాగడం మానేస్తే శరీరానికి కావాల్సిన నీరు అందదు. ఫలితమే దేనిమీదా ఆసక్తి లేకపోవడం, అలసట.. కొన్నిసార్లు చర్మ, అనారోగ్య సమస్యలకు దారితీయొచ్చు. వాటన్నింటి నుంచీ తప్పించుకోవాలంటే కొన్ని చిట్కాలు ఉన్నాయి.

- ఈ కాలం బోర్ కొట్టనిది ఏదైనా ఉందంటే టీనే! వెచ్చగా తాగుతోంటే ఉత్సాహమొచ్చినట్టు అనిపిస్తుందని ఎన్ని సార్లైనా తాగేస్తుంటాం. కెఫిన్ శరీరంలోకి అధికంగా చేరినా సమస్యే! బదులుగా చామంతి టీని తాగండి. ఒళ్లు నొప్పులు, నిద్రలేమి, ఆందోళన, కడుపుబ్బరం వంటివి దూరమై చక్కని నిద్రా దరి చేరుతుంది.
- ఇంట్లో వాళ్లకి జలుబు చేసినప్పుడు పాలల్లో పసుపు వేసిస్తుంటాం. ఈ బామ్మల చిట్కా నలతగా ఉన్నప్పుడే కాదు.. రోజూ ప్రయత్నించొచ్చు. శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాదు జలుబు లక్షణాలను దూరం చేయడం, చక్కని నిద్ర పట్టేలా చేయడంలోనూ సాయపడుతుంది. పాలు శరీరాన్ని హైడ్రేట్ చేస్తే.. పసుపు ఆరోగ్యాన్నిస్తుంది.



- శీతకాలం ఆహారం త్వరగా జీర్ణమవదు. కాబట్టి.. నీటితోపాటు పోషకాలు, ఫైబర్ వంటివీ అందేలా చూసుకోవాలి. క్యారెట్, బీట్‌రూట్, టొమాటో వంటి వెజిటబుల్ జ్యూసులు, తాజా పండ్ల రసాలకు పుదీనా, కొత్తిమీర వంటివి చేర్చి తీసుకోండి. శరీరానికే కాదు.. ముఖానికీ తేమ అందుతుంది.
- చలి గాలికి నోటికి తిండి సహించదు.. పిల్లలూ వద్దని మారాం చేస్తుంటారు. అందుకే ఓ పూట సూప్‌ని తప్పనిసరి చేయండి. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది.

కార్పొరేట్లకు అడవులు ధారాదత్తం

(మొదటిపేజీ తరువాయి)

నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు సమన్వయ కమిటీ తీర్మానించిందని తెలిపారు.

కార్యాచరణ..

- ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి ఐదు వరకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలి.
- ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ లో మహాధర్నా కార్యక్రమాన్ని ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలి. ప్రతిపక్ష పార్టీలనాయకులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,ఎంపీలను ఆహ్వానించాలి.
- ఫిబ్రవరి 6, 7 తేదీలలో మండల కేంద్రాల్లో, 13న ఐటీడీఏ, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలి.
- ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వం స్పందించకపోతే మార్చి మొదటి వారంలో ఏజెన్సీ సడక్ బంద్ కార్యక్రమానికి పిలుపునివ్వాలి.
- రాష్ట్రపతి,జాతీయ ట్రైబల్ కమిషన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసనసభ్యులు, ప్రత్యేకంగా ఆదివాసీ తెగల ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వాలి.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సమన్వయ కమిటీ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, సీపీఐ(ఎంఎల్)నాయకులు ప్రసాద్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కోటేశ్వరరావు, మండల వెంకన్న, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ఏఐకేఎంఎస్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇక పస్తులే...

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ కార్డుల్లేవని, పీడీఎస్ పథకం విస్తరించటం లేదని, కొత్త కార్డులు పొందేందుకు అర్హులైన వారెంతో మంది ఉన్నారని ఆర్థిక నిపుణులు గణాంకాల్ని విడుదల చేస్తున్నారు.

జనగణన 2021లో మొదలవ్వాలి..కానీ

ఎప్పుడో 12 ఏండ్ల క్రితం (2011) చేపట్టిన జనాభా లెక్కల ప్రకారం పీడీఎస్ పథకం అమలవుతోందన్నది ప్రధాన విమర్శ. దేశ జనాభా ఇప్పుడు ఎంతో పెరిగింది. పేదలు, మధ్య తరగతి సంఖ్య గణనీయంగా ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయా వర్గాల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. తాజా జనాభా లెక్కలు లేకపోవటం వల్ల దాదాపు 10కోట్ల మందికి అన్యాయం జరుగుతోందని ప్రముఖ ఆర్థిక నిపుణులు జీన్ డ్రెజ్, రితికా ఖేర్ ఆరోపిస్తున్నారు. జనాభా లెక్కల ప్రక్రియ వాస్తవానికి 2021లోనే మొదల వ్వాలి. కోవిడ్-19 సంక్షోభాన్ని సాకుగా చూపి కేంద్రం వాయిదా వేసింది. జనవరి 2న దీనిపై ఒక నిర్ణయం వెలువడాలి. కానీ ఈ అంశాన్ని నానుస్తోంది. దాదాపు 2024 సార్వత్రిక ఎన్నికలు వచ్చే వరకు జన గణన-2021 చేపట్టే ఉద్దేశం మోడీ సర్కార్‌కు లేదని సంకేతాలు వెలువడ్డాయి.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ సమ్మె నోటీసు

- **ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు అందచేసిన జేఏసీ నేతలు**

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరేషన్ చేయడంతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి సమ్మె నోటీసు ఇచ్చింది. ఆయనతోపాటు ఆయా యూనివర్సిటీల రిజిస్ట్రార్లకు కూడా సమ్మె నోటీసులు ఇచ్చామని జేఏసీ చైర్మెన్ డాక్టర్ ఎమ్ రామేశ్వరరావు, కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ 30 శాతం వేతనాలు పెంచిందనీ, యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు మాత్రం పెంచలేదన్నారు. అలాగే సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా తమ డిమాండ్లను పరిష్కరించకుంటే 11 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ సమ్మెకు దిగుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపక సంఘాల నాయకులు డాక్టర్ మంజు, హరీష్, జితేందర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలు ఆందోళనకరం

- కొన్ని ఉత్తర భారత రాష్ట్రాలు, ఈశాన్యంలో ఇంటి వద్ద డెలివరీలు
- వీటిలో అధికం బీజేపీ పాలిత రాష్ట్రాలే
- జాతీయ సగటు కంటే అధికం : కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం

న్యూఢిల్లీ : దేశంలో ప్రసవాలు కొన్ని రాష్ట్రాల్లో సాఫీగా ఉంటే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం ఆందోళనకరంగా మారాయి. దేశవ్యాప్తంగా 2021-22 ఏడాదికి గానూ అనేక రాష్ట్రాల్లో సంస్థాగత ప్రసవాలు (ఆస్పత్రులలో జరిగే డెలివరీలు-ఇన్‌స్టిట్యూషనల్ డెలీవరీలు) పెరుగుదలను నమోదు చేశాయి. కానీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం ఈ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈశాన్యంతో పాటు ఉత్తర భారత రాష్ట్రాలైన యూపీ, ఉత్తరాఖండ్, ఢిల్లీలో ఇప్పటికీ ఇంటి వద్ద ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉండటం గమనార్హం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారంలో ఈ విషయం వెల్లడైంది. దీనిపై ఆరోగ్య నిపుణులు సైతం ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సమాచారం ప్రకారం.. తెలంగాణ, తమిళనాడు, గోవాలతో పాటు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, లక్షద్వీప్ లు వంద శాతం సంస్థాగత డెలివరీలను నమోదు చేశాయి. కేరళ, ఆంధ్రప్రదేశ్, సిక్కిం, పంజాబ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలలో జననాలు ఆస్పత్రుల్లోనే నమోదయ్యాయి. సంస్థాగత డెలివరీలలో జాతీయ సగటు 95.5 శాతంగా ఉన్నది. ఇక మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, బీహార్, ఉత్తరాఖండ్, మిజోరాం, అసోం, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ వంటి 13 రాష్ట్రాలలో ఇంటి వద్ద జరిగే ప్రసవాలు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు చేయడం ఆందోళనను కలిగిస్తున్నది. వీటిలో చాలా వరకూ బీజేపీ పాలిత రాష్ట్రాలే కావడం గమనార్హం. ఇంటి వద్ద జరిగే ప్రసవాల జాతీయ సగటు 4.5 శాతంగా ఉన్నది.ఇంటి వద్ద జరిగే ప్రసవాలు అత్యధికంగా మేఘాలయలో 42.8 శాతంగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో నాగాలాండ్ (21.7 శాతం), మణిపూర్ (19.4 శాతం), బీహార్ (13.3 శాతం), ఉత్తరాఖండ్ (11.5 శాతం), మిజోరాం (12.8 శాతం), అసోం (8.7 శాతం), హిమాచల్‌ప్రదేశ్ (7.3 శాతం), త్రిపుర (5.4 శాతం), జమ్మూకాశ్మీర్ (5.1 శాతం), ఢిల్లీ (4.7 శాతం) లు ఉన్నాయి. 2020-21 ఏడాదికి గానూ భారత్‌లో మొత్తం 10,67,470 ప్రసవాలు ఇండ్ల వద్ద జరిగాయి. 2021-22 ఏడాదిలో అది 9,22,637గా ఉన్నది. ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్)ను తగ్గించడానికి సంస్థాగత ప్రసవాలు కీలకమని నిపుణులు చెప్పారు. అయితే, మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఆస్పత్రి సదుపాయాలు లేకపోవడం కారణంగా ఇంటి వద్ద ప్రసవాలు ఇంకా జరుగుతున్నాయని తెలిపారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వైద్య రంగం పేలవంగా ఉన్నదనడానికి సాక్షాత్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెలువరించిన సమాచారమే ప్రత్యక్ష నిదర్శనమని సామాజికవేత్తలు, నిపుణులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై వారు ఆందోళనను వ్యక్తం చేశారు. సంస్థాగత డెలివరీలను పెంచి ప్రసూతి మరణాలను నియంత్రించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు.



ఉపాధ్యాయులపదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

గురువారం రాత్రి జీఏడీ జీవోను విడుదల చేసింది. జనవరి 28 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మార్చి 4 నాటికి అంటే 37 రోజుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ముగియనుంది. మార్చి 5 నుంచి 19వ తేదీ వరకు అప్పీళ్లకు అవకాశం కల్పించనున్నారు. టీచర్ల నుంచి దరఖాస్తులు అందిన 15 రోజుల్లో అప్పీళ్లను పరిష్కరించనున్నారు. టీచర్ల పదోన్నతులు, బదిలీలపై ఈనెల 15న ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీల సమక్షంలో మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి సమగ్రంగా చర్చించిన విషయం తెలిసిందే. చర్చలు ఫలప్రదం కాగా, తాజాగా సీఎం కేసీఆర్ మార్గదర్శనం, ఆమోదం మేరకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు ముహూర్తం ఖరారైంది.

ఉపాధ్యాయుల బదిలీలు - పదోన్నతుల షెడ్యూల్ ఇదే...
జనవరి 27 నుండి మార్చి 4 వరకు కొనసాగింపు.

వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు, మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు.

ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతుల కల్పనకు ఎట్టకేలకు కాలపట్టిక విడదలైంది. ఈ జాతర ఈనెల 27 నుండి మార్చి 4 వరకు కొనసాగుతుంది.

జనవరి 27న అన్ని క్యాటగిరీ ఖాళీలు, ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్స్ సీనియారిటీ జాబితాలు ఆన్లైన్ లో ప్రకటిస్తారు.

జనవరి 28 నుండి 30 వరకు బదిలీ దరఖాస్తులు ఆన్లైన్ లో స్వీకరిస్తారు.

దరఖాస్తు హార్డ్ కాపీలను హైస్కూల్ ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు సంబంధిత ఎంఈఓలకు, మండల పరిషత్ పిఎస్,యుపిఎస్ ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డిఈఓకు జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 లోపు సమర్పించాలి.

దరఖాస్తుల హార్డ్ కాపీలను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు డిఈఓ కార్యాలయంలో సమర్పించడం, పరిశీలన, ఆన్లైన్ లో ఆమోదించటం ఫిబ్రవరి 3 నుండి 6 వరకు

ఫిబ్రవరి 7న డిఈఓ/ ఆర్జేడీ వెబ్ సైట్లలో బదిలీ పాయింట్లతో ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాలు మరియు పదోన్నతుల సీనియారిటీ జాబితాల ప్రకటన

ఫిబ్రవరి 8 నుండి 10 వరకు మూడు రోజులు అభ్యంతరాల స్వీకరణ పరిశీలన, పరిష్కారం.

తుది సీనియారిటీ జాబితాల ప్రకటన మరియు ప్రధానోపాధ్యాయులు బదిలీలకు వెబ్ ఆప్షన్ల నమోదు ఫిబ్రవరి 11,12 తేదీలు.

మల్టీ జోనల్ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, పున్హ పరిశీలన ఫిబ్రవరి 13.

ఫిబ్రవరి 14న ఆర్జేడీలచే ప్రధానోపాధ్యాయుల బదిలీ ఉత్తర్వుల విడుదల.

ఫిబ్రవరి 15న బదిలీల అనంతరం మిగిలిన ఖాళీల ప్రకటన.

ఫిబ్రవరి 16,17,18 తేదీల్లో అర్హత గలిగిన స్కూల్ అసిస్టెంట్స్ కు ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పదోన్నతుల కౌన్సెలింగ్.

ఫిబ్రవరి 19, 20 తేదీల్లో సబ్జెక్ట్ వారీగా స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల ప్రకటన మరియు బదిలీ ఆప్షన్స్ నమోదు.

ఫిబ్రవరి 21 న ఆప్షన్ల సవరణ, పన్హపరిశీలనకు అవకాశం

ఫిబ్రవరి 22,23 తేదీల్లో డిఈఓలచే స్కూల్ అసిస్టెంట్స్ బదిలీ ఉత్తర్వులు విడుదల.

ఫిబ్రవరి 24 న స్కూల్ అసిస్టెంట్స్ బదిలీల అనంతరం ఏర్పడిన ఖాళీల ప్రకటన

ఫిబ్రవరి 25,26,27 తేదీల్లో ఎస్జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులకు కోర్టు కేసులు లేని సబ్జెక్టులకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు.

ఫిబ్రవరి 28, మార్చి 1,2 తేదీల్లో ఎస్జీటీ తత్సమాన పోస్టుల ఖాళీల ప్రకటన మరియు వెబ్ ఆప్షన్స్ నమోదు.

మార్చి 3న ఆప్షన్ల సవరణ, పున్హ పరిశీలన

మార్చి 4న ఎస్జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు విడుదల.

మార్చి 5 నుండి 19 వరకు డిఈఓ ఇచ్చిన బదిలీ ఉత్తర్వులపై అప్పీల్స్, అభ్యంతరాలను ఆర్జేడీకి, ఆర్జేడీ ఉత్తర్వులపై అప్పీల్స్/ అభ్యంతరాలను డియస్ఈ కి పంపుకోవాలి. సంబంధిత అధికారులు 15 రోజుల్లో వాటిని పరిష్కరించాలి.

కర్నాటక హిజాబ్ బ్యాన్

- సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు

న్యూఢిల్లీ : కర్నాటక హిజాబ్ నిషేధం కేసు విచారణ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనానికి అప్పగిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ఆదేశాలు జారీచేశారు. హిజాబ్ వివాదంపై దాఖలైన తాజా పిటిషన్ల విచారణ త్రిసభ్య ధర్మాసనానికి ఆయన కేటాయించారు. విద్యా సంస్థల్లో హిజాబ్ ధరించటం తమ హక్కుగా పేర్కొంటూ కర్నాటకకు చెందిన కొంతమంది విద్యార్థులు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన సీజేఐ పై ఉత్తర్వులు జారీచేశారు. హిజాబ్ కేసు పూర్వాపరాలు సీజేఐ ముంగిట పిటిషనర్ల తరపు న్యాయవాది మీనాక్షి అరోరా ప్రస్తావించారు. విద్యా సంస్థల్లో హిజాబ్ ధరించటాన్ని నిషేధిస్తూ కర్నాటక ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా, దీనిపై విచారణ చేసిన ఆ రాష్ట్ర హైకోర్టు..ప్రభుత్వ ఉత్తర్వులను ఆమోదించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పదుల సంఖ్యలో పిటిషన్లు దాఖలయ్యాయి. గత ఏడాది అక్టోబర్‌లో జస్టిస్ హేమంత్ గుప్తా, సుధాంశుధూలియా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం పిటిషన్లపై విచారణ జరిపింది. హైకోర్టు ఉత్తర్వులను జస్టిస్ గుప్తా సమర్థించగా, జస్టిస్ సుధాంశుధూలియా తిరస్కరించారు. కర్నాటక ప్రభుత్వ ఉత్తర్వులు వివాదాస్పదమని తేల్చారు. హిజాబ్ ధరించట ంమా? లేదా? అన్నది వారి వ్యక్తిగతమైన హక్కుగా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు 1:1గా రావటంతో ఈ కేసులో హైకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నాయి. రిట్ పిటిషన్లు దాఖలుకావటంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందుకు వచ్చింది. తాజాగా ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లను విచారణ జరపటానికి ముగ్గురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

మతోన్మాద మూకదాడులపై ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.మాణిక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి తదితరులు మాట్లాడారు. భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు దానిని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత అన్నారు.మతోన్మాద మూకల దాడులను అరికట్టాలని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ భావ ప్రకటన స్వేచ్ఛ, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో మానవహారంగా ఏర్పడ్డారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.మహిపాల్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రజాస్వామ్యవాదులపై భౌతికదాడులు, అక్రమ అరెస్టులను ఖండించాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీచర్లు, అంబేద్కర్‌వాదులు, భౌతికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, నాస్తికులు, హేతువాదులపై మతోన్మాద మూకదాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజామాబాద్‌లో టీచర్ మల్లికార్జున్‌పై ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ నాయకులు దాడి చేయడం దారుణమన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, ఈ కార్యక్రమం నేపథ్యంలో పలువురు ప్రజా సంఘాల నాయకులను ఉదయాన్నే పోలీసులు అరెస్టు చేశారు.కరీంనగర్ పట్టణంలోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మానవహారాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలోకొచ్చాక మతోన్మాదం పెట్రేగిపోతుందన్నారు. మతాలను కించపరిచే వారిపై చట్టప్రకారం శిక్షించాలిగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే పోలీసులు ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. కేంద్రంలోని నియంత పాలనను ప్రశ్నిస్తున్న వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబాపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

31 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 31 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అతిగా మద్యం సేవించిన మీర్ పేట బడంగ్‌పేటకు చెందిన మంద ధనరాజ్‌కు ఒకరోజు ట్రాఫిక్ డ్యూటీతో పాటు నాలుగు వేలు జరిమానా, మిగిలిన 30 మందికి హయత్ నగర్ స్పెషల్ మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ జరిమానా విధించింది.. మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో జరిమానా కింద లక్ష 2000 రూపాయలు విధించార సీఐ ఎల్ బాలు చౌహన్, ఎం మహేష్ లు తెలియజేశారు.

రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ ఫేజ్ 2 నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా శ్రీపతి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శంకర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కష్టయ్య, కోశాధికారిగా అశోక్ కుమార్, అసోసియేట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లును వీరితోపాటు మరో 4మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రతీ ఒక్కరి సహకారం ఉంటే కాలనీ అభివద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు సిద్దాల అంజయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ పరిధిలోని
అన్ని ప్రాంతాలకు కృష్ణ, గోదావరి జలాలు

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బడంగ్‌పేట్‌లో పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ పథకంలో కోట్లాది రూపాయల నిధులతో కృష్ణ, గోదావరి నది జలాలను ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. సోమవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని పెద్దచెరువును హెచ్ఎండీఏ నిధులు రూ.3 కోట్లతో సుందరీకరణ పనులకు ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పథకంతో రాష్ట్రంలోని చెరువుల్లో పూడికలు తీయటంతో పాటు నియోజకవర్గంలోని 42 చెరువులు కుంటలు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చెరువుల చుట్టూ మొత్తం ఎఫ్‌టీఎల్ బౌండరీని త్వరిత గతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ సుందరీకరణ పనులను వర్షాకాలం రాకముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించటం జరిగిందన్నారు. చెరువులలో డ్రయినేజీ నీరు కలిసి కలుషితం కాకుండా అవుట్ లేట్ నిర్మాణ పనుల కోసం అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ లింక్ రోడ్ల నిర్మాణం కోసం రూ.1350 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఫార్మా సిటీ,ఐటి హబ్, మహేశ్వరంలో మెడికల్ కాలేజీ తదితర అనేక సౌకర్యాలు కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ కష్ణమోహన్ రెడ్డి, డీఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, హెచ్ఎండీఏ అధికారులు ఈఈ పద్మ, డీఈఈ జగన్ మోహన్ రావు, కార్పొరేటర్లు ప్రభాకర్ రెడ్డి, మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, సుదర్శన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఘునందనాచారి, నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ దేవతల గుట్టపై శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో 30 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు రాష్ట్ర విద్య శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, యువ నాయకుడు పటోళ్ల కౌశిక్ రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, కళ్లెం మదన్మోహన్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి,మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, కోప్షన్ సభ్యుడు ఎస్.కె ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



పహాడి షరీఫ్‌లో రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ గ్రామానికి చెందిన మొగిల్ల రాజేష్(20) అనే యువకుడు గత కొంతకా లంగా మహేశ్వరం మండలం, రావిరాల గ్రామంలో జేసీబి డ్రైవర్ పనిచేస్తున్నాడు. ఆదివారం రాజేష్ అతని స్నేహి తుడు చందు ఇద్దరు కలిసి టీ/ఆర్ పల్సర్ బైక్‌పై వెళ్తుండగా ఓఆర్ఆర్ తుక్కుగుడ సమీపంలోని కలాజ్యోతి కంపెనీ వద్ద వాహనం అదుపు తప్పి బోల్తా కొట్టడంతో వాహనం నడుపుతున్న రాజేష్ తలకు బలమైన గాయమైంది. దాంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు చందుకు తీవ్ర గాయా లు కావడంతో చికిత్స కోసం తుక్కుగూడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి అతన్ని తరలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి సేవిస్తే జీవితాలు నాశనం

- హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్



నవతెలంగాణ-హయత్‌నగర్

యువత గంజాయి సేవించడం వలన ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటారని హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ.. వనస్థలిపురం పరిధిలోని హుడా పార్క్ కమలా నగర్‌లో అనుమానస్పదంగా కనిపించిన వనస్థలిపురంకు చెందిన పల్లపు నవీన్ కుమార్, కమలానగర్‌కు చెందిన భరత్ కుమార్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి సేవిస్తున్నట్లు తెలుసుకుని హయత్‌నగర్ తహసీల్దార్ వద్ద వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు చేస్తునట్టు తమకు సమాచారం తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, రివార్డులు కూడా ఇస్తామన్నారు.

సరూర్‌నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి



నవతెలంగాణ- సరూర్‌నగర్

సరూర్‌నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని చెరుకు తోట, సాయికృష్ణ నగర్ కాలనీలలో కాలినడకన తిరుగుతూ సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ కొన్ని రోజులుగా డ్రయినేజీ రోడ్డుపై పొంగిపొర్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, స్వచ్ఛత కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలు కాలనీ వాసులను వేధిస్తున్నాయని, కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

కబ్జా స్థలంలో టాయిలెట్స్ నిర్మాణాన్ని ఆపండి



- కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని మధుర నగర్‌లో ఉన్న చర్చి నిర్వాహకులు దానికి అనుకుని ఉన్న పార్క్ స్థలం ఆక్రమించి టాయిలెట్స్, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్నారన్న కాలనీ వాసుల పిర్యాదు మేరకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్‌తో కలసి సోమవారం అట్టి ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో రెండు సార్లు కాలనీ స్థలం ఆక్రమించి ఇష్టానుసారంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు చెప్పినప్పటికీ ఎలాంటి స్పందనలేదని, వెంటనే అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను అధికారులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బీజేపీ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, మధుర నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ముద్ద పవన్ కుమార్ నియామకం

నవతెలంగాణ-మీర్‌పేట్

బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ యువ జన విభాగం అధ్యక్షునిగా మీర్‌పేట్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్‌ను నియమిస్తూ సోమవారం మంత్రి నియా మక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముద్దా పవన్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. నియోజవర్గ అభివద్ధి కోసం గడచిన మూడు సంవత్సరాలలో వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. చెరువుల సుందరీకరణ, రోడ్ల వెడల్పు, ప్రతీ ఇంటికి మంచినీళ్ల, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, దళిత బంధు తదితర పథకాలతో ప్రజల సంక్షేమ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి వరుసలో ఉందని తెలిపారు. మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ మీర్‌పేట్ మున్సిపల్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బాలకష్ణ, జిల్లెల కష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



అవేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-వనస్థలిపురం

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని జాతీయ అభివృద్ధి సంస్థ అవేర్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఆటోనగర్ ఇసుక లారీల అడ్డా వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్యం, ఉచిత కన్సల్టేషన్, ఉచిత వైద్య మార్గ దర్శకత్వం అందించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్ యాదవ్ మాట్లాడుతూ అవేర్ సంస్థ చైర్మెన్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఉచిత వైద్యంతో పాటు ఉచిత విద్య కూడా ప్రజలకు అందజేస్తున్నారన్నారు. శిబిరంలో 389 మంది వైద్య సేవలు వినియోగించుకుని ఉచితంగా మందులు పొందారని తెలియజేశారు. అంకిత హాస్పిటల్ డాక్టర్‌లు శ్రీకాంత్ రెడ్డి, హేమంత్ కుమార్, కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సంజీవ్, ఐరిన్, గోపాల్ కంటి హాస్పటల్ డాక్టర్స్ అశోక్ రెడ్డి, మాధవన్, జి రూరల్ హోమియోపతి హాస్పటల్ డాక్టర్ శశాంక, సిరి డెంటల్ సర్జరీ హాస్పటల్ డాక్టర్ స్వాతిలు పేద ప్రజలకు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవేర్ సంస్థ డైరెక్టర్లు సంజనా రెడ్డి, వెంకటరెడ్డి, బీపీసీఎల్ నుంచి మచ్చేందర్, ఎం శ్రీనివాస్,, యాదమ్మ, అవేర్ కార్యనిర్వహణ అధికారి ఎన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ గుట్ట జాతర హుండీ లెక్కింపు



నవతెలంగాణ-ఘట్కేసర్

మైసమ్మ గుట్ట జాతరకు సంబంధించిన హుండీ లెక్కింపు ఈవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం హుండీ ఆదాయం రెండు లక్షల 12 వేల 1 80 రూపాయలు ఆదాయం వచ్చినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్, వైస్ చైర్మెన్ పలుకుల మాధవ రెడ్డి, జంగా రెడ్డి, హరిశంకర్, ప్రభాకర్ రెడ్డి, మేకల నర్సింగరావు,పద్మా రెడ్డి , గోధా జ్ఞానేశ్వర్, కేఎల్‌జీ. ప్రసాద్, శ్రీకాంత్, అర్చకులు రవీంద్ర శర్మ నరేష్, నవీన్, శ్రీనివాస్, పవన్, బాల కిషన్ పాల్గొన్నారు

దశల వారీగా అన్ని డివిజన్‌లు అభివృద్ధి



- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను దశల వారిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ డివిజన్‌లోని దేవేందర్‌నగర్, సరస్వతి కాలనీ, సెవెన్ హిల్స్ కాలనీలలో రూ.77 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ మందమల్ల రజిత, పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్క రించి ఆదర్శంగా తీర్చిదిద్ది ఉప్పల్ నియోజకవర్గాన్ని అగ్రగా మిగా నిలుపుతామన్నారు. అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు వసంత, జల మండలి మేనేజర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, లేత ఆకుల రఘుపతి రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీలతో సమానంగా బస్తీల అభివృద్ధి

- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్



రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ బస్తీలను కూడా కాలనీలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని రాఘవేంద్రనగర్, సాయిరాంనగర్, ధర్మపురి కాలనీ, న్యూ ప్రశాంత్ నగర్ బస్తీ, సౌత్ ప్రశాంత్ నగర్, తదితర బస్తీలు, కాలనీల్లో జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌లతో కలిసి కార్పొరేటర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. సాయిరాం నగర్‌లోని సీసీ రోడ్డు, ధర్మపురి కాలనీలోని బాక్స్ డ్రైన్ , న్యూ మరియు సౌత్ ప్రశాంత్ నగర్‌లోని స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, డ్రయినేజీ, సీసీ రోడ్డు పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌ను ఆదర్శవంతంగా రూపు దిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, రామానుజం, బింగి శ్రీనివాస్, కాలనీల ప్రతినిధులు సాబేర్ పాష, నరసింహ, నర్సింగ్ రావు, వేణుగోపాల్ రెడ్డి, దుర్గ ప్రసాద్, బొమ్మక శ్రీనివాస్, బిక్షపతి, ఐలేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు.. పేదలకు జీవన వెలుగు



నవతెలంగాణ-ఘట్కేసర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం పేదలకు జీవన వెలుగని కౌన్సిలర్ కొమ్ము గోలి రమాదేవి మహిపాల్ గౌడ్ అన్నారు. రెండో వార్డు పరిధిలో కమిటీ హాల్ వద్ద కంటి వెలుగును స్థానిక కౌన్సిలర్ కొమ్ముగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ ప్రారంభించారు. 137 మందికి టెస్టులు కండ్లద్దాలు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కమిషనర్ వేమన్నారెడ్డి, డాక్టర్ పునీందర్ రెడ్డి, అప్తమా లజిస్ట్ శిరీష, సూపర్‌వైజర్ విమల, ఏఎన్ఎం రాజేశ్వరి, విజయ, అశావర్కర్‌లు లక్ష్మి, మేఘమాల, ఆర్‌పీలు కన్యాకు మారి, సజల, వడ్లకొండ శివయ్య జనగామ యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

క్యాట్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్ పేట్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్షలో సత్తా చాటారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం ఒలంపియాడ్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. సోమవారం ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతి, మెడల్స్, 20మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్‌లు అందజేసినట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వల్లనే విద్యార్థులు ప్రతీ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, డీన్ ప్రవీణ్, కో ఆర్డినేటర్ రఘు వంశీ, వైస్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, శ్రీకాంత్, నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన

నవతెలంగాణ వనస్థలిపురం



సమాజంలో విద్యార్థులు ఎలా నడుచుకోవాలి, ఆడపిల్లలు మగవాళ్ల దగ్గర ఏ విధంగా ప్రవర్తించాలని తదితర అంశాలతో కూడిన మొబైల్ వ్యాన్ ద్వారా సోమ వారం వనస్థలిపురం డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తల్లిదం డ్రులు విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వాలని, నేడు సైబర్ క్రైమ్, లోన్ యాప్‌ల ద్వారా ప్రజలు మోసపోతున్నారని, కావున జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు చట్టానికి లోబడి ప్రవర్తించి, ఎంతో విలువైన కాలాన్ని వృథా చేయకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్సై రవి, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్, వనస్థలిపురం పీసీ వెంకట్, హోంగార్డు ఐలయ్య, రాచకొండ కమిషనరేట్ కళా బందం, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం దుర్గలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుంట్లూర్‌లో ఇంటి స్థలాల కోసం కదం తొక్కిన పేదలు

- ఊపిరి పోయినా భూ పోరాటం ఆగదంటున్న ప్రజలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, 10 మందిపై కేసు
- భూదాన్ భూమైనా రక్షించాల్సింది ప్రభుత్వమే : తహసీల్దార్ అనితరెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూర్‌లోని సర్వే నెంబర్ 215 నుంచి 224 వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో సోమవారం వేలాదిగా గుడిసెలు వెలిశాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్నారు. ఈ క్రమంలో కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ అనిత రెడ్డి, వనస్థలిపురం ఏసీబీ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడికి ఇతర ప్రాంతాల నుంచి ప్రజల రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కుంట్లూర్ నుంచి నాగోల్, హయత్‌నగర్‌కు రాకపోకలు నిలిపివేశారు. గతంలో ఇది తమ భూమి అంటూ కొంతమంది పట్టాదారులు కోర్టు మెట్లు ఎక్కారు. ఇప్పటికి వారికి, భూదాన్ బోర్డు మధ్య కోర్టు కేసు నడుస్తోంది. ఆ భూదాన్ భూముల్లోనే పేదలు గుడిసెలు వేసుకున్నారు.

హామీలు అమలు కానందుకే భూపోరాటం : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి



ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కానందుకే పేదలపక్షాన భూ పోరాటం చేస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ్ రవీంద్రాచారి అన్నారు. గ్రామ రెవెన్యూ సర్వేనెం 215 నుంచి 224లో గుడిసెలను సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హామీలు నెరవేరనందుకే గుడిసలేశామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సుదీర్ఘకా లంగా ఎదురుచూసిన ప్రజలు అలసిపోయి భూదాన్ భూమిలో నివాస స్థలాల కోసం భూపోరాటానికి సిద్ధమయ్యారని తెలిపారు. కుంట్లూరు గ్రామ రెవెన్యూ సర్వేనెం 215 నుంచి 224లోని భూదాన్ భూమికి సంబంధించి కొంత మందికి, భూదాన్ బోర్డు మధ్య వివాదం కొనసాగుతుందని, ఇది కోర్టు పరిధిలో ఉందన్నారు. ఇది ప్రభుత్వ భూమి అని కోర్టు తీర్పు చెప్పితే స్వచ్ఛందంగా గుడ సెలు ఖాళీ చేసి వెళ్లిపోతామన్నారు.

కోర్టు పరిధిలో ఉంది : తహసీల్దార్ అనిత రెడ్డి

ఇక్కడ రెవెన్యూ రికార్డుల ప్రకారం 125 ఎకరాల భూమి ఉంది. గతంలో వాకిటి పుల్లారెడ్డి 100 ఎకరాల వరకు భూదానం చేసినట్టు భూదాన్ రికార్డుల ద్వారా తెలుస్తోంది. 2020 వరకు వాకిటి పుల్లారెడ్డి పేరు మీదనే రికార్డుల్లో పట్టా ఉంది. దాంతో పట్టాదారులకు, భూదాన్ బోర్డుకు మధ్య కోర్టు కేసు నడుస్తోంది. ఆ తర్వాత భూదాన్ భూమిగా రికార్డుల్లో లెక్కించడం జరిగింది. ఇం దులో ఓఆర్‌సి పట్టాదారులకు భూదాన్ యజ్ఞ బోర్డుకు మధ్య ఇంకా కోర్టు కేసు నడుస్తుంది. ఈ భూముల్లో సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేశారు. అందుకు సహకరించిన సీపీఐ నాయకులు కూనంనేని సాంబశివరావు, మరో 10 మందిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఇట్టి స్థలాన్ని ఖాళీ చేయించాలని ఏసీపీని కోరాం. భూమి కోర్టు పరిధిలో ఉంది కాబట్టి భూదాన్ భూమి అయినా రెవెన్యూ శాఖనే ట్రీట్ చేస్తుంది.



బోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లో సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



నవతెలంగాణ-కంటోన్మెంట్

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరిస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ సోమవారం నాడు బోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి, కేకు కట్ చేశారు. అనంతరం పిల్లలకు కేకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శప్రాయుడని నేటి తరం యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ షాపులు గంగపుత్రులకు కేటాయించాలి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్‌లో ఎన్ఎఫ్‌డీబీ భాగస్వామ్యంతో నిర్మించిన చేపల మార్కెట్ షాపులు మత్స్యకారులైన గంగపుత్రులకు కేటాయించాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు మల్లయ్య, రామయ్య అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం

కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలం కేటాయించాలి

ప్రజాగాయకుడు గద్దర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనానికి స్థలం కేటాయించాలని ప్రజా గాయకుడు గద్దర్ డిమాండ్ చేశారు. అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అల్వాల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. ప్రజా గాయకుడు గద్దర్‌ను, ప్రముఖ సామాజిక వక్త పరమేశ్వర్‌ను తమ సంఘానికి గౌరవ సలహాదారులుగా నియమించుకున్నారు. వారి చేతుల మీదుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ..అల్వాల్‌లో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారు సమాచార హక్కు ద్వారా వివరాలు సేకరించారని, సంఘ భవనమునకు ఎక్కడైనా స్థలం ఇప్పించాలని కోరారు. ఈ సమస్యను తాము స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకుని వెళతామన్నారు. కులవృత్తులను కాపాడాలని, పాలకులు, నాయి బ్రాహ్మణులను ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. అల్వాల్ కంటన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ శ్యాం రావు నాయి, ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్ మాట్లాడుతూ..కార్పొరేట్ సంస్థల బారి నుండి తమ వృత్తిని కాపాడాలన్నారు. తరతరాలుగా చేసుకుంటూ వస్తున్న తమ వృత్తికి నేడు కార్పొరేట్ సంస్థలు అడ్డుగా వచ్చి ఆటంకం కలిగిస్తున్నాయని, తమ పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కంటోన్మెంట్ సంఘం ఉపాధ్యక్షుడు జాన్ పాల్ నాయి, కోశాధికారి జే.కుమార్ నాయి, కార్యదర్శులు ఎం లింగరాజు నాయి, ఆనంద్ సాగర్ నాయి, కేఎల్ నరసింగ్ నాయి, జై నరేష్ నాయి, శ్రీని వాస్ నాయి, కుమార్ నాయి, సాయినాయి, ప్రేమ్ నాయి శ్రీనివాస్ నాయి అనిల్ నాయి, శ్రీశైలం నాయి, శేఖర్ నాయి, రమేష్ నాయి, ప్రవీణ్ నాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను భాగస్వామ్యం చేయడం 'బాలవికాస్' ఉద్దేశం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజలను భాగస్వామ్యం చేయడం బాలవికాస్ సంస్థ ఉద్దేశమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాంపల్లి దాయరా గ్రామ సమీపంలోని బాలవికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జన నిర్మాణం – సమాజ వికాసం అనే అంశంపై అభివృద్ధి కమిటీల మహాసభను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి అంబటి రాంబాబు, బాలవికాస వ్యవస్థాపకురాలు, బాలథెరిసా జింగ్రాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ బాలవికాసతో తన అనుబంధం 15 సంవత్సరాల నుంచి కొనసాగుతుందన్నారు. బాలవికాసతో తాను నడవడానికి ముఖ్య కారణం ప్రతీ పథకంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అన్నారు. జన నిర్మాణంతో సమాజ నిర్మాణం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఒక సంఘంగా కలిసి చేస్తే పని మంచి విజయాలు సాధిస్తారని అన్నారు. పేద ప్రజలకు దేశానికి స్వాతంత్రం వచ్చి 60 నుండి 70 ఏళ్ల అయినా ఫ్లోరైడ్ బాధలు పడుతూ రకరకాలైన అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంటే ఎక్కడో కెనడాలో ఉన్నటువంటి ప్రజల కోసం ఆలోచించి 1500 గ్రామాల్లో శుద్ధిత నీటి ప్లాంట్లను ఏర్పాటు చేసిన బాలమ్మ దంపతులను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. బాలవికాస ఏ కార్యక్రమం చేసినా అది ప్రభుత్వానికి స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు. రానున్న రోజుల్లో బాలవికాస ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ సహకారం ఎల్లా వేళలా ఉంటుందని తెలిపారు.



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి తనకు ఈ సంస్థతో సంబంధం ఉందన్నారు. బాలక్క చేసే సేవల్లో నేను అనేకసార్లు పాల్గొన్నాను అన్నారు. గత 40 ఏళ్లుగా బాల వికాస ద్వారా ఎలాంటి అభివృద్ధి జరిగింది అని సమీక్ష చేసుకోవాలన్నారు. నాటి బాలవికాస మహిళా సంఘాల స్ఫూర్తే ఇప్పటి డ్వాక్రా, వెలుగు మహిళా గ్రూపులన్నారు. అనేక వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవచేస్తున్న సంస్థ బాలవికాస అన్నారు. బాలవికాస వ్యవస్థాపకురాలు బాలథెరిసా జింగ్రాస్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పథకాలు సమర్థ వంతంగా నడవాలంటే కమిటీ ల పాత్ర చాలా కీలకం అన్నారు. ప్రతి ఒక్కరు సేవ దృక్పథం అలవర్చుకొని సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని తెలిపారు. బాలవికాసజి డైరెక్టర్ శౌరీ రెడ్డి మాట్లాడుతూ 7000 మంది కార్యకర్తలు స్వతహాగా టికెట్టు చార్జీలను భరించి ఈ మహాసభకు హాజరు కావడం చాలా గొప్ప విషయం అన్నారు...



బాల వికాస 23 బ్రాంచీ ఆఫీసులు ఏర్పాటు చేసి 8000 గ్రామాలలో రకరకాలైన కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. తెలంగాణ కార్మిక శాఖ మంత్రి మల్లా రెడ్డి మాట్లాడుతూ బాల వికాస ద్వారా 8000 గ్రామాలలో ఎన్నో రకాల అభివృద్ధికర పథకాల ద్వారా 90 లక్షల మందికి లబ్ధిని చేకూర్చడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. తన నియోజక వర్గంలో కూడా ఎన్నో ప్లాంట్లను బాలవికాస ఏర్పాటు చేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలకు రూపకల్పన చేసి ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు బాసాని మర్రెడ్డి,జన వికాస అధ్యక్షుడు లూర్దు మర్రెడ్డి, సోపార్ అధ్యక్షుడు ఎరిక్ (కెనడా) సోపార్ (కెనడా) డైరెక్టర్ శోభా రెడ్డి, డైరెక్టర్లు, రాహుల్, సునీతా రెడ్డి, బాలవికాస మేనేజర్లు లత, ప్రతాపరెడ్డి, తిరుపతి, మంజుల,శివరాం, శోభ, పుష్ప, మోసెస్, బాల వికాస సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

జిల్లా వ్యాప్తంగా ప్రజావాణికి 77 ఫిర్యాదులు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతనిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో జిల్లా నుంచి వచ్చిన ప్రజలకు సంబంధించి అర్జీలు, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో ఇప్పటి వరకు పరిష్కారం కాని (పెండింగ్) ఉన్న అర్జీలు, వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కేజీ ఆర్ కళాశాలలో ఇంజనీరింగ్ ట్రెండ్స్ ఇన్ మార్కెటింగ్

కేజీఆర్ కళాశాల చైర్మెన్ కె.గోవింద్ రెడ్డి





నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామంలోని కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నేడు (మంగళవారం) ఇంజినీరింగ్ ట్రెండ్స్ ఇన్ మార్కెటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మెన్ బి.వినోద్ కుమార్ విచ్చేస్తున్నారని కేజీఆర్ కళాశాల చైర్మెన్ కె.గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో చైర్మెన్ మాట్లాడుతూ కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హాయర్ ఎడ్యుకేషన్ సహకారంతో నిర్వహించే ఇంజినీరింగ్ ట్రెండ్స్ ఇన్ మార్కెటింగ్ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఇనిస్టూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ ప్రొఫెసర్ విద్యాధర్‌రెడ్డి, టీఎస్‌సీహెచ్ఈ వైస్ చైర్మెన్ వి.వెంకట రమణ, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ పి.లక్ష్మీనారా యణ, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ హెడ్‌జె రవికుమార్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి రమణారావు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

139వ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ మెయిన్ రోడ్డు ఎస్ఎండీసీ కాలనీలోని మైయిన్ రోడ్డులో సోమవారం 18లక్షలతో రోడ్డు వైడ్ ఎండింగ్ పనులకు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రాముయాదవ్, సత్యనారాయణ, సంపత్ రావు, సంతోష్రాందాస్, కిషోర్, కాలనివాసులు ప్రభాకర్గౌడ్, యాదగిరి, సత్తయ్య, హరీష్,పెంటయ్య, నారాయణ, రవి, శ్రీనివాస్ రెడ్డి, యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఎస్ఎండీసీ కాలనీలో మిలటరీ ఏరియాలో ఉన్న శివాయలంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.

అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు వినతి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల కొరకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజంని కార్పొరేటర్ పన్నలా దేవేందర్‌రెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బాక్స్ డ్రైన్ పనులు మల్లికార్జున్ నగర్, అన్నపూర్ణ కాలనీ, బ్రహ్మపురి కాలనీ, మల్లాపూర్ విలేజ్ రోడ్డు, భవాని నగర్ కమాన్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణము కొరకు, భూగర్భ డ్రైనేజి వ్యవస్థ అభివృద్ధి పనులు అశోక్ నగర్, ఓల్డ్ మల్లాపూర్, నాగలక్ష్మి నగర్ కాలనీ మెయిన్ రోడ్డు, సీసీ రోడ్లు అభివృద్ధి పనులు - నెహ్రూ నగర్ కాలనీ అంతర్గత రోడ్లు బ్లాక్ 1, 2, 3, అశోక్ నగర్, బాబానగర్ కాలనీ, బాబానగర్ కాలనీ (నాచారం)లో రజక, యాదవుల శ్మశానవాటికలో బర్నింగ్ ప్లాట్ ఫారం అభివృద్ధి, మల్లాపూర్ ఈద్గాహ్‌లో సీసీ ప్లాట్ ఫారం, వెయిటింగ్ హాలు అభివృద్ధి, వార్డ్ కార్యాలయంపైన రెండవ అంతస్తు నిర్మాణం కొరకు, అంబేద్కర్ భవనం మొదటి అంతస్తు నిర్మాణం కొరకు, దుర్గానగర్ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు, వెంకటరమణ కాలనీలో నిరుపయోగంగా ఉన్న పార్కు అభివృద్ధి కొరకు, దత్తాత్రేయ నగర్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు, యాదవ సంఘం కొరకు కమ్యూనిటీ హాల్ కొరకు నిధుల మంజూరు తదితర అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తండా వాసుగౌడ్, పీఆర్ ప్రవీణ్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-ఓయూ



శ్రీనివాస్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి బస్తీ వాసులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగు నీరు సమయానికి రావడం లేదనీ, రోడ్లపై చెత్తా, చెదారం లేకుండా ఉండేలా చూడాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, బీఆర్ఎస్ నాయకులు యూనస్, అజీజ్, కుమార్, బస్తీవాసులు పాల్గొన్నారు.

అర్హులందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



అర్హులైన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సీనియర్ నాయకులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి సదానందు అన్నారు. కాచిగూడలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బబ్లు సింగ్, ఆటో, ఆనంద్, డాక్టర్ సి.మాధవి, తదితరులు పాల్గొన్నారు.

వైశ్యులు, బ్రాహ్మణులను పట్టించుకోని గత ప్రభుత్వాలు

- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- విద్యార్థులకు వివేకానంద విదేశీ పథకం మంజూరు పత్రాలు అందజేత

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గత ప్రభుత్వాలు బ్రాహ్మణులు, వైశ్యుల గురుంచి పట్టించుకోలేదు అని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లో వివేకానంద విదేశీ పథకం కింద ఎంపికైన బ్రాహ్మణ విద్యార్థులకు ఆయన మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. అగ్ర వర్ణాల్లో కూడా పేదలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ స్కీములను అందుకోవడానికి కులం అడ్డు రాకూడదన్నారు. బ్రహ్మణుల్లో కూడా పేదలు ఉన్నారనీ, వారు బాధలను బయటకు చెప్పు కోలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం బ్రాహ్మణ విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువు కునేందుకు, బిజినెస్ కోసం నిధులు ఇస్తున్నామన్నారు. హిందూ ధర్మం పరిరక్షణ అని కొంత మంది చెప్పుకుంటున్నారు అనీ, ధర్మాన్ని ముందుకు తీసు కెళ్లేది బ్రాహ్మణులు అన్నారు. ధర్మం కోసం అని చెప్పుకుంటున్న వారు మీ. రాష్ట్రాల్లో ఎందుకు బ్రాహ్మణులను ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. కేవలం రాజకీయాల కోసం ఇతర మతాలను ద్వేషిస్తున్నారని చెప్పారు. గతంలో ఆలయ నిధులను ప్రభుత్వాలు వాడుకున్నాయనీ, రాష్ట్రంలో యాదాద్రితోపాటు ఎన్నో ఆలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని చెప్పారు. అర్చకులకు గ్రాంట్ ఇస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఏడూ ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.250 కోట్ల కేటాయిస్తున్నామన్నారు. విదేశాలకు వెళ్లేందుకు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. మీ దీవెనలు సీఎంకు ఉండాలని కోరారు. మీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి రమణాచారి, తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, టీబీఎస్సీ వైస్ చైర్మన్ జ్వాలా నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్, గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ డాక్టర్ ఆయచితం శ్రీధర్, బ్రాహ్మణ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి



- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి
- ఫిబ్రవరి 8, 9వ తేదీల్లో పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలనీ, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనీ, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడ అభినందన్ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి 8-9వ తేదీల్లో పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, జాతీయ నేతలు హాజరు కానున్నట్టు తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగాపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవన్నారు. గత పాలకులు, కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బీసీ వ్యతిరేక వైఖరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషను పెట్టలేదన్నారు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని సిఫార్సు చేసిందని తెలిపారు. అన్ని వైపుల నుంచి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉంచాలని సిఫార్సులున్నా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. గతంలో ఈ బిల్లుకు దాదాపు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా బీజేపీ ఇవ్వకపోవడంతో బిల్లు పాస్ కాలేదన్నారు. బీజేపీ బీసీ బిల్లుకు తమ విధానాన్ని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ హయాంలో బీసీ బిల్లు పెట్టకపోతే చరిత్ర కమించదని హెచ్చరించారు. లోక్ సభలో 94 మంది బీసీ లోక్ సభ సభ్యులు ఉన్నారనీ, 8 బీసీల పార్టీలు ఉన్నావనీ, పార్టీలకతీతంగా వీరు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలనీ, లేకపోతే బీసీ వర్గానికి చెందిన లోక్‌సభ సభ్యులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్‌లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారన్నారు. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తునారని చెప్పారు. జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో, కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. చట్టసభల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలన్నారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50 శాతంను సుప్రీంకోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవన్నారు. కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో 16 లక్షలు ఖాళీలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. ఒక్క రైల్వే శాఖలోనే 3 లక్షలా 53 వేల ఉద్యోగాలు, వివిధ బ్యాంకుల్లో లక్షా 30 వేల ఉద్యోగాలు, రక్షణ రంగ సంస్థలలో నాలుగు లక్షలా 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. ఒక ఎమ్మెల్యే ఎంపీ, ఖాళీ ఏర్పడితే 6 నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కానీ ఉద్యోగాల ఖాళీల విషయంలో రాజ్యాంగంలో పేర్కొనకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలలనీ, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలనీ, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలనీ, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతంకు పెంచాలని కోరారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలనీ, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలనీ, బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలలనీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్టును తీసుకరావాలనీ, ప్రపంచీకరణ, సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పరిశ్రమలు వచ్చాయనీ, అందుకే ఎస్సీ/ఎస్టీ/ బీసీలకు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాల్లో ఎస్సీ/ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలనీ, కేంద్రంలో బీసీలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీం విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలనీ, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనీ, జనాభా లెక్కల్లో బీసీ కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకేశవ రెడ్డికి నియామపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జాతీయ నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, అంజి, సి.రాజేందర్, అనంతయ్య, రాజ్ కుమార్, నందా గోపాల్, జి.కృష్ణ యాదవ్, నిఖిల్, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా అమలు కాని పథకాలు తెలంగాణలో అమలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

దేశంలో పేదల కోసం ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజలు కంటి చూపు సంబంధిత సమస్యలకతో బాధపడకూడదు అనే ఆలోచనతోనే ప్రభుత్వం 'కంటి వెలుగు' కార్యక్రమం ప్రారంభించినట్టు తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని బాగ్ అంబర్ పేట డివిజన్ రామకృష్ణానగర్ పార్కులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని భోలక్‌పూర్ డివిజన్ తాళ్లబస్తీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. ముషీరాబాద్ లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షల కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కంటి వెలుగు గొప్ప కార్యక్రమం అన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు, కండ్ల అద్దాలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్‌లను కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు. పేద ప్రజలు కంటి పరీక్షలు, ఆపరేషన్‌ల కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. దేశంలో ఎవరూ చేయని విధంగా సీఎం కేసీఆర్ పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ గొప్ప కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.250 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే తయారు చేసిన సుమారు 55 లక్షల కండ్ల అద్దాలను పంపిణీ చేయనున్నట్టు వివరించారు. అన్ని కాలనీలు, బస్తీల్లోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జూన్ 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరాల్లో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటి పరీక్షలు నిర్వహించాలని "కంటి వెలుగు శిబిరం డాక్టర్లను సిబ్బందిని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్, తహసీల్దార్ లలిత, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, చందు, రమేష్ నాయక్, వెంకట్, శివాజీ యాదవ్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు రంగం విధానానికి కాంగ్రెస్ వ్యతిరేకం

- పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలో ప్రైవేట్ రంగం విధానానికి తమ పార్టీ పూర్తి వ్యతిరేకం అని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అంబానీ, అదానీ లాంటి కొంత మంది బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసమే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారని విమర్శించారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వే మేల్ సర్వీసెస్, మెయిల్ మోటర్ సర్వీసెస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోస్టల్ ఉద్యోగుల సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకుపోయి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఉద్యోగుల సమస్యలను పార్లమెంట్‌లో చర్చిస్తానని తెలిపారు. ఎల్ఐసి, రైల్వే, బిఎస్ఎన్ఎల్, పవర్ ప్రాజెక్టులు, ఎయిర్ ఫోర్స్ లాంటి పెద్ద పెద్ద పరిశ్రమలను ప్రైవేట్పరం చేయటం దేనికని ప్రశ్నించారు. భారత దేశ నిర్మాణంలో ప్రభుత్వరంగ సంస్థలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, అలాంటి సంస్థలను అమ్మిపారేయ్ అంటున్నారని విమర్శించారు. లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారనీ, సికింద్రాబాద్ లాలాగూడలోని 100 కోట్ల రైల్వే ఆస్తులను అమ్మారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు దేశానికే ప్రమాదకరం అనీ, సమాజం మౌనంగా ఉంటే సరిపోదనీ, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్పరం చేయటానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ కార్యదర్శి ఆర్.పాండు, అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్యదర్శి రమేష్ బాబు, అధ్యక్షులు కె.యాదగిరి, కార్యదర్శి శ్యాంసుందర్, ఫిరోజ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకోవడానికి మిగిలింది ఆరేండ్లే

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రకృతిని కాపాడుకోవడానికి మిగిలింది ఆరేండ్లు మాత్రమే అనీ, వాతావరణ మార్పులను తగ్గించే దిశగా మొదటి అడుగులు వేయాలని ప్రొఫెసర్ చేతన్ సోలానికి ఐఐటీ ముంబై హెచ్చరించారు. వాతావరణ గడియారం మొదలైందనీ, భూమి ఉష్ణోగ్రత రోజురోజుకూ పెరిగిపోతుందనీ, యావత్ ప్రపంచంతో పాటు భారతీయుడు సైతం విపత్తులోకి వెళ్లే సమయం ఎంతో దూరంలో లేదన్నారు. భూమి ఉష్ణోగ్రత 1.5 డిగ్రీలకు పెరిగితే చేసేదేమీ లేదన్నారు. సోమవారం షేక్‌పేట జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మహిళల కోసం) కళాశాలలో ప్రొఫెసర్ సోలంకి 11 ఏండ్లపాటు తన ఇంటికి వెళ్లకుండా, తన బృందంతో కలిసి సోలార్ బస్సులో నివసించి, అవగాహన కల్పించేందుకు వాతావరణ మార్పులపై పోరాడేందుకు పరిష్కారాలను ప్రతిపాదించేందుకు ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగానే నగరానికి వచ్చిన ఆయన విద్యార్థులు చదువు లేని ప్రతి ఒక్కరినీ చదువుకున్న వారి వల్లే అవగాహన కల్పించి (ఎవ్రీథింగ్ ఈజ్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఈజ్ ఎవ్రీథింగ్), మన భవిష్యత్ తరాల స్థిరత్వం కోసం పని చేయడానికి మనకు చాలా తక్కువ సమయం మిగిలి ఉందని చెప్పారు. వాతావరణ మార్పు దిద్దుబాటు చర్యలపై 5 పాయింట్ల అవగాహన సదస్సు" ఆరుషి ఎనర్జీ స్వరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి వ్యక్తి చదువుకున్న వారిగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఇటీవల es-pal.org పోర్టల్ని ప్రారంభించామన్నారు. శిక్షణ ఉచితంగా అందిస్తామనీ, శక్తి ఉత్పత్తి, దాని వినియోగం, దుర్వినియోగం, శక్తిని ఆదా చేసే అవకాశాలు, స్వచ్ఛమైన శక్తిని ఎలా ఉత్పత్తి చేయాలి అనే అవగాహనను కల్పిస్తూ ఇది 100శాతం సౌర ఆత్మనిర్భర్తను సాధించడానికి వ్యక్తులు సంస్థలకు సహాయపడుతుందనీ, ఇది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ నంబర్ 7,12,13కి సమాంతరంగా ఉందనీ దీన్ని, ఇటీవలే ప్రధానమంత్రి ప్రారంభించారాని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రకృతిలో సాధారణంగా జీవకోటి గ్రాములకు కావాల్సిన అన్ని రెండు నుంచి 300 ఏండ్లు అందుబాటులో ఉంటాయనీ, వాటిని విచ్ఛిన్నం చేసేందుకు బొగ్గు గనులతో పాటు చిమ్ముడు సిమెంటు ఉత్పత్తులు చేస్తూ పర్యావరణాన్ని ప్రకృతిని నిత్యం చేసి విపత్తును స్వయంగా మనమే తయారు చేసుకుంటున్నామనీ, దీని కోసం ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నారాయణమ్మ కాలేజీ యజమాన్య అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సిలీ మ్యాట్రెస్ గ్యాలరీ ప్రారంభం

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 1లో ఏర్పాటు చేసిన సిలీ మ్యాట్రెస్ గ్యాలరీని సీలీ ఇండియా డైరెక్టర్ జి.ఎస్.ఎస్ జగన్నాథ్‌తోపాటు అమెరికాకు చెందిన ప్రముఖ మ్యాట్రెస్ కంపెనీ సంయుక్తంగా కలిసి సోమవారం ప్రారంబిచారు. హైదరాబాద్‌లో సీలీ మ్యాట్రెస్‌కు ఇప్పటికే రెండు స్టోర్స్ ఉండగా తాజాగా మూడో స్టోర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కొత్త మ్యాట్రెస్ గ్యాలరీకి సంబంధించిన వివరాలను సీలీ ఇండియా డైరెక్టర్ జి.ఎస్.ఎస్ జగన్నాథ్ వివరించారు. "వినియోగదారులకు సౌకర్యవంతమైన నిద్రతోపాటు అనారోగ్యాల బారిన పడకుండా ఉండే సేవలు అందించడమే మా లక్ష్యం. మన్నిక, విశ్వాసం, సౌకర్యం, ఈ మూడింటికీ మా ఉత్పత్తులు నిదర్శనం. భారతీయుల జీవన విధానం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ మ్యాట్రెసెస్ రూపొందించాం అని తెలిపారు.

శాంసంగ్ 5జీ పుష్ గెలాక్సీ ఏ14 5జీ, ఏ23 5జీ ఆసక్తికరమైన అమ్మకాలు

నవతెలంగాణ-హైదరాబాద్

శాంసంగ్ తాజా 5జీ స్మార్ట్ ఫోన్స్ - గెలాక్సీ ఏ14 5జీ, గెలాక్సీ ఏ23 5జీ - శాంసంగ్ ప్రత్యేక, భాగస్వామ్య దుకాణాలు, శాం సంగ్.కమ్, ఇతర ఆన్లైన్ ప్లేయర్స్ అంతటా ఆసక్తి కరమైన ధరల వద్ద విక్రయించబడ్డాయి. పెట్టుకోగల ధర వద్ద. ప్రతిఒక్కరికి ప్రాప్యత ఉండే అద్భుతమైన సాంకేతి కతను తయారు చేస్తూ, ఇటీవలి గెలాక్సి ఇన్నోవేషన్స్ అండ్ 5జీ కనెక్టివిటీ పూర్తి ప్యాకేజీని గెలాక్సీ ఏ14 5జీ, ఏ23 5 అందిస్తున్నాయి. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా మొబైల్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ మాట్లాడుతూ... శాంసంగ్ 5జీ-మొదటి వ్యూహంలో భాగంగా గెలాక్సీ ఏ14 5జీ అండ్ ఏ23 5జీ దేశంలోనే ఎక్కువగా పంపిణీ చేయబడే 5జీ స్మార్ట్‌ఫోన్స్ అవుతాయన్నారు. భారతదేశాంలో 5జీ సాంకేతికతను అందిపుచ్చుకునే డ్రైవ్లో తమ 4జీ అండ్ 5జీ స్మార్ట్‌ఫోన్స్ కోసం కూడా అదే ఈఎంఐలను తాము నిర్ధారించుకుంటున్నామని తెలిపారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

- రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ
- కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-ధూల్‌పేట్



ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. జీహెచ్ఎంసీ ఫలక్నుమా సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ రాజేందర్రెడ్డి పర్యవేక్షణలో బహదూర్ పురా దేవి బాగ్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన బహదూర్ పుర ఎమ్మెల్యే మోసం ఖాన్, దేవి బాబు కార్పొరేటర్ సలీంతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం ఎలా కృషి చేయాలని మెడికల్ అధికారి డాక్టర్ అన్నపూర్ణకు సూచించారు. అనంతరం కిషన్బాగులోని కిషన్ బాగ్ పార్క్ కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి మెడికల్ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కిషన్‌బాగ్ కార్పొరేటర్ హుస్సేనీ పాషా, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మల్లీశ్వరీ, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డి, మెడికల్ అధికారి డాక్టర్ సన, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, యూసీడీ, శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో కూడిన ఆరోగ్య సేవలు అవసరం



నవతెలంగాణ-బంజారాహిల్స్

చదువుతో కూడిన ఆరోగ్య సేవలు ఎంతో అవసరమని నిమ్స్ డైరెక్టర్ భీరప్ప, అడిషనల్ కమిషనర్ ఏఆర్ శ్రీనివాసులు అన్నారు. పేదరికం కారణంగా విద్య, వైద్యానికి దూరంగా ఉంటున్న నిరుపేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్న హీల్ సంస్థ పంజాగుట్టలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ సోమవారం ద్వారకాపురి కాలనీలో ఏర్పాటు చేసిన సెంటరును వారు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. రూ.10కే పేద ధనిక అనే తేడా లేకుండా వైద్యులు రోగులకు సేవలు అందిస్తారని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్ తెలిపారు. గైనకాలజీ, పీడియాట్రిక్, డెర్మటాలజీ, ఫ్యామిలీ మెడిసిన్‌తో పాటు పది విభాగాలకు చెందిన వైద్యులు వచ్చే నెల 22వ తేదీ నుంచి సేవలు అందిస్తారన్నారు. ఇదే కార్యాలయంలో విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ సెంటర్ అందుబాటులో ఉంచినట్టు సంస్థ డైరెక్టర్ మణిమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గీతిక, సబితా దేవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంబీసీ జాతీయ అధ్యక్షులు, దూదేకుల జాతీయ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ అన్నారు. సోమవారం పురానాపూల్‌లోని అఫ్జల్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్య పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా రేపటి డాక్టర్‌లు, ఇంజినీర్లు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిపుణులు, ఉన్నత ఉద్యోగాలు పొందుతారని తెలిపారు. జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రసంగిస్తూ ప్రభుత్వం విద్య, వైద్యన్ని ఉచితంగా ప్రజలకు అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాల సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఎల్.పద్మజా కుమారి, తెలుగు పండితులు డాక్టర్. ఎస్.విజయ భాస్కర్, సి.హరిశంకర్, సి.శివశంకర్, అశోక్ బాబు, సుచరిత, కౌసర్ ఫాతిమా, బబిత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.మాధవికి నియామకపత్రం అందజేత

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్స్ కళాశాలా జంతుశాస్త్ర (జువాలజీ), నూతన హెడ్‌గా నియమితులైన ప్రొ.పసుల మాధవి సోమవారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్ చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరించి విభాగం ఆచార్యుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో నిజాం కళాశాల జంతుశాస్త్ర హెడ్‌గా, కళాశాల తొలి మహిలా కంట్రోలర్‌గా పని చేశారు. ఓయూ సైన్స్ కళాశాలాలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పని చేసి అతిచిన్న వయస్సులోనే విభాగం హెడ్‌గా బాధ్యతలు స్వీకరించారు. 22 ఏండ్లలోనే గ్రూప్ 2కు ఎంపికయ్యారు. 20 ఏండ్ల క్రితం ఇదే విభాగం నుండి గోల్డ్ మెడల్ అందుకుని నేడు హెడ్ కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, భర్త, కుటుంబం, గురువుల సహకారంతో ఈ స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. తనకు తల్లి తో సమానమైన, తన ఉన్నతికి కేరాఫ్ అయిన విభాగం తరగతుల నిర్వహణతో పాటు వర్క్‌షాప్స్ నిర్వహించనున్నట్టు, విద్యార్థుల ఉపాధికి బాటలు వేస్తూ వారి కలల సాకారం కోసం, అధ్యాపకులు, ఉద్యోగుల కృషితో ముందుకు సాగుతానని చెప్పారు. విద్యార్థులు పీజీకి కేవలం ఉద్యోగ రూపంలో కాకుండా ఈ పీజీని సరైన విధంగా అభ్యసిస్తే అనేక అవకాశాలు వస్తాయని సూచించారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొ.రెడ్యానాయక్, ప్రొ.జితేందర్ నాయక్, ప్రొ.రాజశేఖర్, డా.ఆమంచి నాగేశ్వరరావు, డా.పద్మజ, డా.సునీత, డా.చిత్ర, ఉద్యోగులు, పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట



పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని సోమసుందర్‌నగర్ లోని ఎల్లిపెద్ది సీతామహాలక్ష్మీ పార్కులో రూ.65 లక్షలతో చేపట్టనున్న పార్కు సుందరీకరణ, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా పార్కుల్లో సుందరీకరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నామనీ, అందులో భాగంగానే వివిధ రకాల మొక్కలు నాటడం, పార్కుల్లో వృద్ధులు, మహిళలు కూర్చునేందుకు బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం, టైల్స్ పెయింటింగ్ వేయడం, పార్కు ముందు భాగంలో ఆర్చ్ నిర్మాణం వంటి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎల్లిపెద్ది సీతామహాలక్ష్మీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, నిర్ణీత గడువులోగా పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకురావాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, స్థానిక నాయకులు మిరియాల శ్రీనివాస్, శివాజీ యాదవ్, రమేష్ నాయక్, మల్లేష్ యాదవ్, సుధాకర్, రాజేశ్వరి, నాగమణి, సత్య అన్నపూర్ణ, వనిత, సునంద, భార్గవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో అలీ కేఫ్ దగ్గర పాదయాత్ర నిర్వహించి ఈ సందర్భంగా విద్యుత్ సమస్య గురించి ప్రజలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని భావించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో మండి పడ్డారు. ఉన్నతాధికారులకు ఫోన్ చేసిన కిషన్ రెడ్డి.. సమస్యల పరిష్కారం కోసం తాము ప్రజల్లో తిరుగుతుంటే "మీరెక్కడ" అంటూ ప్రశ్నించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమాచారం ఇచ్చినా అధికారులు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. బస్తీల్లో వాటర్ పైప్ లైన్ కోసం తీసిన కాల్వలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అధికారులు కనీసం తమ విధులను కూడా సరిగా నిర్వర్తించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, పద్మా వెంకటరెడ్డి, అమృత, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.గౌతమ్ రావు, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, గంధమాల ఆనంద్ గౌడ్, యశ్వంత్, భిక్షపతి, కృష్ణ ముదిరాజ్, మనోజ్ యాదవ్, తిరుపతి గుప్తా, ఈశ్వర్ రావు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా పనులు పూర్తి : కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను దశలవారీగా పూర్తిచేస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని సోమయ్యనగర్ రోడ్ నెంబర్ 16లో సీసీ రోడ్డు, మంచి నీటి సమస్యపై సంబంధిత అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్డు పనులు, మంచినీటి సమస్య పనులు మొదలుపెడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు టి.యాదగిరి, స్థానిక నాయకులు దోపతి సంపత్ రెడ్డి, ఉదయ్, శాంతమ్మ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

దాసరి బస్తీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని దాసరి బస్తీలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను సోమవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి స్థానికులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ ఏఈ కవిత వర్క్ ఇన్స్‌పెక్టర్ రాములుతోపాటు నాయకులు, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం రూ.3.65 కోట్లతో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ సబియా గౌసోద్దీన్‌లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్లో సుమారు 98 శాతం పనులు పూర్తిచేశామన్నారు. అద్దాలాంటి రోడ్లతో అల్లాపూర్ డివిజన్ రూపురేఖలు మారాయన్నారు. ప్రజలకు కావాల్సిన మంచినీరు.. కమ్యూనిటీ హాల్స్, పార్కులు, ఇండోర్ స్టేడియంలు కూడా అల్లాపూర్ డివిజన్‌లో రూపుదిద్దుకుంటున్నాయన్నారు. డివిజన్‌ను తీర్చిదిద్దడంలో మంత్రి కేటీఆర్ సహకారం ఎంతో ఉందని, ఎప్పుడు నిధులు కొరత ఉన్నా వెంటనే సంప్రదిస్తే నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్నారు.



అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట



కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం ముడుచింతలపల్లి మండలం జగన్‌గూడ, నారాయణపూర్, ఉద్దేమర్రి గ్రామాలలో దాదాపుగా 60లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టబోయే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, అలాగే శామీర్‌పేట మండలం బాబాగుడలో సీసీ రోడ్డు పనులను కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళి గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, ఏఎంసి వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, అనురాధ రవీందర్ రెడ్డి, రామచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు రాజబొల్లారంలో పర్యటించనున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ :

మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో నేడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లుగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



గ్రామ పరిధిలో అంతర్గత భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లుగా తెలిపారు. కాబట్టి ఎంపీపీ, జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మెన్, మండల, గ్రామాల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎంపీటీసులు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కంటి వెలుగు సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే , కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ పార్క్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మూడవ రోజు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని, ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించి కంటి వెలుగు సెంటర్‌లో ఏమైనా సదుపాయాల లోపాలు ఉన్నాయా అని వైద్యులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. భగత్‌సింగ్ పార్క్‌లో ఏర్పాటు చేసిన టెంట్‌ను మార్చాలని సూచించారు. అలాగే నీటి సౌకర్యాన్ని పెంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం 150 మంది బస్తీవాసులు కంటి పరీక్షలకు హాజరుకాగా, వాటిలో 148 మందికి కంటి అద్దాలు ఇచ్చారు. మరో ఇద్దరికి సర్జరీ చేసుకోవాలని వైద్యులు సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

డిఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం నిత్యం పోరాడుతున్న డిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులను తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ అల్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ ఇండియా గెజిటెడ్ పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, సికింద్రాబాద్ ప్రిన్సిపల్ నర్సయ్యగౌడ్ అభినందించారు. తెలంగాణ సాంకేతిక విద్యాభవన్ (ఎస్బీ టీఈటీ) కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు తెలంగాణ పాలిటెక్నిక్ ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ మురళీధర్ గుప్తా, జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నేత, డిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్, జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకులు, టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మల్లికార్జున్‌రెడ్డి చేతుల మీదుగా డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నత విద్యకి ఎక్కువ నిధులు కేటాయించాలని, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పార్ట్ టైం బి.టెక్ అవకాశం కల్పించి సాంకేతిక విద్యకి ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అతి త్వరలో వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ కేంద్రంగా పాలిటెక్నిక్ విద్యార్థి గర్జన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వివేక్ పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ శివనాయక్, రాష్ట్ర ఐటీ కన్వీనర్ పూర్ణసాయి, మహిళా విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ చింతల అఖిల, రాష్ట్ర అధ్యక్షురాలు బోడ రేష్మరాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌనిక యాదవ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రమ్య పటేల్, డీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



డివిజన్ ప్రజల సహాయ సహకారాలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి ప్రారంభించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబు. వైస్ ప్రెసిడెంట్ సింగారం మల్లేష్ .బీసీ సెల్ ప్రెసి డెంట్ శ్రీనివాస్ సంక్షేమ సంఘం. ప్రెసిడెంట్ లక్ష్మణ్ గౌడ్, ఆర్రస్ మహేష్ మల్లారెడ్డి వ ం రి య్ ా ల మహేష్ శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్ రాంరెడ్డి, శివకుమార్ శెట్టి పాల్గొన్నారు.

భట్రాజు సంఘం నూతన కార్యవర్గ కమిటీ నియామకం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భట్రాజు సంఘం నూతన కార్యవర్గ సమావేశం సోమవారం ఉమామహేశ్వర ఆలయం హాల్ (సూరారం)లో జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, పరిశీలకులుగా ప్రధాన కార్యదర్శి లోలభట్టు కృష్ణంరాజులు వ్యవహరిస్తూ ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని వారు ప్రకటించారు. అధ్యక్షులుగా తంగెళ్ల రాధాకృష్ణ రాజు, ప్రధాన కార్యదర్శిగా సరికొండ పాపరాజు, ఉపాధ్యక్షులుగా సరికొండ శ్రీనివాస్ రాజు, వెంగల్‌రాజు శ్రీనివాసరాజు, వీణ వీరం రాజు, పూడుముడి రాఘవ రాజు, కోశాధికారిగా మహాశివ బట్టు గోపాల కృష్ణంరాజు, కార్యదర్శులుగా సరస్వతి అశోక్ రాజు, బాహాటం కృష్ణార్జునరాజు, ఏనుగదాటి పరమేశ్వరి, మొగసాటి సుధీర్‌కుమార్ రాజు, ప్రచార కార్యదర్శిగా కూరపాటి శ్రీరామ రాజు, మీడియా కార్యదర్శిగా భట్టు ప్రవీణ్ రాజు, కార్యవర్గ సభ్యులుగా వేమరాజు శేషంరాజు, దశరథ దురందర్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన రాధాకృష్ణ రాజు, సరికొండ పాపరాజులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో కుల సంఘాన్ని పటిష్ఠ పరుస్తూ రాజకీయంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నందుకు గాను తమ కృషిని గుర్తించి ఈ పదవులను కట్టబెట్టారన్నారు. భట్రాజు కులాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకత్వానికి, బంధువులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-బాలానగర్

ఓ స్క్రాప్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన సోమవారం తెల్లవారుజామున బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం చింతల్ పద్మానగర్ ఫేజ్ 1లోని ఓ స్క్రాప్ దుకాణంలో సోమవారం తెల్లవారుజామున దాదాపు 4గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే పక్కనున్న సెలూన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కు మంటలు వ్యాపించాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించడంతో, తక్షణమే స్పందించిన సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడంతో భారీ ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదానికి కారణమై ఉంటుందని అధికారులు, పోలీసులు అనుమానిస్తున్నారు.

LEGAL NOTICE
IN THE COURT OF THE HONOURABLE XI JUNIOR CIVIL JUDGE ::
At : Secunderabad
E.P. No. 386 Of 2021

Between
Sri. B. ANJANEYULU .... Decree Holder
AND
Sri. PERUKA RAJAMALLU .... Judgment Debtor

To, Sri. Peruka Rajamallu, S/o P. Maiasaiah, r/o H. No. 14-257, New Mirjalguda, Malkajgiri - 500 047.

Whereas the above mentioned Sri. B. Anjaneyulu, had made an application to the above mentioned Honourable Court for execution of Decree in O.S. No. 9 Of 2019 of the said Court and also made an application to the said Court under Order XXI read with Section 151 of The Civil Procedure Code. The said application was numbered as E.A. No. 301 Of 2021 in the above mentioned E.P.

You are hereby wanted to appear in the said Court in person or by an Advocate duly instructed, on the 30th day of January, 2023, at 10.30 A.M., to Show Cause against the said E.P. and E.A., failing which the said E.P. and the said E.A. will be heard and determined ex parte.

As per the orders dated 11/01/2023 of the said Honourable Court.

V.SRINIVASULU,
Counsel for the Decree-Holder

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD

OS No: 1647 OF 2020

Between:
ICICI BANK ....Plaintiff
AND
M VENU GOPAL ...Defendant

To,
M Venu Gopal
S/o M Nagamallu,
H.No-5-3,7-1-71,
Near China Bazar,
Sunrich Residency,
Dharam Karan Road,
Ameerpet, Hyderabad
....Defendant

Please take notice that the Plaintiff has filed the above case and the same is coming for your appearance on 10-02-2023. You are hereby directed to appear before the Court either in person or through an Advocate on 10-02-2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

IN THE COURT OF THE VII JUNIOR CIVEL JUDGE CITY CIVIL COURTS
O.S.No 4217 OF 2022

Between
Canara Bank, Pathergatty Branch, Hyderabad ....Plaintiff
And
M/s I.B. Apparels ...Defendant

To,
M/s I.B. Apparels, Represented By its Sole Proprietor Mr.Mohd Ilyas, S/o Mohd Idris, Aged 55 Years, Occ:Business, R/o 22-7-265A/B,47 48, Madina Towors, Pathorgatty Hyderabad.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Ra.14,39,465/- together with costs and future intereat. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 08th February, 2023, at 10.30 am In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

By Order of the Court/
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1,Plot No.2/P,Road No.4,SRL Colony,Kothapet,Hyderabad

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST., AT MALKAJGIRI
O.S.NO. 958 OF 2022

Between:
SMT. GUJJA RAJANI & ANOTHER ....PLAINTIFFS
AND
1. The Tahsildar, Keesara Mandal At Keesara, Medchal-Malkajgiri Dist..
2. All concerned .....DEFENDANTS

To
1. The Tahsildar, Keesara Mandal At Keesara, Medchal-Malkajgiri Dist.
2. All concerned ....DEFENDANTS

Please take notice that the Plaintiffs have filed the above case, to declare hem as legal heirs of Late GUJJA ASHOK RAO and issue Legal Heir certificate to them for the purpose of suit schedule property in the Name of Late GUJJA ASHOK RAO. Any person/s having any objections To the above claim they are directed to appear before the Hon'ble Court on 10-02-2023 at 10.30 a.m., for your appearance and filing

(BY ORDER OF THE COURT)
E.S. VARA PRASAD
Advocate
H. No.3-6-260/1, Himayathnagar
Hyderabad- 500 029
Cell: 9391319607

అక్రమ నిర్మాణాలపై సీపీఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేటలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అనేకచోట్ల ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ఉదాసీనత వల్లనే కబ్జాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో సర్వే నెంబర్ 90, 94లో స్థలాలలో కలెక్టర్ వద్ద నో అబ్జెక్షన్ లెటరు తెచ్చుకొని నిర్మాణాలు కొనసాగించారు. అదే అదునుగా కొంత మంది కబ్జాదారులు 90,94 పేరుతో సర్వే నెంబర్ 87,191లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, అనేకచోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా జరుగుతున్నాయని, ఇకనైనా పై అధికారులు ప్రభుత్వ భూములు కాపాడాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అశి యాదయ్య, కె.శివ కుమార్ పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో చీఫ్ ఎంటమాలాజిస్టు డాక్టర్ రాంబాబు పర్యటన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పర్యటించిన చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, డివిజన్ పరిధిలోని పరికి చెరువులో డ్రోన్ యంత్రం సాయంతో, దోమల మందును పిచకారి చేయించడంతోపాటు, ఎల్లమ్మబండ పీజేఆర్ కాలనీలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని సదర్శించడం, అలాగే హెల్త్ సిబ్బందిని కంటి వెలుగు కార్యక్రమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది ఇంటింటికీ దోమల మందును వేసే సిబ్బందిని తనిఖీ చేస్తూ, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎల్లమ్మ చెరువును సదర్శించి, ఎల్లమ్మ చెరువులో గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించినందుకు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలాజిస్టు లచ్చిరెడ్డి, ఏఈ ఉషారాణి, సూపర్‌వైజర్ డి.నరసింహులు, ఎంటమాలాజీ సిబ్బంది, కేటీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కమలాకర్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే రోజున అంబేద్కర్ ఫోటో పెట్టేలా చర్యలు తీసుకోవాలి

అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి/బాలానగర్

గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ ఫోటో జాతీయ జెండా ఆవిష్కరించే ప్రతి చోటా కచ్చితంగా పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం ఆయనను అవమానించడమే అవుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలలో కూడా ఆయన పట్ల వివక్షత చూపిస్తున్నారని, రాజ్యాంగ రచనకు, ఆమోద ప్రక్రియలకు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తుల ఫోటోలు పెట్టి అంబేద్కర్‌ను విస్మరించడం సరైంది కాదన్నారు. కావున ఇప్పటికైనా జాతీయ జెండా ఎగురవేసే ప్రతి దగ్గర అంబేద్కర్ ఫోటో ఉంచే విధంగా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయాలని అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం మేడ్చల్ జిల్లా ఇంచార్జి చేగూరి మహేందర్, నాయకులు మోడ్కే భీమ్, కాంబ్లే శంకర్, కాంబ్లే భాస్కర్, లవాడే శంభాజీ తదితరులు పాల్గొన్నారు.



జననం తప్ప మరణం లేని ఘనసీయులు సుభాష్ చంద్రబోస్

కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జనతానగర్ యుపిహెచ్ సెంటర్ వద్ద నేతాజీ విగ్రహానికి మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన మహనీయులు, జననం తప్ప మరణం లేని గణనీయులు యువతకి స్ఫూర్తి ప్రాయులు, బ్రిటిషర్లను వణికించిన వీరుడు, అజాద్ హిందూ ఫౌజ్ పేరుతో అనేక మంది దేశ స్వతంత్రం కోసం తీర్చిదిద్ది, సైనికులుగా తయారు చేసిన గొప్ప వ్యక్తి అని, సుభాష్ చంద్రబోస్ గురించి ఎంత చెప్పినా తక్కువే అని, వారిలాంటి అనేక మంది పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని, వారి ఆశయాలను పాటిస్తూ ముందుకు తీసికెళ్లిన నాడే వారికి నిజమైన ఘన నివాళులు అర్పించిన వారం అవుతామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు డాకయ్య, యాదయ్య, దేవదానం, పొలాకి కిషోర్, రమేష్ నాయర్, శోభారాజన్, ఎర్ర స్వామి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఇ.సాయి, డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మాణిక్, యోగేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD

OS No: 1021 OF 2019

Between:
ICICI BANK ....Plaintiff
AND
Goli Venkateswarlu ...Defendant

To,
Goli Venkateswarlu
S/o Nagabushanam Goli
Age Major,
Occ: Private Employee
H.No.7-30 Ambendkar Nagar,
Kalluru, Khammam -507003
Pin No.507209.
....Defendant

Please take notice that the Plaintiff has filed the above case and the same is coming for your appearance on 10-02-2023. You are hereby directed to appear before the Court either in person or through an Advocate on 10-02-2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

PUBLIC NOTICE

The general public are hereby informed that YASMEEN BEGUM W/o Mr. MOHAMMED ATIQ Aged about 33 Years Occ:- HOUSEWIFE, R/o H-No:- 8-14--143/1711, NOOR COLONY SHASTRIPURAM RAJENDRA NAGAR, RANGA REDDY-52 has approached M/s Shriram Finance Ltd, Attapur Branch Hyderabad for depositing his title deeds by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today,failing which the loan amount will be sanctioned to YASMEEN BEGUM w/o Mr.MOHAMMED ATIQ and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY-A

All that House bearing No. 8-15-16/156/1/A, admeasuring 533 04 Sqyds or 445.67 Square Meters. Situated at SHASTRIPURAM MAILARDEVPALLY, RAJENDRA NAGAR,RR, and bounded by. North: Neighbours House. South:50' 0"WIDE ROAD.East:PLOT NO 155/1. West : PLOT NO.157/2

SCHEDULE OF THE PROPERTY -B

All that House FLOAT No.103, (MUNICIPAL NO 8-15-16/156/1/A/103), ON FIRST LIOOR OF "AYESHA RESIDENCY BUILT-UP AREA OF 1200.00 Sq.FEET (including common area and car parking) ALONG WITH UNDIVIDED SHARE OF LAND ADMEASURING 22.00 SQUARE YARDS (OUT OF TOTAL LAND AREA OF 533.04 SQUARE YARDS) ON HOUSE NO.8-15-16/156/1/A,PLOT NO 156/1&156/2,IN SURVEY NO 134/20, Situated at SHASTRIPURAM COLONY MAILARDEVPALLY, RAJENDRA NAGAR, RR, and bounded by.North:OPEN TO SKY., South:FLOT NO.102,East:FLAT NO.104&CORRIDOR,West: OPEN TO SKY.

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
Mob:-9849091266
Residency,
Basheerbagh, Hyderabad 29.
C-701Skyline & Sterling

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 917 OF 2022

BETWEEN:
1) Smt Chinnam Lakshmi w/o Late Chinnam Sree Ramulu, aged about 77 year, Occ: Housewife,
2) Thatavarthi Chandrakala w/o Thatavarthi Leela Krishna Rao D/o Late Chinnam Sree Ramulu aged about 46 year, Occ: Housewife,
Both Plaintiff No.1 & 2 are residents of :- R/o- H.NO. 25-7-32A, Nagam Vari Veedhi, Gandhinagaram, Setannapeta, Vijayawada (Urban), Krishna District, Andhra Pradesh – 520003.
3) Parise Deepthi Kumari w/o Venkata Koteshwara rao,D/o Late Chinnam Sree Ramulu aged about 39 years, Occ: House wife,R/o – H.No. 11-97, Cheemalapadu, Krishna district, Andhra Pradesh – 521227. ....Plaintiffs
AND
1.The Tahsildar, Abdullapurmet Mandal
2. All concerned .....DEFENDANTS

To,
All concerned

Take notice that the above named plaintiffs have instituted the above suit against you for Declaration to declare the plaintiffs are only surviving legal heirs of Chinnam Sree Ramulu who died intestate on 06.07.2009 and consequently to declare the plaintiffs as the Legal Heirs to the deceased i.e open plots bearing no. 587 admeasuring 194 Sq.Yds or 162.20 Sq.Mtrs, in survey no.'s 18,19,20, 21,22, 25,2628,29,46,47,48,52,53 situated at Guntapally Village, presently Abdulla purmet Mandal (Erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District, under S.R.O. Peddamberpet under a Registered Sale Deed vide No.7008/2004 dated 25.06.2004, covered by the following boundaries:NORTH : PLOT NO.588 SOUTH : PLOT NO.586, EAST : PLOT NO.596, WEST : 33 FEET WIDE ROAD

You are hereby summoned to appear before this Hon'ble Court in person or through agent or pleader on 01.02.2023 at 10:30 AM. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

// By the Order of the Court //
Sd/-
SRI RAKESH KUMAR JONNADA
Advocate
R/o # 4-13, Balapur Village & Mandal, Post Keshavagiri, R.R.Distrcit, T.S. – 05.
Mobile No. 9032123131




విచారణ కమిటీ చీఫ్ మేరీకోమ్

భారత రెజ్లింగ్ సమాఖ్య పర్యవేక్షణ బాధ్యతలు సైతం

న్యూఢిల్లీ : భారత క్రీడా రంగంలో పెను సంచలనం సృష్టించిన రెజ్లర్ల ఆందోళన వ్యవహారంలో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై విచారణ కమిటీకి భారత బాక్సింగ్ దిగ్గజం, మాజీ ఎంపీ ఎంసీ మేరీకోమ్ సారథ్యం వహించనున్నారు. భారత రెజ్లింగ్ సమాఖ్య పనితీరు, అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలను ఈ కమిటీ విచారణ చేయనుంది. విచారణ సందర్భంగా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సహా ఆఫీస్ బేరర్లు అందరూ తాత్కాలికంగా పదవి నుంచి తప్పించబడ్డారు. ఈ కమిటీ విచారణ నివేదికను నాలుగు వారాల్లో క్రీడామంత్రిత్వ శాఖకు అందజేయనుంది. విచారణ, పర్యవేక్షణ కమిటీకి ఎంసీ మేరీకోమ్ చైర్‌పర్సన్‌గా ఉండనుండగా, ఒలింపిక్ మెడలిస్ట్ యోగేశ్వర్ దత్, మాజీ షట్లర్, మిషన్ ఒలింపిక్ సెల్ కమిటీ సభ్యులు త్రిప్తి ముర్గుండె, టాప్స్ మాజీ సీఈవో రాజగోపాలన్, సాయ్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాధిక శ్రీమాన్ విచారణ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

లైంగిక వేధింపులు, ఆర్థిక అవకతవకలు సహా పలు అంశాలపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపర చర్యలు తీసుకోవాలంటూ భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగల్, సాక్షి మాలిక్, అన్షు మాలిక్, రవి దహియా, బజరంగ్ పూనియా, దీపక్ పూనియా సహా రెజ్లింగ్ క్రీడాకారులు మూడు రోజుల పాటు న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే.

రెజ్లర్ల మూడు రోజు ఆందోళనకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను డబ్ల్యూఎఫ్ఐ బాధ్యతల నుంచి తప్పించి ఆరోపణలపై విచారణకు ఆరుగురు సభ్యులతో కూడిన విచారణ, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసింది. డబ్ల్యూఎఫ్ఐ విచారణకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సైతం విచారణ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



రేసులో ఐపీఎల్ ఫ్రాంచైజీలు

● మహిళల ఐపీఎల్ ఫ్రాంచైజీల వేలం



ముంబయి : మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఐపీఎల్) ఫ్రాంచైజీలను దక్కించుకునే రేసులో ఐపీఎల్ ఫ్రాంఛైజీలు ముందంజలో నిలిచాయి!. 2023 మహిళల ఐపీఎల్ సీజన్‌కు బీసీసీఐ రంగం సిద్ధం చేస్తుండగా.. ఫ్రాంచైజీల వేలానికి జనవరి 23 నుంచి అసలు ప్రక్రియ మొదలైంది. సోమవారం రోజు ఐటీటీ కొనుగోలు చేసిన సంస్థలు టెక్నికల్ బిడ్లు దాఖలు చేశాయి. బుధవారం (జనవరి 25) ఫైనాన్షియల్ బిడ్లను ప్రకటించనున్నారు. గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం సీవీసీ క్యాపిటల్స్ అనుభవం దృష్ట్యా మహిళల ఐపీఎల్‌కు టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను వేర్వేరు రోజుల్లో నిర్వహిస్తున్నారు.

మహిళల ఐపీఎల్‌లో ఐదు ఫ్రాంచైజీల కోసం గట్టి పోటీ కనిపిస్తోంది. ఐపీఎల్ జట్లు ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, కోల్‌కత నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిల్స్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ యాజమాన్యాలు మహిళల ఐపీఎల్ జట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇవి కాకుండా.. శ్రీరామ్ గ్రూప్, నీలగిరి గ్రూప్, ఏడబ్ల్యూ కొటారి గ్రూప్, ఏపీఎల్ అపోలో, హల్దిరామ్, చెట్టినాడ్ సిమెంట్, జెకె సిమెంట్, కాప్రి గ్లోబల్, ది నామన్ గ్రూప్, ఉదయ్ కొటక్ గ్రూపులు మహిళల ఐపీఎల్ ఫ్రాంచైజీలను కొనుగోలు చేసేందుకు వేలంలో పోటీపడనున్నాయి. చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్ వంటి మెగా ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆశ్చర్యకంగా మహిళల ఐపీఎల్‌కు దూరంగా ఉన్నాయి.

ఇక్కడైనా మెరుస్తారా?

బరిలో లక్ష్యసేన్, సైనా నెహ్వాల్
నేటి నుంచి ఇండోనేసియా ఓపెన్



జకర్తా : కొత్త ఏడాదిని భారత షట్లర్లు నిరాశగా మొదలెట్టారు. ఇండియా ఓపెన్‌లో భారత టైటిల్ వేటకు క్వార్టర్‌ఫైనల్స్‌కు ముందే తెరపడింది. సింధు, సైనా, లక్ష్యసేన్, శ్రీకాంత్‌లు నిరాశపరిచారు. పి.వి సింధు ఈ వారం విశ్రాంతి తీసుకోగా.. సాత్విక్, చిరాగ్ జోడీ గాయం బారిన పడ్డారు. లక్ష్యసేన్, సైనా నెహ్వాల్ సహా యువ షట్లర్లు అందరూ ఇండోనేషియా ఓపెన్ బరిలో నిలిచారు. మంగళవారం నుంచి ఇండోనేషియా ఓపెన్ ఆరంభం కానుండగా, భారత షట్లర్లకు కాస్త కఠిన డ్రా ఎదురైంది. మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్ తొలి రౌండ్లో జపాన్ షట్లర్ కొడాయ్ నరోకతో తలపడనున్నాడు. మలేషియా ఓపెన్ ఫైనల్స్‌కు చేరిన కొడాయ్ ప్రస్తుతం సంచలన ఫామ్‌లో ఉన్నాడు. ఎనిమిదో సీడ్ హెచ్.ఎస్ ప్రణయ్ ఆరంభ మ్యాచ్‌లో జపాన్ షట్లర్ కెంటా సునేమియాతో పోటీపడనున్నాడు. మలేషియా ఓపెన్ క్వార్టర్స్‌కు చేరిన ప్రణయ్ మరోసారి మెరుపు ప్రదర్శనపై కన్నేశాడు. మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ అగ్ర షట్లర్ విక్టర్ అక్సెల్సెన్‌తో ఢీకొట్టనున్నాడు. మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ మంచి ప్రదర్శన ఆశిస్తోంది. ఇండియా ఓపెన్‌లో ఆకట్టుకున్న సైనా.. జకర్తాలో తొలి మ్యాచ్‌లో చైనీస్ తైపీ షట్లర్‌తో ఆడనుంది. ఇండోనేషియా స్టార్ రచనోక్ ఇంటనాన్‌తో యువ షట్లర్ మాళవిక బాన్సోద్ అమీతుమీ తేల్చుకోనుంది.



క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..

● కివీస్‌తో భారత్ మూడో వన్డే నేడు
● ఊరట విజయం వేటలో న్యూజిలాండ్

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

స్వదేశీ సీజన్‌లో టీమ్ ఇండియా వరుసగా రెండో క్లీన్‌స్వీప్‌పై కన్నేసింది. శ్రీలంకను 3-0తో చిత్తు చేసిన భారత్.. తాజాగా న్యూజిలాండ్‌పై 3-0 సిరీస్ విజయం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లో గిల్ ద్వి శతక గర్జన, రాయ్‌పూర్‌లో షమి విజృంభణతో సిరీస్ సొంతం చేసుకున్న భారత్ నేడు ఇండోర్‌లో ఇరగదీసేందుకు సిద్ధమవుతోంది. కివీస్ ఊరట విజయం వేటలో ఉండగా, భారత్ క్లీన్‌స్వీప్‌పై కన్నేసింది. భారత్, న్యూజిలాండ్ చివరి వన్డే పోరు నేడు.

నవతెలంగాణ-ఇండోర్

సొంతగడ్డపై టీమ్ ఇండియా జైత్ర యాత్రలో మరో క్లీన్‌స్వీప్ ఎదురుచూస్తోంది. 2009 నుంచి స్వదేశంలో ద్వైపాక్షిక వన్డేల్లో టీమ్ ఇండియాకు తిరుగులేని రికార్డుంది. 27 సిరీస్‌ల్లో ఏకంగా 23 సిరీస్‌లను గెల్చుకున్న భారత్.. 72 ద్వైపాక్షిక వన్డేల్లో గెలుపొందింది, కేవలం 28 వన్డేల్లోనే ప్రత్యర్థికి తలొగ్గింది. ఇటీవల శ్రీలంకపై 3-0తో వన్డే సిరీస్ సాధించిన భారత్.. వరుసగా రెండో క్లీన్‌స్వీప్ కోసం ఉవ్విళ్లూరుతోంది. 2-0తో వన్డే సిరీస్ ఇప్పటికే భారత్ సొంత కాగా.. నామమాత్రపు చివరి వన్డేలో నేడు భారత్, న్యూజిలాండ్ మరో థ్రిల్లర్‌కు సిద్ధమయ్యాయి. భారత్ క్లీన్‌స్వీప్ చేస్తుందా? న్యూజిలాండ్ ఊరట విజయం సాధిస్తుందా? చూడాలి.

జోరుమీదున్న భారత్ : ఐసీసీ నం.1 వన్డే జట్టు న్యూజిలాండ్‌తో భారత్ ఉత్కంఠ మ్యాచ్‌లను అంచనా వేసింది. అందుకు తగినట్టుగానే హైదరాబాద్‌లో హోరాహోరీ కనిపించింది. కానీ రాయ్‌పూర్‌లో భారత్ ఏకపక్ష విజయం నమోదు చేసి కివీస్ ఆటగాళ్ల ఆత్మవిశ్వాసంపై దెబ్బకొట్టింది. హైదరాబాద్‌లో నిరాశపరిచిన బౌలర్లు.. రాయ్‌పూర్‌లో కండ్లుచెదిరే ప్రదర్శన చేశారు. కొంతకాలంగా పేలవంగా రాణిస్తున్న సీనియర్ పేసర్ మహ్మద్ షమి.. రెండో వన్డేలో అసమానంగా మెరిశాడు. హార్దిక్ పాండ్య, శార్దుల్ ఠాకూర్‌లకు తోడు వాషింగ్టన్ సుందర్ సైతం రాణించాడు. పరిపూర్ణ బౌలింగ్ విజయం సాధించిన భారత్.. నామమాత్రపు మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇస్తుందా? ఆసక్తికరం. కె.ఎస్ భరత్, రజత్ పటీదార్ చాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో ప్రయోగాలకు వెళ్లకుండా ప్రథమ ప్రాధాన్య జట్టుతోనే ఆడేందుకు రోహిత్ సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. బౌలింగ్ విభాగంలో అంతా సర్దుకున్నప్పటికీ.. బ్యాట్‌తో భారత్ పూర్తి స్థాయిలో మెరవాల్సి ఉంది. విరాట్ కోహ్లి రెండు వన్డేల్లో నిరాశపరిచాడు. శ్రీలంకపై రెండు శతకాలు బాదిన కోహ్లి.. ఇండోర్‌లో మెగా ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. కెప్టెన్ రోహిత్ శర్మ రాయ్‌పూర్‌లో మెరిసినా వికెట్ కాపాడుకోలేదు. శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అతడిని ఆపేందుకు న్యూజిలాండ్ దగ్గర ఎటువంటి ప్రణాళికలు ఉన్నట్టు కనిపించటం లేదు. సూర్యకుమార్ యాదవ్ వన్డే ఫార్మాట్‌లో తన మార్క్ చూపించాలని ఆరాటపడుతున్నాడు. ఇషాన్ కిషన్ ద్వి శతకం తర్వాత గుర్తుంచుకోదగిన ఇన్నింగ్స్ ఆడలేదు.



నేడు ఇండోర్‌లో సూర్య, కిషన్, రోహిత్ మెరవాలని భారత్ ఆశిస్తోంది.

ఊరట వేట : అగ్రజట్టుగా భారత్‌కు వచ్చిన న్యూజిలాండ్.. విలియమ్సన్, సౌథీ, బౌల్ట్ సేవలు కోల్పోయి అండర్‌డాగ్‌గానే సిరీస్‌ను ఆరంభించింది. కీలక ఆటగాళ్లు దూరం కావటం ఆ జట్టుపై ప్రతికూల ప్రభావం చూపించింది. అటు బంతితో, ఇటు బ్యాట్‌తో కివీస్‌కు నాయకత్వం వహించే ఆటగాళ్లు కరువయ్యారు. టాప్ ఆర్డర్ రెండు వన్డేల్లోనూ చేతులెత్తేయగా.. బౌలర్లు సైతం రెండు మ్యాచుల్లో అంచనాలను అందుకోలేదు. కెప్టెన్ టామ్ లేథమ్, బ్రాస్‌వెల్, శాంట్నర్ మినహా బ్యాట్‌తో మరొకరు రాణించలేదు. నేడు చివరి మ్యాచ్‌లోనైనా టాప్ ఆర్డర్ నుంచి పరుగులు వస్తాయా?. గతంలో భారత్ పేస్, స్పిన్‌తో ఇరకాటంలో పడేసిన న్యూజిలాండ్.. ఈ పర్యటనలో తేలిపోయింది. 2016, 2017 వన్డే సిరీస్‌లు నిర్ణయాత్మక మ్యాచ్‌కు వెళ్లగా.. ఈసారి భారత్ ఆధిపత్యంతో ఏకపక్షంగా సాగింది. టీ20 సిరీస్‌కు ముందు ఊరట విజయంతో విలువైన ఆత్మవిశ్వాసం సాధిస్తారేమో చూడాలి.

పిచ్, వాతావరణం : ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం భారత్‌కు కంచుకోట. ఇక్కడ జరిగిన 10 మ్యాచుల్లో (అన్ని ఫార్మాట్లు) భారత్ ఏకంగా 9 మ్యాచుల్లో విజయం సాధించింది. ఇక్కడ ఆడిన ఐదు వన్డేల్లో భారత్ ఓటమెరుగదు. లక్ష్యాన్ని ఛేదించినా, లక్ష్యాన్ని నిర్దేశించినా హోల్కర్ స్టేడియంలో భారత్‌కు తిరుగు లేదు. మంగళవారం వన్డేకు బ్యాట్‌కు, బంతికి సరసమైన పోటీ ఇచ్చే పిచ్‌ను సిద్ధం చేశారు. ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, శార్దుల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్.

న్యూజిలాండ్ : ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (కెప్టెన్, వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్, ఇశ్ సోధి, డౌగ్ బ్రాస్‌వెల్, లాకీ ఫెర్గుసన్.

రంజీ పోరుకు జడేజా

● నేడు తమళనాడుతో సౌరాష్ట్ర ఢీ

నవతెలంగాణ, హైదరాబాద్



భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా దేశవాళీ సర్క్యూట్‌లో సందడి చేయనున్నాడు. లిగమెంట్ గాయంతో సుమారు ఐదు నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రవీంద్ర జడేజా.. రానున్న భారత్, ఆస్ట్రేలియా బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌కు సన్నద్ధమవుతున్నాడు. మ్యాచ్ ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు రంజీ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధమయ్యాడు. రంజీ ట్రోఫీ చివరి రౌండ్‌లో నేటి నుంచి సౌరాష్ట్ర, తమిళనాడు తలపడనున్నాయి. ఎలైట్ గ్రూప్-బి నుంచి సౌరాష్ట్ర ఇప్పటికే క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించింది. అయినా, నాకౌట్ దశకు ముందు తమిళనాడుతో పరిపూర్ణ ప్రదర్శనపై ఆ జట్టు కన్నేసింది. రవీంద్ర జడేజా రాకతో ఈ మ్యాచ్‌పై ఆసక్తి రెట్టింపు అయ్యింది. కెప్టెన్ ఉనద్కత్, చతేశ్వర్ పుజారా తమిళనాడుతో మ్యాచ్‌కు అందుబాటులో లేరు. తమిళనాడుతో మ్యాచ్‌కు ముందు చెన్నైలోని ఎం.ఏ చిదంబరం స్టేడియంలో జడేజా కఠోర సాధన చేశాడు. 'మళ్లీ మైదానంలో అడుగుపెట్టడం బాగుంది. రంజీ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. జట్టుగా, వ్యక్తిగతంగా ఈ మ్యాచ్ బాగుంటుందని ఆశిస్తున్నాను. గాయంతో ఐదు నెలలు ఆటకు దూరమయ్యాను. 100 శాతం మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించటమే నా తొలి ప్రాధాన్యత. ఫిట్‌నెస్ పరంగా ఆ స్థాయికి చేరుకుంటే ఆ తర్వాత నైపుణ్యంపై దృష్టి పెట్టవచ్చు. ఎన్‌సీఏలో 20 రోజులు ఉన్నాను. బ్యాటింగ్, బౌలింగ్ సౌకర్యవంతంగా చేస్తున్నాను. కానీ మ్యాచ్ పరిస్థితులు పూర్తి భిన్నం. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ముందు ఓ మ్యాచ్ అనుభవం అవసరం అనిపించింది. అందుకే రంజీ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధమయ్యాను' అని రవీంద్ర జడేజా తెలిపాడు.



హైదరాబాద్, ఢిల్లీ పోరు : రంజీ ట్రోఫీలో సీజన్ చివరి మ్యాచ్‌కు హైదరాబాద్ రంగం సిద్ధం చేసుకుంది. ఎలైట్ గ్రూప్-బిలో అయిదు పరాజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచిన హైదరాబాద్ నేడు ఉప్పల్ స్టేడియం వేదికగా ఢిల్లీతో ఢీకొట్టనుంది. ఈ సీజన్‌లో హైదరాబాద్, ఢిల్లీ ప్రదర్శన ఒకే తరహాలో సాగింది. రెండు జట్ల సెలక్షన్ ప్రక్రియ వివాదాస్పదంగా మారింది. చెత్త ప్రదర్శనలో పోటీపడుతున్న హైదరాబాద్, ఢిల్లీ నేడు ముఖాముఖికి సై అంటున్నాయి. సీజన్ చివరి మ్యాచ్‌లోనైనా మెరుగైన ప్రదర్శన చేసేందుకు హైదరాబాద్ పోరాట స్ఫూర్తి చూపిస్తుందేమో చూడాలి

ప్రేక్షకులకు కిక్ ఇచ్చే హంట్



భరత్, శ్రీకాంత్, సుధీర్‌బాబు

సుధీర్ బాబు కథానాయకుడిగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా 'హంట్'. శ్రీకాంత్, 'ప్రేమిస్తే' ఫేమ్ భరత్ ప్రధాన పాత్రల్లో నటించారు.

ఈ చిత్రానికి మహేష్ దర్శకత్వం వహించారు. రిపబ్లిక్ డే కానుకగా ఈనెల 26న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా సోమవారం జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ, 'కృష్ణ గారు మనల్ని వదిలి వెళ్ళిన తర్వాత విడుదల అవుతున్న నా తొలి సినిమా 'హంట్'. నా ప్రతి సినిమా మార్నింగ్ షో తర్వాత ఆయన నుంచి నాకు ఒక ఫోన్ కాల్ వచ్చేది. ఇప్పుడు నేను అది మిస్ అవుతా. ఇన్నేళ్ళ నా సక్సెస్‌ఫుల్ ప్రయాణం మావయ్యకి అంకితం. ఈ సినిమాలో కొత్త పాయింట్ ఉంది. నిజాయితీగా చెప్పాలంటే ఏ హీరో అటెంప్ట్ కూడా చేయడు. వందల మంది సినిమా చూశారు. అందరికీ నచ్చింది. అర్జున్ ఎ, అర్జున్ బి... సినిమాలో నా క్యారెక్టర్ రెండు షేడ్స్‌లో ఉంటుంది. స్టంట్స్ విషయంలో నేను రిస్క్ చేశానని అందరూ అంటున్నారు. నా కంటే ముందు ఆనంద ప్రసాద్ రిస్క్ చేశారు. శ్రీకాంత్ అన్నయ్య మంచి వ్యక్తి. భరత్ ఫెంటాస్టిక్ యాక్టర్. దర్శకుడు మహేష్ సెట్‌లో మంచి వాతావరణం క్రియేట్ చేశాడు. ఇంతకు ముందు తెలుగులో ఎవరూ చేయని సినిమా 'హంట్'. సినిమా చూశాక స్పాయిలర్స్ ఇవ్వొద్దు. ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తే విన్నింగ్ ఛాన్సులు ఎక్కువని నా ఫీలింగ్' అని తెలిపారు.

> టీజర్, ట్రైలర్ చూసి ప్రేక్షకులు అప్రిషియేట్ చేస్తున్నారు. అందులో ఎక్కువ షేర్ మా హీరో సుధీర్ బాబుకు వెళుతుంది. ఇప్పటి వరకు చూసిన సుధీర్ బాబు కంటే బెస్ట్ సుధీర్ బాబును ఈ సినిమాలో చూస్తారు. శ్రీకాంత్‌తో పని చేయడం ఒక గౌరవం. భరత్ బాగా నటించారు. జిబ్రాన్ నేపథ్య సంగీతం సూపర్. ప్రేక్షకుల మీద మా 'హంట్' స్ట్రాంగ్ ఇంపాక్ట్ చూపిస్తుంది. యాక్షన్ సీక్వెన్సులు మాత్రమే కాదు... స్ట్రాంగ్ ఎమోషనల్ కంటెంట్ ఉంది. సుధీర్ బాబు ఫ్యాన్స్ అందరికీ ఇదొక ట్రీట్. 'విక్రమ్' సినిమాకు, మా 'హంట్'కు సంబంధం లేదు. ట్రైలర్ చూసి కథ ఊహించినా, థియేటర్లకు వచ్చిన మీకు కిక్ ఇస్తుంది. సినిమా బ్లాక్ బస్టర్.
> **- దర్శకుడు మహేష్**

'ఈ నెల 26న మా సంస్థలో నిర్మించిన 'హంట్'ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాం. ఇంగ్లీష్ టైటిల్‌తో వస్తున్న తెలుగు చిత్రమిది' అని నిర్మాత వి. ఆనంద ప్రసాద్ చెప్పారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, 'నేను 'హంట్' చేయడానికి కారణం భవ్య క్రియేషన్స్, సుధీర్ బాబు. దర్శకుడు మహేష్ క్లారిటీతో తీశాడు. సినిమాలో నాది పాజిటివ్ క్యారెక్టరా? నెగిటివ్ క్యారెక్టరా? అనేది సస్పెన్స్. నేను 'హంట్' చూశా. పెద్ద హిట్ అవుతుంది' అని తెలిపారు. 'సినిమా చూసిన తర్వాత నేను చాలా ఎగ్జైట్ అయ్యాను. ఈ 'హంట్'తో తెలుగులోకి మళ్ళీ రావాలని తీసుకున్న నిర్ణయం సరైనదని అనిపించింది. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి థ్రిల్లర్ ఇది' అని 'ప్రేమిస్తే' ఫేమ్ భరత్ చెప్పారు.

త్వరలో తెలుగులోనూ వేద




శివ రాజ్‌కుమార్

కన్నడ చలనచిత్ర పరిశ్రమలో శివ రాజ్‌కుమార్ ఒక ఐకానిక్ హీరో. ఆయన తాజాగా నటించిన చిత్రం 'వేద'. ఈ సినిమా ఆయనకు చాలా ప్రత్యేకమైన చిత్రం. ఆయన కెరీర్‌లో 125 చిత్రాల మైలురాయిగానే కాకుండా, ఆయన భార్య గీతా శివ రాజ్‌కుమార్ నేతృత్వం వహిస్తున్న సొంత నిర్మాణ సంస్థ గీతా పిక్చర్స్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడా కావడం విశేషం.

ఇటీవలే కన్నడలో విడుదలై సంచలనం సృష్టించిన ఈ సినిమా త్వరలో తెలుగులో రిలీజ్‌కు సిద్ధమవుతుంది. కంచి కామాక్షి కలకత్తా కాళీ క్రియేషన్స్ ద్వారా ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించింది చిత్ర బృందం. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా చిత్రం కన్నడలో డిసెంబర్ 23న విడుదలైంది. శివన్న, ఘనవి లక్ష్మణ్, అదితి సాగర్, శ్వేత చంగప్ప, ఉమాశ్రీ తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకత్వం :హర్ష, నిర్మాత : గీతాశివరాజ్‌కుమార్, సినిమాటోగ్రఫీ : స్వామి జె గౌడ్, ఎడిటర్: దీపు ఎస్ కుమార్, సంగీతం: అర్జున్‌జన్య.

నవచిత్రం

శైలేష్ కొలనుతో వెంకీ సినిమా



వెంకటేష్

వెంకటేష్ కథానాయకుడిగా నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మించనున్న హై-బడ్జెట్ చిత్రం కోసం 'హిట్' ఫ్రాంచైజ్‌తో వరుస విజయాల్ని అందించిన దర్శకుడు శైలేష్ కొలనుతో చేతులు కలపనున్నారు.వెంకటేష్ నటించనున్న 75వ చిత్రమిది. 'శ్యామ్ సింగరాయ్' నిర్మాణంతో విజయవంతంగా అడుగుపెట్టిన నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఈ సినిమా ప్రొడక్షన్ నెం2గా రాబోతుంది. వెంకటేష్ కెరీర్‌లో ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కానుంది. ప్రీ లుక్ పోస్టర్‌లో వెంకటేష్ చేతిలో ఏదో పట్టుకున్న సిల్హౌట్ ఇమేజ్ కనిపిస్తుంది. అది గన్ కాదు.. మరి అదేంటో అనే విషయం ఈ నెల 25న తెలియనుందని మేకర్స్ ప్రకటించారు.

అజాత శత్రువు సూర్యనారాయణ



దామోదర ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ , ప్రసన్నకుమార్, సి.కళ్యాణ్

సూపర్ స్టార్ కృష్ణ, రెబల్ స్టార్ కృష్ణంరాజు, కైకాల సత్య నారాయణ, చలపతి రావు వంటి ప్రముఖులను కోల్పోయిన తెలుగు చిత్ర సీమ తాజాగా మరో ప్రముఖ నిర్మాత ఎ.సూర్యనారాయణని కోల్పోయింది. ఆయన సంతాప సభను ఫిల్మ్ ఛాంబర్‌లో నిర్మాతల మండలి, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సంతాప సభలో నిర్మాతలు సి.కళ్యాణ్, కె.ఎస్.రామారావు, ప్రసన్న కుమార్‌తో పాటు దామోదర్ ప్రసాద్, భరద్వాజ తమ్మారెడ్డి, నిర్మాత నహీం, శివ రామకృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్మాత సి. కళ్యాణ్ మాట్లాడుతూ,'సూర్య నారాయణ గారితో నాకు ఉన్న బంధం 30 ఏళ్లు. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నాను అని అంటే అది ఆయన పెట్టిన భిక్షే. ఇండస్ట్రీలో ఆయన అజాత శత్రువు' అని తెలిపారు. 'ఎన్టీఆర్‌తో చేసిన 'అడవి రాముడు' తెలుగు ఇండస్ట్రీకే అతి ముఖ్యమైన సినిమా. అలాంటి సినిమాను సూర్య నారాయణ నిర్మించారు' అని మరోనిర్మాత కె.ఎస్ రామారావు చెప్పారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ,'ఫిల్మ్ ఛాంబర్‌కి ఉన్న ప్రతి ఇటుకలో సూర్య నారాయణ భాగస్వామ్యం ఉంది. ఇండస్ట్రీకి ఇంకా ఏం చేయాలి.. అంటూ నిత్యం ఆలోచించే వ్యక్తి ఆయన' అని తెలిపారు.



వరలక్ష్మీ శరత్‌కుమార్, తమన్, రవిశంకర్, బాలకృష్ణ, గోపీచంద్ మలినేని, నవీన్ యెర్నేని, హనీ రోజ్

ప్రోత్సహిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు : బాలకృష్ణ

బాలకృష్ణ, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'వీరసింహారెడ్డి'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీగా నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా ఈనెల 12న గ్రాండ్‌గా విడుదలై, అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకుంది. అన్ని చోట్లా రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ సాధించి బాలకృష్ణ కెరీర్‌లోనే హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా 'వీరసింహుని విజయోత్సవం' పేరుతో వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకలో బాలకృష్ణ చేతుల మీదగా చిత్ర యూనిట్‌కు మెమెంటో ప్రదాన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ,'దర్శకుడు గోపీచంద్ ఒక అద్భుతమైన కథని రాశాడు. ఇది ఒక గొప్ప ప్రయాణం. ఈ ప్రయాణంలో అద్భుతమైన సినిమా చేశాం. తెలుగు ప్రేక్షకులతో పాటు సినిమా అభిమానులు అద్భుతంగా వుందని ప్రసంశించారు. ఈ సినిమా లార్జర్ దెన్ లైఫ్ మూవీ. ఇన్ని రకాల పాత్రలు చేశానంటే అది నా అదృష్టం. ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు. వీరసింహారెడ్డిలో ఒక విస్ఫోటనం జరిగింది. ఈ సినిమాని ఇంత పెద్ద విజయాన్ని చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మైత్రీ మూవీ మేకర్స్‌కి సినిమా అంటే ప్యాషన్. అందరి హీరోలతో సినిమాలు చేస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా సినిమానే ఊపిరిగా జీవిస్తున్న నిర్మాతలు రవి, నవీన్ గారు. ఒక మంచి సినిమాకి పని చేసి ఫలితం కోసం ఎదురుచూస్తున్న మాకు ప్రేక్షకులు ఇంత ఘన విజయం ఇచ్చారంటే, మా వెన్నుతట్టి ఇంకా ఇలాంటి మంచి సినిమాలు ఇవ్వండి అంటూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్న ప్రేక్షకదేవుళ్లందరికీ శిరస్సువంచి కృతజ్ఞతలు' అని చెప్పారు.

'ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఒక పండగలా ఉంటే, వీరసింహారెడ్డి మరో పండగ తీసుకొచ్చింది. మా సినిమాని ఇంతపెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ అవకాశం ఇచ్చిన బాలకృష్ణ గారికి రుణపడి వుంటాను. ఒక ఫ్యాన్‌గా ఈ సినిమా తీశా. ఫ్యాన్స్, ఫ్యామిలీస్ కలిస్తేనే సినిమా ఇంత పెద్ద హిట్ అయ్యింది' అని దర్శకుడు గోపీచంద్ మలినేని అన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ,'ఇంత గొప్ప సినిమాని ఇచ్చిన బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేనికి కృతజ్ఞతలు. ఈ సినిమా ఎనిమిది రోజుల్లోనే బాలకృష్ణ హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఇంకా లాంగ్ రన్ ఉంది' అని తెలిపారు. 'బాలకృష్ణతో 'అఖండ' తర్వాత, గోపి ఈ కథ చెప్పినప్పుడు నెక్స్ట్ లెవల్‌కి ఎలా తీసుకెళ్ళాలని అనుకున్నాను. గోపి మాములుగా తీయలేదు. బాలయ్యని చూస్తేనే ఒక పూనకం వచ్చేస్తుంది. ఆయన సినిమాకి పని చేయడం ఒక గిఫ్ట్. సంక్రాంతికి రెండు విజయాలు అందుకున్న మైత్రీ మూవీ మేకర్స్‌కి అభినందనలు' అని తమన్ అన్నారు.

అందరూ గర్వపడే మైఖేల్



సందీప్ కిషన్, వరుణ్ సందేశ్

హీరో సందీప్ కిషన్ తొలి పాన్ ఇండియా చిత్రం 'మైఖేల్'. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా నందమూరి బాలకృష్ణ ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్ కిషన్ మాట్లాడుతూ,' బాలకృష్ణ ట్రైలర్ చూసి 'అదిరిపోయింది' అని చెప్పారు. ఇది పూర్తిగా తెలుగు సినిమా. మన సినిమా. మనమందరం గర్వపడే సినిమా. రంజిత్ అద్భుతంగా తెరకెక్కించాడు. నిర్మాతలు ఇప్పటివరకూ ఎప్పుడూ పెట్టని బడ్జెట్ ఈ సినిమా కోసం పెట్టారు. ఎప్పుడూ చేయని బిజినెస్ చేశారు' అని తెలిపారు.

'ఈ సినిమా చేయడానికి కారణం సందీప్ కిషన్. తనే ఫోన్ చేసి ఈ పాత్ర గురించి చెప్పి నాకు కొత్తగా ఉంటుందని చెప్పాడు. ఇలాంటి పాత్ర నేను ఎప్పుడూ చేయలేదు. ఖచ్చితంగా కొత్తగా క్రేజీగా ఉంటుంది. ఈ సినిమా తర్వాత సందీప్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటారు. ఫిబ్రవరి 3 అందరూ ఈ చిత్రాన్ని చూడండి' అని వరుణ్ సందేశ్ అన్నారు.

దర్శకుడు రంజిత్ మాట్లాడుతూ,'మా హీరో, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుంది' అని చెప్పారు. 'సినిమా కంటెంట్, బిజినెస్ పరంగా నిర్మాతలుగా మేం హ్యాపీగా ఉన్నాం. హీరో, దర్శకుడి కష్టం ట్రైలర్‌లో చూశారు. సక్సెస్ మీట్‌లో మరిన్ని విషయాలు మాట్లాడుకుందాం' అని నిర్మాత భరత్ చౌదరి తెలిపారు. డిస్ట్రిబ్యూటర్ భరత్ చౌదరి, పుస్కూర్ రామ్ మోహన్ రావు జాయింట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ కె నారంగ్ సమర్పకులు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రజల ప్రాణం గాలిలో దీపమేనా..!

గుంతలు పడిన రోడ్డుపై మట్టి పోయడానికీ నిధుల్లేవా..?

- ముషంపల్లి నుంచి నల్లగొండకు డబుల్ రోడ్డు వేయాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్
- ముషంపల్లి నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర, ధర్నా



నవ తెలంగాణ -నల్లగొండ/నల్లగొండ కలెక్టరేట్

"పాలకులు మారినా.. ప్రభుత్వాలు మారినా.. ప్రజల బతుకులు మారడం లేదు.. 15 ఏండ్లుగా ముషంపల్లి రోడ్డు అతుకుల గతుకులుగా మారింది.. ఆ రోడ్డులో ప్రయాణం చేసే ప్రజల ప్రాణం గాలిలో దీపంగా మారింది.. ప్రజా సమస్యలపై పాలకులకు పట్టింపే ఉండటం లేదు" అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల మయంగా మారిన రోడ్డును డబుల్‌గా మారుస్తూ వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముషంపల్లి గ్రామం నుంచి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. వెలుగుపల్లి, అన్నారం, అన్నారెడ్డిగూడెం, రసూల్‌పురం గ్రామాల ప్రజలు సుమారు వెయ్యి మందికిపైగా కలెక్టరేట్ వరకు పాదయాత్రగా వచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు గుంతలమయంగా మారడంతో అనేకమంది ప్రమాదాలకు గురై మరణించారని తెలిపారు. కొంతమంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్అండ్‌బీ శాఖ వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

వెలుగుపల్లి నుంచి రసులుపురం, దుప్పలపల్లి రైల్వే ట్రాక్ వరకు డాంబర్ రోడ్డుగా మార్చేందుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 3న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అధిక నిధులు కేటా యించి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. రోడ్డు విషయంలో పాలకులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

గుంటల్లో మట్టి పోయడానికి కూడా నిధులు లేవని చెప్పటం ఏంటని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ పాదయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం... భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకుందాం

- అంబేద్కర్ విగ్రహం వద్ద మానహారం

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

'భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...భావప్రకటాన స్వేచ్ఛను కాపాడుకుందాం' అంటూ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు నినదించాయి. రాజ్యాంగం కల్పించిన హక్కును కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత అని పేర్కొన్నాయి. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా మాట్లాడినా, ఆ విధంగా ప్రవర్తించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప ఎవరు కూడా దాన్ని చేతిలోకి తీసుకోకూడదని తెలిపాయి. ఎవరు ఎవరిపైనా దాడులకు పాల్పడరాదని స్పష్టం చేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పలు పార్టీలు, సంఘాల నేతలు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మతాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ఆరాటపడుతున్నదని విమర్శించారు. మతోన్మాద, రాజకీయ శక్తులు ఆడుతున్న రాజకీయ వికృత క్రీడలో భాగంగానే నేడు అభ్యుదయవాదులు, అంబేద్కర్‌వాదులు, హేతువాదులు, నాస్తికులు, బహుజనులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మహారాష్ట్రలో డా.నరేంద్ర దభోల్కర్, డా.గోవింద్ పన్సారే, కర్ణాటకలో ప్రొ.ఎం.ఎం. కల్బుర్గి, గౌరి లంకేష్‌ల హత్యలతో ఆడిన రాజకీయ వికృత క్రీడను నేడు తెలంగాణ రాష్ట్రంలోనూ ఆడేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సీపీఐ నేత పాండురంగాచారి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, కవి జయరాజ్, స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్, ప్రజాసంఘాల నేతలు జాన్ వెస్లీ, స్కైలాబ్ బాబు, ఆర్ శ్రీ రామ్ నాయక్, ఎం. వి రమణ, ఝాన్సీ, గోవర్ధన్, సంధ్య, జ్యోతి, ఆర్ అంజయ్య నాయక్, నాగరాజు, కోట రమేష్,వెంకటేష్, విజయ్, వహీద్, ప్రదీప్, కోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 317ను సవరించాలి : వైఎస్ షర్మిల

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

జీవో 317ను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎష్ షర్మిల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పిల్లలు ప్రగతిభవన్ ముందు ఆర్తనాదాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. 13 జిల్లాల స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలనీ,తద్వారా 2100 మంది భార్యాభర్తలకు ఒకేచోట పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ తీసుకోండి

- ఎంపీ రవిచంద్రకు పెట్రోల్ డీలర్ల అసోసియేషన్ విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

తాము ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని పెట్రోల్ డీలర్ల అసోసియేషన్ ఎంపీ రవిచంద్రను కోరింది. ఈమేరకు హైదరాబాద్ అసోసియేషన్ నేతలు అమరేందర్‌రెడ్డి, వినోద్ విశ్వనాథ్, ఎల్‌వీ కుమార్ తదితరుల బృందం ఆయనకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర పెట్రోలియం మంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని కోరారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్టు తెలపారు.

317 అప్పీళ్లు పరిష్కరించండి

పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీపీటీయూ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై షెడ్యూల్ విడుదలకు సన్నద్ధం అవుతున్నందున తాము లేవనెత్తే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ) కోరింది. సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పటోళ్ల చంద్రశేఖర్, సంఘం వ్యవస్థాపకులు జీ వేణుగోపాలస్వామి తదితరులు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణకు వినతిపత్రం సమర్పించారు. జీవో 317 అప్పీళ్లన్నింటినీ పరిష్కరించి, జీరో సర్వీసును పరిగణలోకి తీసుకోవాలనీ, బ్లాక్ చేయబడిన 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టాలంటూ 8 డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు.

నూతన హెల్త్‌పాలసీకి అనుమతి-పీఆర్‌టీయూటీఎస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కోసం నూతన హెల్త్ స్కీం రూపకల్పనకు ఆర్థిక, ఆరోగ్యశాఖల మంత్రి టీ హరీశ్‌రావు ఆదేశాలు ఇవ్వడాన్ని తెలంగాణ స్టేట్ ప్రోగ్రెసివ్ రికగ్నైజెడ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) స్వాగతించింది. ప్రభుత్వ ప్రకటన పట్ల యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీ శ్రీపాల్‌రెడ్డి, బీ కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. వేతన సవరణ కమిషన్ సూచించినట్టు ఉద్యోగులు మూలవేతనం నుంచి ఒక్క శాతం ప్రీమియం స్వీకరించి, స్కీం నిర్వహ ణకు అవసరమయ్యే అదనపు గ్రాంటును ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలి పారు. దీనివల్ల నగదు రహిత ఆరోగ్యసేవలు అందుబాటులోకి వస్తాయనీ, ఈ స్కీం నిర్వహణకు ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం, అలాగే కరువు భత్యం, ఉపాధ్యాయ బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదలపై హర్షం వ్యక్తం చేశారు.

మా వినతులు అమలు చేయండి-పీఆర్‌టీయూ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో తాము కోరిన అంశాలను అమలు చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్ చెన్నయ్య, ఎమ్ అంజిరెడ్డి కోరారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను కోరినట్టు సోమవారం ఐదు డిమాండ్లతో కూడిన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

త్రిముఖ వ్యూహంతో ముందుకు

భావ సారూప్యత సంఘాలతో ఐక్య ఉద్యమాలు

- ఉత్పాదక వర్గాలతో కలిసి పోరాటాలు: సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మరిన్ని సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని బెంగళూరులో జరిగిన సీఐటీయు 17వ జాతీయ మహాసభ పిలుపునిచ్చినట్టు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు తెలిపారు. త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. మరిన్ని పోరాటాలకు త్రిముఖ వ్యూహంతో ముందుకెళ్లాలని మహాసభలో నిర్ణయించినట్టు వివరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులోఅత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ మహాసభకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వాంబిష్ క్రిష్టిస్‌తోపాటు చేగువేరా కూతురు అలైదా ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్టు చెప్పారు.

ధరల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమవు తుందన్నారు. బీజేపీ నయా ఉదారవాద విధానాల వల్ల దేశం మరింత సంక్షోభంలోకి కూరుకు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతు న్నాయన్నారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉంటే.. వారిలో 93 శాతం మంది వరకు రూ.పది వేలలోపు వేతనం ఉన్నవారేనని చెప్పారు. వీరి హక్కుల కోసం త్రిముఖ వ్యూహంతో పోరాటాలు నిర్వహించాలని మహాసభ నిర్ణయించినట్టు చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వ విధానాలను కార్మికులు అర్థం చేసుకునే చైతన్యం తీసుకురావడం మొదటి వ్యూహంగా తెలిపారు. ఏఐటీయుసీ, ఐఎన్ టీయుసీ వంటి భావ సారూప్యత సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలనేది రెండో వ్యూహంగా తెలిపారు. ఉత్పాదకవర్గంగా ఉన్న రైతులు, కూలీలు, కార్మికులు సంపద సృష్టిస్తుంటే ఆ వర్గాలపై దాడులు చేసే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా వర్గాలతో కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలనేది మూడో వ్యూహంగా తెలిపారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా.. కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక పోరు, ఐదు లక్షల మందితో మహాధర్నా నిర్వహిం చనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్, వై.విక్రం, సహాయ కార్యదర్శులు రమ్య, మోదం శ్రీనివాసరావు, పెరుమాళ్లపల్లి మోహన్ రావు, నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీశాక్స్ నుంచి బదిలీ అయినా...

- వాహనం వదలని మాజీ ఏపీడీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి (టీశాక్స్) హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత రాష్ట్రం కోసం ఎంత పని చేస్తుందో, ఏమో గానీ ఎప్పుడు వివాదాల్లో చిక్కుకుంటుంది. అందులో పని చేసే ఉన్నతాధికారులపై ఆరోపణలు కొనసాగుతున్న వైనం విదితమే. అయితే ఏండ్ల తరబడి ఆ సంస్థలో ఏపీడీగా పని చేసిన అధికారి ఇటీవల బదిలీ అయ్యారు. డీహెచ్ వద్ద రిపోర్ట్ చేశారు. అయినప్పటికీ టీశాక్స్‌లో ఎక్కువ సమయం గడపటంతో అక్కడి సిబ్బంది విధి నిర్వహణ ఇబ్బందికరంగా మారినట్టు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. పైపెచ్చు అంతకు ముందు ఏపీడీగా ఆమె వాడిన వాహనాన్ని రిలీవ్ తర్వాత కూడా ఉపయోగించు కుంటున్నట్టు సమాచారం. గతంలో ఎన్‌జీవోలు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించకపోయినా నిధులు విడుదల చేశారనీ, నియామకాల్లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని కాదనీ, తక్కువ మార్కులు వచ్చిన వారికి పోస్టింగ్‌లు ఇచ్చారని ఆమెపై ఆరోపణలు వచ్చాయి. తమ పట్ల అసభ్య పదజాలం ఉపయోగిస్తూ అవమానిస్తున్నదని ఉద్యోగులు వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు కూడా చేశారు. దీనికి తోడు రిలీవ్ తర్వాత కూడా వాహనాన్ని ఉపయోగించుకుంటూ హెచ్ఐవీ రోగుల డబ్బులను వధా చేస్తున్నారని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. టీశాక్స్ కార్యక్రమాల్లో ఇతరులు జోక్యం చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఉద్యమంగా 'ఇంటింటికీ టీడీపీ'

అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ -హైదరాబాద్

తెలుగుదేశం చేపట్టనున్న "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కరపత్రాన్ని అందచేయనున్నామని ఆ పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. దీనిపై కార్యాచరణను రూపొందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే షెడ్యూల్ విడుదల చేస్తామని ప్రకటించారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇంటింటికి టీడీపీ, కమిటీలు, సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించారు. "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికను వివరిస్తూ రూపొందించిన వీడియోను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమం అమలుకు మండల, మున్సిపల్, డివిజన్ వంటి స్థానిక సంస్థలను యూనిట్లుగా తీసుకొంటున్నామని అన్నారు. కార్యక్రమ పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో మానిటరింగ్ కమిటీ ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ప్రకారం రెండు సంవత్సరాల ముందే అభ్యర్థులను ప్రకటించి, వారికి బాధ్యతలు అప్పగించనున్నామని వివరించారు. శాసనసభ ఎన్నికలముందే స్థానిక సంస్థలలో నాయకత్వాన్ని ప్రకటించనున్నామని అన్నారు. ప్రతి చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయనున్నట్టు తెలిపారు. సభ్యత్వ నమోదులో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం బహిరంగ సభ విజయవంతంగా నిర్వహించిన తర్వాత నిజామాబాద్‌లో సభను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త, కంభంపాటి రామమోహన్ రావు మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన ఖమ్మంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ విజయవంతమైందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని ఏ విధంగా పునర్నిర్మాణం చేయాలో అన్నదానిపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నందమూరి సుహాసిని, తెలుగుయువత అధ్యక్షులు పోగాకు జయరామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

మోర్చా నేతల అరెస్టు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ మహిళా, మైనార్టీ మోర్చాల నేతల్ని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని తక్షణమే సరిదిద్ది న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన బీజేపీ యువ మోర్చా నేతలను ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్దే అడ్డుకున్నారు.

రైల్వే ఉద్యోగులకు భద్రతా అవార్డులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేలో 'మ్యాన్ ఆఫ్ ద మంత్' భద్రత అవార్డులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సిబ్బందికి అందచేశారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం వర్చువల్‌గా జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో 66 మంది ఉద్యోగులు ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో అప్రమతంగా ఉంటూ, సకాలంలో సమయస్ఫూర్తితో భద్రతాపరమైన చర్యలు తీసుకున్నందుకు వీరిని సత్కరిస్తున్నట్టు చెప్పారు. అవార్డు గ్రహీతల్లో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మెన్, కీ మెన్, ట్రాక్‌మెన్, గేట్‌మెన్ వంటి వివిధ విభాగాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు.

నేటి నుంచి జేఈఈ మెయిన్స్

- పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి
- 13 భాషల్లో ఎగ్జామ్ నిర్వహణ

న్యూఢిల్లీ : జాతీయ స్థాయిలో జరిగే ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ జేఈఈ మెయిన్-2023 సెషన్-1 పరీక్షలు నేటి నుంచి మొదలు కానున్నాయి. ఫిబ్రవరి 1 వరకు నిర్దిష్ట తేదీలలో సాగనున్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లోని పరీక్ష కేంద్రాల్లో ఎన్‌టీఏ ఏర్పాట్లను పూర్తి చేసింది. లక్షలాది మంది హాజరుకానున్న ఈ పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను ఎన్‌టీఏ విడుదల చేసింది. పరీక్ష తేదీలను బట్టి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా అధికారులు అభ్యర్థులకు సూచించారు. జేఈఈ మెయిన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ జెఈఈమెయిన్.ఎన్‌టీఏ.ఎన్ఐసీ.ఇన్ ద్వారా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పరీక్షలను ఇంగ్లీష్, హిందీ, తెలుగుతో పాటు అస్సామీ, బెంగాలి, గుజరాతీ, కన్నడ, మలయాళం, మారాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ.. ఇలా మొత్తం 13 భాషల్లో నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌లో మొత్తం రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్ ద్వారా ఎన్ఐటీ లు, సీఎఫ్‌టీఐలు, ఐఐటీలలో బీఈ, బీటెక్ వంటి అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పించనున్నారు. బీఆర్క్, బీప్లానింగ్ కోర్సులలో ప్రవేశాలను పేపర్-2 ద్వారా కల్పించనున్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సూచనలను పాటించాల్సిందిగా అధికారులు తెలిపారు.

బిజినెస్

యూఎస్‌లో భారత టెకీలకు గడ్డుకాలం

- కోల్పోతున్న ఉద్యోగాలు
- కొత్త జాబ్‌ల కోసం తంటాలు
- దగ్గర పడుతున్న వీసా గడువు



న్యూఢిల్లీ : అమెరికాలో పని చేస్తున్న భారత టెకీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అక్కడి ఐటి కంపెనీలు వరుసగా ఉద్యోగులను తొలగించడం వారిని తీవ్ర వేదనకు గురి చేస్తుందని వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. యుఎస్‌లో ఉద్యోగాలు పొగొట్టుకున్న భారతీయుల పరిస్థితి వర్ణనాతీంగా ఉందని ఇందులో పేర్కొంది. ఆ దేశంలో పని చేస్తున్న వేలాది మంది భారతీయ ఐటి ఉద్యోగులు ఉద్వాసనకు గురైతున్నారు. ఇప్పటికే తొలగింపులకు గురైన వారు తీవ్ర ఆందోళనలో ఉండగా.. ఉన్న ఉద్యోగులు ఎప్పుడు తమను ఇంటికి పంపుతారో అనే భయాందోళనలో గడుపుతున్నారు. ఆర్థిక అనిశ్చిత్తుల నేపథ్యంలో ఖర్చులను తగ్గించుకునేందుకు అమెరికాలోని టెక్ కంపెనీలు కోతలకు దిగిన విషయం తెలిసిందే. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, అమెజాన్ లాంటి దిగ్గజ సంస్థలు సహా అనేక టెక్ కంపెనీలు ఇటీవల వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. గతేడాది నవంబరు నుంచి ఇప్పటివరకు దాదాపు 2లక్షల మంది ఐటి సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా. ఇందులో 30 నుంచి 40శాతం మంది భారత ఐటి నిపుణులే కావడం గమనార్హం. వీరిలో మెజార్టీ ఉద్యోగులు హెచ్-1బి, ఎల్1 వీసాలతో అమెరికాలో నివసిస్తున్నారు. దీంతో అమెరికాలో ఉండటానికి వీరంతా కొత్త ఉద్యోగాల కోసం వేట ప్రారంభించారు. గడువులోగా కొత్త ఉద్యోగం వెతుక్కోవాలి.. లేదా వీసా స్టేటస్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. భారత టెకీల పరిస్థితి దారుణంగా ఉందని, చాలా కష్టంగా గడుస్తోందని ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. "ముఖ్యంగా హెచ్-1బి వీసాదారులకు మరిన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. వీరు విధుల నుంచి తొలగిపోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగాన్ని సంపాదించాలి. అలాంటి వీసాదారులకు టెక్ కంపెనీలు కొన్ని మినహాయింపులు ఇస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్లో ఉన్న సమస్యల కారణంగా వీరి వీసా రద్దు తేదీని కొన్ని నెలలు పొడిగించాలి." అని సిలికాన్ వ్యాలీకి చెందిన ఔత్సాహికవేత్త అజయ్ జైన్ భుటోరియా పేర్కొన్నారు.

భారీ అప్పులపై కేంద్రం దృష్టి

ఈ ఏడాది రూ.16 లక్షల కోట్లు..!



న్యూఢిల్లీ : భారత ప్రభుత్వం భారీ అప్పుల సమీకరణపై దృష్టి పెట్టిందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్నికల ఏడాది కావడంతో మౌలిక వసతుల కల్పన, సంక్షేమం కోసం భారీ ఎత్తున ఖర్చు చేసే అవకాశం ఉందని రాయిటర్స్ పోల్‌లో మెజారిటీ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ వ్యయాల కోసం భారత్ భారీగా అప్పులను సేకరించే అవకాశం ఉందన్నారు. ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడీ ప్రభుత్వానికి చివరి బడ్జెట్ కానుంది. అదే విధంగా ప్రస్తుత ఏడాది 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. మందగించిన జీడిపిని గాడిలో పెట్టడానికి, ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలను నియంత్రించడం, పేదల సంక్షేమం కోసం మోడీ సర్కార్ పెద్ద ఎత్తున ఖర్చు చేసే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం రాబోయే ఆర్థిక సంవత్సరంలో 198 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.16 లక్షల కోట్లు) రుణాలు సేకరించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు రాయిటర్స్ ఆర్థికవేత్తల పోల్ సర్వే వెల్లడిస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.14.2 లక్షల కోట్లుగా ఉన్న ఉన్న స్థూల రుణ పరిమితి ఈసారి రూ.16 లక్షల కోట్లకు చేరనున్నట్లు అంచనా వేశారు. 2014లో మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో స్థూల వార్షిక రుణాలు రూ.5.92 లక్షల కోట్లుగా ఉంది. 2022 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత దేశ మొత్తం రుణాలు రూ.147 లక్షల కోట్లుగా ఉన్నాయి.

మహిళల భద్రతపై శీఘ్ర స్పందన అవసరం

భద్రతాధికారులకు డీజీపీ ఆదేశాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో మహిళల భద్రతల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం తగదనీ, బాధితులను ఆదుకోవడంలో శీఘ్ర స్పందన అత్యవసరమని పోలీసు అధికారులకు రాష్ట్ర డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ షిఖా గోయెల్, డీఐజీ సుమతిలతో డీజీపీ సమావేశమై మహిళల భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యలు, వాటికి వస్తున్న ఫలితాల గురించి ఆయన చర్చించారు. ఏదేనీ మహిళా సమస్యపై పోలీసుల దృష్టికి వచ్చిన వెంటనే వాటికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారు, సిబ్బంది వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరిగినా.. పోలీసులపై మహిళల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదమున్నదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలోని 750 పోలీసు స్టేషన్లలో మహిళా డెస్కులు మంచిగా పని చేస్తున్నాయని ఆయన అభినందించారు. సైబర్‌క్రైమ్ నిరోధంలో, వాట్సప్, ఫేస్‌బుక్‌లలో మహిళలపై జరుగుతున్న వేధింపు చర్యలను అరికట్టడంలో పోలీసులు చాలా వరకు విజయం సాధించారని, ఇలాంటి కేసుల దర్యాప్తులో మరింత పురోగతి అవసరమని డీజీపీ తెలిపారు. షీటీమ్‌ల పనితీరు కూడా బాగా సాగుతున్నదని, ఈవ్‌టీజర్లు మొదలుకొని మహిళలను వేధించేవారిని పట్టుకొని కటకటాల వెనుకకు తరలించడంలో షీటీమ్‌లు నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు. గతేడాది ఆరువేలకు పైగా కేసులు షీటీమ్‌లు పరిష్కరించాయనీ, 517 ఎఫ్ఐఆర్ లను నమోదు చేసి, కేసును నమోదు చేస్తున్నారని డీజీపీ తెలిపారు. భరోసా కేంద్రాలకు వస్తున్న మహిళలపై లైంగికదాడి కేసుల్లో గత సంవత్సరం 23 కేసులలో నిందితులకు యావజ్జీవ శిక్షలను పడేలా చేయడంలో భరోసా కేంద్రాలు మంచి ఫలితాలను సాధించాయని ఆయన అన్నారు. మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా రాష్ట్ర పోలీసు శాఖ ముందుకు సాగుతున్నదని, ఈ విషయంలో ప్రతి పోలీసూ కీలక పాత్ర వహించాలని, రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆ దిశగా క్రియాశీల పాత్ర వహించాలని ఆయన కోరారు.

స్మితాసబర్వాల్ ఇంట్లోకెళ్లిన డీటీ సస్పెండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ కుమార్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలను చంచల్ గూడ జైలులో ఉన్న నిందితుడికి అందించాలని ఆయన రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.

రైల్వే పీఈటీ షార్ట్‌లిస్ట్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైల్వేలో లెవెల్-1 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షల్లో పీఈటీ పరీక్ష తర్వాత 14,807 మంది అభ్యర్థులతో షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించారు. పీఈటీ ఈ నెల 12 నుండి 22 వరకు 8 రోజుల పాటు జరిగింది. మొత్తం 21,151 మంది అభ్యర్థుల్లో 3,445 మంది గైర్హాజరయ్యారు. వారిలో 14,807 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.